అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 3-8-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 214 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

మణిపూర్‌లో శాంతి స్థాపనకు జోక్యం చేసుకోండి

ప్రజలు భయం, అభద్రతలో ఉన్నారు : రాష్ట్రపతికి ప్రతిపక్షాల వినతి



వివరాలు 11లో



వరద సాయం పెంచాలి

జాతీయ విపత్తు నిధులు విడుదలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలి

- బాధితులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి : సీఎం కేసీఆర్‌కు తమ్మినేని లేఖ
- ప్రభావిత ప్రాంతాల్లో సీపీఐ(ఎం) బృందాల పర్యటన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరద సాయం రూ.రెండు వేల కోట్లకు పెంచాలనీ, బాధితులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. వరద నష్టానికి క్యాబినెట్‌లో ప్రకటించిన రూ.500 కోట్లు ఏ మాత్రం సరిపోవని తెలిపారు. క్షేత్రస్థాయిలో వరదనష్టాన్ని అంచనా వేసి జాతీయ విపత్తు నిధులను విడుదల చేసేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు బుధవారం ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో పదిరోజులుగా ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలు, వరదలొచ్చిన ప్రాంతాల్లో తమ పార్టీ జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు గతనెల 29, 30 తేదీల్లో పర్యటించి, పలు అంశాలను పరిశీలించారని తెలిపారు. బాధితులతో మాట్లాడి సహాయ సహకారాలు అందించారని పేర్కొన్నారు. వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి జిల్లాల్లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య, ములుగు జిల్లాలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, డీజీ నరసింహారావు, జనగామ జిల్లాలో అఖిల భారత నాయకులు హన్నన్‌మొల్ల, బి వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి సాగర్, భద్రాద్రి కొత్తగూడెంలో ...12లో



రైతు రుణమాఫీ షురూ

నేటి నుంచి విడతలవారీగా.. సెప్టెంబర్ రెండో వారానికి పూర్తి

సీఎం కేసీఆర్ ఆదేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

చాలా కాలంగా రైతులు ఎదురుచూస్తున్న రుణమాఫీకి సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గురువారం రైతు రుణమాఫీని పున:ప్రారంభించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశించారు. ఇప్పటికే అందించిన రుణమాఫీ పోను మరో రూ.19వేల కోట్ల రుణమాఫీని రైతులకు అందించాల్సి ఉందని పేర్కొన్నారు. రైతుబంధు తరహాలో విడతల వారీగా కొనసాగిస్తూ...సెప్టెంబర్ రెండో వారంలోపు పూర్తి చేయాలని సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో రైతు రుణమాఫీపై సీఎం కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, సీఎం ముఖ్య సలహాదారు సోమేష్‌కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హెచ్ ఎండీఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ అర్వింద్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు సమా వేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సంక్షేమం, ...11లో

15 నుంచి డబుల్ ఇండ్ల పంపిణీ

మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆరే.. : మంత్రి కేటీఆర్

- జీవో 118 కింద పట్టాల పంపిణీ

వివరాలు 3లో..

హిందూ ట్రిక్స్!

అందులో భాగమే మత ఘర్షణలు

యోగి ప్రకటన ఆ ఎత్తుగడలో భాగమే

మౌనంలోనే మోడీ..

హర్యానాలో చెలరేగిన మతపరమైన ఘర్షణలు ఓట్ల రాజకీయంలో భాగమేనని చెప్పాలి. గురుగ్రామ్‌లోని ఓ మసీదును తగలబెట్టి 19 సంవత్సరాల ఇమామ్‌ను దారుణంగా చంపేశారు. మాంసం దుకాణాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేశారు. నూహ్ జిల్లాలో వీహెచ్‌పీ చేపట్టిన బల ప్రదర్శన హింసకు దారి తీసింది. ఆరుగురి ప్రాణాలు తీసింది. మరెందరినో గాయపరిచింది. వాస్తవం ఇలా ఉంటే వీహెచ్‌పీ ప్రదర్శనపై దుండగులు దాడి చేశారని, దీనివల్లే ఘర్షణలు చెలరేగాయని ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ చేసిన ప్రకటన అగ్నికి ఆజ్యం పోసింది. నిజానికిసంఘ్ పరివార్ పథకంలో భాగంగానే నూహ్, గురుగ్రామ్‌లో హింస చెలరేగింది. బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్‌లో గతంలోనూ, ఇప్పుడు హర్యానాలోనూ ఎక్కడ మత ఘర్షణలు జరిగినా అవి ఎన్నికల నేపథ్యంలో జరగటం గమనార్హం.



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో విజయం కోసం బీజేపీ, సంఘ్ పరివార్ సరికొత్త ఎత్తులు వేస్తున్నాయి. మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి సొమ్ము చేసుకునేందుకు అడ్డదారులు వెతుకుతున్నాయి. వారణాసిలోని జ్ఞానవాపి మసీదు వివాదంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేసిన ప్రకటనను ఈ కోణం నుండే చూడాల్సి ఉంటుంది. ముస్లింలు గతంలో చేసిన చారిత్రక తప్పిదాలను గుర్తించి, అవసరమైన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని ఆయన సుద్దులు చెప్పారు. ఆదిత్యనాథ్ ప్రకటన బీజేపీ ఊహించినట్లుగానే రాజకీయ వివాదానికి తెర లేపింది. ఆదిత్యనాథ్ ప్రకటన రాజకీయ ఎత్తుగడేనని పరిశీలకులు సైతం భావిస్తున్నారు. తన ప్రకటనను మైనారిటీలు ఎలాగూ వ్యతిరేకిస్తారని ఆయనకు తెలుసు. అయితే మైనారిటీలకు వ్యతిరేకంగా హిందూ ఓట్లను సంఘటితం చేసేందుకే ఆదిత్యనాథ్ ఈ పాచిక వేశారనడంలో ఎలాంటి సందేహం లేదు. జ్ఞానవాపి మసీదుపై నెలకొన్న వివాదానికి సంబంధించిన వేర్వేరు కేసులలో అలహాబాద్ హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులు ఇవ్వనున్న కీలక తరుణంలో ఆదిత్యనాథ్ ఈ ప్రకటన చేశారు. తీర్పులు వెలువడనున్న సమయంలో రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి చేసిన ప్రకటన కచ్చితంగా న్యాయ వ్యవస్థను ప్రభావితం చేసే అవకాశం ఉంది. అంతేకాక న్యాయస్థానాలలో వ్యాజ్యాలు వేసిన హిందూ సంస్థల అభ్యర్థనలను ఈ ప్రకటన సమర్థించింది.

కేసుల మీద కేసులు...



ఇక వారణాసిలోని ఓ మసీదుపై కూడా వివాదం నడుస్తోంది. పైగా అది ప్రధాని నరేంద్ర మోడీ ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ స్థానం లోనిది. బీజేపీ, సంఘ్ పరివార్ అనుబంధ సంస్థల ప్రోత్సాహంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వివాదాన్ని గత మూడు సంవత్సరాలుగా రగిలిస్తూనే ఉన్నాయి. న్యాయ ప్రక్రియను మరింత సంక్లిష్టం చేసేందుకు సంఘ్ పరివార్ అనుబంధ సంస్థలు ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నాయి. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు వాటికి వంత పాడుతున్నారు. కాశీ విశ్వనాథ దేవాలయం, గంగా నది ...11లో

ఓట్ల కోసం పాట్లు

ఇక్కడ ఓ విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. 2021 డిసెంబర్‌లో ప్రధాని మోడీ కాశీ విశ్వనాథ దేవాలయ కారిడార్‌ను ప్రారంభించారు. ఫలితంగా 2022 మార్చిలో జరిగిన యూపీ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ ఘన విజయం సాధించింది. 2017 ఎన్నికల సమయంలో కూడా మోడీ ప్రజలలో మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి బీజేపీకి ఓట్ల వర్షం కురిపించారు. బీజేపీ నాయకులు కూడా మోడీనే అనుసరిస్తూ తమ వంతు పాత్ర పోషించారు. కేంద్ర మంత్రి సంజీవ్ బాల్యాన్ గత నెలలో 80 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. హిందువులకు పవిత్ర మాసంగా భావించే జూలై నెలలో ఆయన గ్రామాలు, పట్టణాలు, నగరాలలో కాలినడకను చుట్టి వచ్చి, ఉమ్మడి పౌరస్మృతి వంటి వివాదాస్పద అంశాలను ప్రస్తావించి, హిందూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేశారు. గత నెల 30న జరిగిన 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో కూడా మోడీ సంస్కృతి, మతం వంటి విషయాలను ప్రస్తావించారు. 'బనారస్ చేరుకునే యాత్రికుల సంఖ్య రికార్డు సృష్టించింది. ఇప్పుడు ప్రతి ఏటా పది కోట్ల మంది కాశీ వస్తున్నారు. అయోధ్య, మధుర, ఉజ్జయినికి వెళ్లే సందర్శకుల సంఖ్య కూడా పెరుగుతోంది. దీనివల్ల పేదలకు ఉపాధి లభిస్తోంది' అని ఆయన చెప్పుకొచ్చారు. ఇలా ఎక్కడ అవకాశం వచ్చినా మోడీ మతాన్ని ప్రస్తావిస్తూనే ఉన్నారు. అందువల్ల దేశంలో తలెత్తుతున్న మత ఘర్షణలన్నీ యాదృచ్ఛికం అనుకోలేం. ఇప్పుడు హర్యానా ఘటనలు సైతం అందుకు మినహాయింపు కాదు.

నేటి నుంచి అసెంబ్లీ

ఉదయం 11.30 గంటలకు ఉభయసభలు ప్రారంభం

- సభ ముందుకు పలు బిల్లులు
- కీలక నిర్ణయాలు ప్రకటించనున్న సీఎం కేసీఆర్
- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు విపక్షాల వ్యూహం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శాసనసభ వర్షాకాల సమావేశాలు గురువారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఉభయ సభలు ఉదయం 11.30 గంటలకు సమావేశమవుతాయి. ఎన్నికలకు ముందు జరుగుతున్న చివరి సమావేశాలు కావడంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఈ సెషన్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకోనున్నాయి. రాజకీయంగా మైలేజ్ కోసం అసెంబ్లీ సమావేశాలను ఉపయోగించుకోవాలని చూస్తున్నాయి. సంక్షేమ, అభివృద్ధి పథకాలను మరింతగా ప్రచారం చేసుకునేందుకు అధికార పక్షం ఈ అసెంబ్లీ సమావేశాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోనుంది. సంక్షేమ పథకాలకు సంబంధించి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో కీలక ప్రకటన చేయనున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ భవిష్యత్ లక్ష్యాలు, ప్రణాళికలను సభా వేదికగా సీఎం ప్రజలకు వెల్లడించే అవకాశముంది. అదేసమయంలో, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ప్రతిపక్షాలు వ్యూహాత్మకంగా వ్యవహరించనున్నాయి.

ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది. గత సమావేశాల్లో సభ ఆమోదం పొందిన తెలంగాణ రాష్ట్ర ప్రయివేటు యూనివర్సిటీల సవరణ బిల్లు 2022, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చట్ట సవరణ బిల్లు 2022, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు 2023 బిల్లులను గవర్నర్ తమిళి సై సౌందరరాజన్ తిరస్కరించారు. ఈ మూడు బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి సభలో ప్రవేశపెట్టనుంది. ఈసారి సభ ఆమోదంతో గవర్నర్ అనుమతి లేకుండానే ఆ మూడు బిల్లులకు చట్టబద్ధతరానుంది. టీఎస్‌ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులను ప్రభుత్వ ఉగ్యోగులుగా గుర్తిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో, తదనుగుణంగా బిల్లును ప్రభుత్వం సభ ముందుంచనుంది. ఇటీవల మృతిచెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే సాయన్నకు శాసనసభ సంతాపం ప్రకటించనుంది. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక ...11లో





సర్కారు బడుల్లో సమస్యలు పరిష్కరించాలి



- గ్రామాల అభివృద్ధిపై పాలకులు శ్రద్ధ పెట్టాలి : ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ- చౌటుప్పల్

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని, గ్రామాల అభివృద్ధిపై పాలకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ...11లో

హింస - విద్వేష ప్రసంగాలు వద్దు : సుప్రీం


వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ ప్రదర్శనలపై స్టే ఇవ్వని బెంచ్



న్యూఢిల్లీ : మతోన్మాద హింస చోటు చేసుకున్న హర్యానాలోని నుహ్ జిల్లాలో విహెచ్‌పి, బజరంగ్‌దళ్ సంస్థల "ప్రదర్శనలపై" సుప్రీం కోర్టు ప్రత్యేక బెంచ్ బుధవారం స్టే ఇవ్వలేదు. అయితే, ఎలాంటి హింస జరగకుండా, ర్యాలీల్లో విద్వేష ప్రసంగాలు చేయకుండా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని, పోలీసులను కోరింది. ఈ మేరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. "ద్వేషపూరిత ప్రసంగం వాతావరణాన్ని దెబ్బ తీస్తుందనే అంశంపై ఎలాంటి తగాదా వుండరాదు. ఎలాంటి హింస జరగకుండా, విద్వేష ప్రసంగాలు చేయకుండా అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. సంబంధిత రాష్ట్ర అధికారులతో కేంద్రం వెంటనే మాట్లాడాలి. చట్టబద్ధ పాలన ...11లో

నేను నిర్దోషిని..

పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనే అవకాశమివ్వండి : రాహుల్



న్యూఢిల్లీ: పరువు నష్టం కేసులో ఎలాంటి నేరానికీ పాల్పడలేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తాను నిర్దోషినని, తనకు విధించిన రెండేండ్ల శిక్షపై స్టే విధించాలని సుప్రీంకోర్టును కోరారు. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ సమావేశాల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. 'మోడీ ఇంటి పేరు' కేసులో ఈ మేరకు ఆయన సుప్రీంకోర్టులో తాజాగా అఫిడవిట్ దాఖలు చేశారు.కర్నాటకలో జరిగిన ఓ ఎన్నికల సభలో మాట్లాడుతూ.. 'దొంగలందరికీ మోడీ ఇంటి పేరే ఎందుకుంటుంది' అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీనిపై గుజరాత్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోడీ పరువు నష్టం దావా వేశారు. దీంతో సూరత్ కోర్టు రాహుల్ గాంధీకి రెండేండ్ల శిక్ష విధించింది. ఫలితంగా ప్రాతినిధ్య చట్టం కింద వయనాడ్ ఎంపీ పదవి కోల్పోయారు. సూరత్ కోర్టు ...11లో

చితికిన చిన్నారి..

స్కూల్ బస్సు కింది నలిగి మరణం

- బాచుపల్లిలో గుంతల రోడ్డుపై స్కిడ్ అయిన స్కూటీ



(ఫైల్)



నవతెలంగాణ- దుండిగల్

భారీ వర్షాలకు గుంతలమయమైన మహానగర రోడ్డు చిన్నారి ప్రాణం పోవడానికి కారణమైంది. ఇందుకు స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యపు వేగమూ తోడైంది. రోడ్డుపై ...11లో

తలో దారిలో ఆర్‌ఆర్‌ఆర్

అసెంబ్లీకి కలిసిరావడం కష్టమే

- బీజేపీ ఎల్పీ నేత నియామకం ఇంకా పెండింగ్‌లోనే

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆర్‌ఆర్‌ఆర్ సినిమా పేరు సబ్‌టైటిల్ రౌద్రం..రుధిరం..రణం.తమ ముగ్గురు ఎమ్మెల్యేలు (రాజాసింగ్,రఘునందన్‌రావు, రాజేందర్) కూడా అసెంబ్లీలో ఆర్‌ఆర్‌ఆర్‌ను తలపించేలా ఉగ్రరూపం దాల్చి రాష్ట్ర ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతారని బీజేపీ గొప్పలకు పోయింది. ఆ సినిమా సబ్ టైటిల్‌లోని లక్షణాలేవీ వారిలో కనిపించట్లేదు. అసలు ఆ ముగ్గురూ అసెంబ్లీ సమావేశాల్లో కలిసిపోవడమనేదే కుదిరేటట్టు కనిపించడం లేదు. సస్పెండ్ అయిన రాజాసింగ్...బీజేపీ ఎల్పీ నేత పదవి ఇవ్వలేదన్న ఆగ్రహంతో రఘునందన్‌రావు, పేరుకే చేరికల కమిటీ చైర్మెన్, ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మెన్ తోకలు తగిలించి తనకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదనే నైరాశ్యంలో ఈటల రాజేందర్ ఉన్నారు. ఆ ముగ్గురూ ఎవరికి వారే ...12లో

జయసుధ చేరిక సరే... మా మాటేందంటున్న బండా

12లో





రాష్ట్ర వ్యాప్తంగా కండ్లకలక వ్యాధి విజృంభిస్తున్న నేపథ్యంలో బుధవారం కాచీగూడలోని ప్రముఖ శ్రీసాయిదుర్గా సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా కండ్ల కలకతో ఇబ్బందులు పడుతున్న వారికి వైద్యులు శేఖర్ ఉచితంగా హెూమియోపతి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అశోక్, జంగన్న, నిరంజన్ రెడ్డి, ప్రభాకర్ చారి పాల్గొన్నారు.

బీమా సంస్థల పెన్షనర్లకు
కుటుంబపెన్షన్‌ను 30 శాతం పెంచాలి

పింఛనుదారులందరికీ ఒకే డీఏ ఇవ్వాలి : కేంద్ర మంత్రిని కలిసిన సీపీఐ(ఎం) ఎంపీ బ్రిట్టాస్, ఎఐఐపీఏ నేతలు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీమా సంస్థల పింఛనుదారులు కుటుంబ పెన్షన్‌ను 30 శాతం పెంచాలని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎఐఐపీఏ) కోరింది. ఈ మేరకు బుధవారం పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్, ఎఐఐపీఏ నేతలు కలిసి వినతిపత్రం సమర్పించారు. లైఫ్, జనరల్ రెండింటిలోనూ పబ్లిక్ సెక్టార్ ఇన్సూరెన్స్ సంస్థల పెన్షనర్లను ప్రభావితం చేసే కొన్ని ముఖ్యమైన సమస్యలను ఆమెకు వివరించారు. కుటుంబ పెన్షన్‌ను ఏకరీతిగా 30 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. తాము ఎల్ఐసీ, ఇతర పబ్లిక్ సెక్టార్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థల్లో అత్యధిక సంఖ్యలో పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని, అత్యుత్తమ ఆర్థిక సంస్థల్లో ఒకటిగా ఎల్ఐసీని నిర్మించేందుకు తమ వంతు కృషి చేశామని చెప్పడానికి గర్వపడుతున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు. సేవల నుంచి పదవీ విరమణ చేసిన తరువాత కూడా, తాము తమ ప్రచారం ద్వారా ఈ సంస్థల ప్రయోజనాలను ముందుకు తీసుకువెళ్తున్నామని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో ఎల్ఐసీ, పీఎస్‌జీఐ సంస్థలు ముఖ్యమైన పాత్ర పోషించడానికి నిబద్ధతగా పని చేసే ఉద్యోగులే కారణమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్‌బీఐలో పెన్షన్ పథకాలతో వచ్చే ప్రయోజనాలు ఎల్ఐసీ, పీఎస్‌జీఐ సంస్థల నుంచి పెన్షనర్లకు అందడం లేదని తెలిపారు. ఆ కంపెనీల్లో కుటుంబ పెన్షన్ చెల్లింపులో 15 శాతం ఉండగా, కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బీఐలో దీనిని 30 శాతానికి పెంచారని వివరించారు. ఈ ప్రయోజనం ఇప్పుడు ప్రభుత్వ రంగ బ్యాంకులు, నాబార్డ్, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులకు కూడా విస్తరించిందని తెలిపారు. అయితే ఈ ప్రయోజనం బీమా ఉద్యోగులకు వర్తించటం లేదని చెప్పారు. 2019 సెప్టెంబరు నాటికి కుటుంబ పెన్షన్‌ను ఏకరీతి రేటు 30 శాతానికి పెంచాలని ఎల్ఐసీ బోర్డ్ సిఫారసు చేసిందని, జనరల్ ఇన్సూరర్స్ పబ్లిక్ సెక్టార్ అసోసియేషన్ (జీఐపీఎస్ఎ) పాలకమండలి కూడా 2021 డిసెంబర్‌లో సిఫారసు చేసిందని తెలిపారు. అప్పటి నుంచి ఆర్థిక శాఖ ఆమోదం కోసం సిఫారసులు పెండింగ్‌లో ఉన్నాయని, అయితే ఈ కాలంలో గణనీయమైన సంఖ్యలో కుటుంబ పెన్షనర్లు మరణించారని తెలియజేశారు. ప్రస్తుతం అందుతున్న కుటుంబ పింఛను సరైన జీవన ప్రమాణాలను నిర్వహించడానికి సరిపోవడం లేదని, చాలా మంది కుటుంబ పింఛనుదారులు ప్రమాదకర పరిస్థితుల్లో జీవిస్తున్నారని తెలిపారు. అందువల్ల, ఈ సంస్థలు చేసిన సిఫార్సుల ఆమోదం కోసం వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని, కుటుంబ పెన్షనర్లకు సహాయం చేయాలని కోరారు. పింఛనుదారులు, కుటుంబ పింఛనుదారులందరికీ డియర్నెస్ అలవెన్స్ (డీఏ) ఏకరీతి రేటు చేసే ఒక ఫార్ములాను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లకు సానుకూలంగా పరిగణించాలని కోరారు.

బీజేపీలోకి నటి జయసుధ

- క్రైస్తవుల తరపున ప్రాతినిధ్యం వహిస్తా.. జయసుధ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సినీ నటి జయసుధ బీజేపీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్ చుగ్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జయసుధకు పార్టీ కండువా కప్పి సభ్యత్వ రశీదును తరుణ్ చుగ్ అందిచారు. బుధవారం నాడిక్కడ బిజెపి ప్రధాన కార్యాలయంలో జరిగిన చేరిక కార్యక్రమంలో కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ పాల్గొన్నారు. అంతకు ముందు కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో సినీ నటి జయసుధ సమావేశమయ్యారు. పార్టీలో చేరే అంశంతోపాటు పలు కీలక అంశాలపై చర్చించారు. పార్టీలోకి జయసుధ రావడం సంతోషంగా ఉందని, ఆమెకు స్వాగతం పలుకుతున్నానని తరుణ్ చుగ్ తెలిపారు. మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందిందని, బీజేపీలో చేరాలని ఏడాది కాలం నుంచి అనుకుంటున్నానని జయసుధ తెలిపారు. మతం, కులం పరంగా కాకుండా ప్రజలకు సేవ చేయాలని బీజేపీలో చేరానని జయసుధ చెప్పారు. క్రైస్తవుల తరపున కూడా ప్రాతినిధ్యం వహిస్తానని ఆమె అన్నారు. "ప్రధాని విధానాలు నచ్చి బీజేపీలో చేరుతున్నారు. అమిత్ షాను కలిశా. పని చేయాలనే తపనతోనే బీజేపీలోనే చేరుతున్నా. జయసుధగా, ప్రజలకు మంచి చేయాలనే జాతీయ పార్టీలో చేరాను. క్రైస్తవుల గొంతు వినిపిస్తూనే ఉంటా" అని జయసుధ అన్నారు. "జయసుధకు మనస్ఫూర్తిగా ఆహ్వానం పలుకుతున్నా. జయసుధ చేరిక పార్టీకి మరింత ఉత్సాహం. కుటుంబ, అవినీతి, నియంతృత్వ పాలన పోవాలని, ప్రజాస్వామ్య పాలన రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే బీఆర్ఎస్ ఓడిపోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. బస్తీలా అభివృద్ధిపై జయసుధకు చిత్తశుద్ధి ఉంది" అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

కుల విద్వేషాలతో వైసీపీ రాజకీయ లబ్ధి

ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షులు తోట

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజల మధ్య కుల విద్వేషాలు రెచ్చగొడుతూ వైసీపీ నేతలు రాజకీయ లబ్ధి పొందుతున్నారని బీఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ విమర్శించారు. బుధవారం బీఆర్ఎస్ నాయకులు అలమూరి రఫీ ఆధ్వర్యంలో కడప, బద్వేల్, జమ్మల మడుగు, కమలాపురం, శ్రీకాకుళం ప్రాంతాలకు చెందిన పలు పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక, మద్యం, మైనింగ్ మాఫియా పేట్రెగిపోతున్నా పట్టించుకున్న నాథుడేలేరని ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అధికార పార్టీ నేతలు భౌతిక దాడులు చేయిస్తూ, అక్రమ కేసులతో ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైందన్నారు రానున్న ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పేందుకు. రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. టీడీపీ, వైసీపీ పాలనతో విసిగివేసారిన ప్రజానీకం బీఆర్ఎస్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ మోడల్ అభివృద్ధి ఏపీలో కూడా విస్తరించాలని ప్రజల ఆకాంక్షగా ఉన్నట్టు స్పష్టం చేశారు.

ZENOTECH LABORATORIES LIMITED

CIN: L27100TG1989PLC010122

Survey No. 250-252, Turkapally (V), Shameerpet (M), Hyderabad - 500078

Phone:+91 90320 44584/585/586 Website: www.zenotechlab.com

30 జూన్, 2023 ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో, వాటా వివరాలు మరియు ఈక్విటీ వాటా డేటాకు)

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన సం॥నికి
	30.06.2023 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి	30.06.2022 ఆడిట్‌చేయనివి	31.03.2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	945.64	1,119.87	1,241.39	4,350.80
మినహాయింపుగల ఐటెంలు & పన్నుకు ముందు నికర లాభం/(నష్టం)	206.70	348.33	523.90	1,450.23
మినహాయింపుగల ఐటెంలు	-	-	-	-
మినహాయింపుగల ఐటెంలు & పన్ను తరువాత నికర లాభం/(నష్టం)	144.48	366.80	377.06	1,158.53
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు పన్ను తరువాత ఇతర సమగ్ర ఆదాయం)	145.33	367.00	378.11	1,161.88
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	6,103.06	6,103.06	6,103.06	6,103.06
గత సంవత్సరపు యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	2,123.95
వాటా ఒక్కింటికి రాబడి/(నష్టం) (బేసిక్ & డైల్యూటెడ్) (ముఖ విలువ వాటా ఒక్కింటికి రూ.10/-)	0.24	0.60	0.62	1.90

గమనికలు:

1. పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 01 ఆగస్టు, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. ఇండియాలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ విధానాలు మరియు దానిలో జారీచేసిన సంబంధిత రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ ("ఐఎన్‌డి ఏఎస్") అనుసరించి ఈ ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.
3. గత త్రైమాసికం యొక్క అంకెలు అనునవి 31 మార్చి, 2023 వరకు పూర్తి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆడిట్‌చేసిన అంకెలు మరియు 31 డిసెంబర్, 2022 వరకు ఆడిట్‌చేయని ప్రచురించిన సంవత్సరం నుండి తేదీ అంకెల మధ్య బ్యాలెన్సింగ్ అంకెలు, ఆర్థిక సంవత్సరం యొక్క మూడవ త్రైమాసికం ముగింపు తేదికి పరిమిత సమీక్షకు సంబంధించినవి.
4. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేయబడిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.zenotechlab.com) పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆదేశానుసారం
for Zenotech Laboratories Limited
సం/-
అజాదర్ హుస్సేన్ ఖాన్
చైర్మన్
DIN-01219312

తేది: 01 ఆగస్టు, 2023
తేది: న్యూ ఢిల్లీ

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీసు: 1వ అంతస్తు, 'డేర్ హౌజ్', నెం.2, ఎన్.ఎస్.సి బోస్ రోడ్, చెన్నై-600 001.
బ్రాంచ్ చిరునామా: 102, 1వ అంతస్తు, మంధన టవర్స్, 7-1-59/2, 59/6, హైదరాబాద్-500016.

సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు

మీరు దిగువ పేర్కొన్న రుణగ్రహీత/తాకట్టుదారునకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై ప్రొసీడింగ్స్‌ను కంపెనీ ప్రారంభించింది మరియు రుణగ్రహీత/ల కొరకు రిజిస్టర్డు పోస్టు అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూవే చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద మీకు పంపబడిన నోటీసు చేరకుండానే వెనుదిరిగింది. కావున, మిమ్మల్ని కోరడమేమనగా ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోపు వడ్డీతో సదరు ఖాతాపై పేర్కొన్న బాకీపడిన రుణం మొత్తాలను చెల్లించుటకు నోటీసు స్వీకరించగలరు, విఫలం చెందిన విషయంలో, వడ్డీ మరియు ఖర్చులతో దీని బకాయిలను రాబట్టుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఎన్‌ఫోర్సింగ్ ద్వారా చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్(4) క్రింద దీని హక్కును వినియోగించుట ద్వారా మీ పైన కంపెనీ చర్యలను ప్రారంభించును. కంపెనీకి అందుబాటులోఉన్న ఏదేని ఇతర రెమెడీకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు పంపబడినదని పేర్కొనడం అనవసరం.

క్ర. సం.	రుణ ఖాతా నెం. & రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా	రుణం మొత్తాలు	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తాలు
1.	రుణ ఖాతా నెం.లు : HE01HYD00000008809, HE01HYR00000017399, HE01ILE00000030827, X0HEHYD00002550399 & X0HEHYD00003195023 :- 1. సాదిక్ మహ్మద్ అహ్మద్‌సాబ్ మహ్మద్ (దరఖాస్తుదారు), 3-12/1/బి, దర్గా హుస్సేన్ షా వలి, రాయిదుర్గ్, గోల్కొండ, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ- 500008. 2. ఆబిదాబేగం (సహ-దరఖాస్తుదారు), 3-12/1/బి, దర్గా హుస్సేన్ షా వలి, రాయిదుర్గ్, గోల్కొండ, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-500008. 3. అతీక్ మహమ్మద్ (సహ-దరఖాస్తుదారు), 3-12/1/బి, దర్గా హుస్సేన్ షా వలి, రాయిదుర్గ్, గోల్కొండ, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-500008. 4. నైస్ మటన్ షాప్ (సహ-దరఖాస్తుదారు), 3-12/1/బి, దర్గా హుస్సేన్ షా వలి, రాయిదుర్గ్, గోల్కొండ, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ-500008.	Rs.30,00,000/-, Rs.26,00,000/-, Rs.30,00,000/-, Rs.40,00,000/-, Rs.31,00,000/-	28/07/2023 & Rs.28,59,572/- + Rs.26,61,397/- + Rs.31,74,206/- + Rs.30,49,527/- + Rs.26,96,198/- మొత్తం బాకీపడిన బకాయిలు: 28.07.2023 నాటికి రూ.1,44,40,900/- దానిపై వడ్డీతోసహా

అస్తి యొక్క షెడ్యూలు: అస్తి 1: దర్గా హుస్సేన్ షావలి గ్రామం, శేరిలింగంపల్లి, జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ పరిధి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వద్దగల 71చ.గ.లు లేదా 59.39చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు 939చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న మున్సిపల్ నెం.3-11/1/1గల ఇంటి మొత్తం భాగం, పిటిఐఎన్ నెం.1119911622 మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్రస్తుతమున్న బిల్డింగ్, దక్షిణం: పొరుగువారి స్థలం, తూర్పు: రోడ్డు, పడమర: పొరుగువారి స్థలం.
అస్తి 2: దర్గా హుస్సేన్ షావలి గ్రామం, శేరిలింగంపల్లి మండలం మరియు మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా వద్దగల 115.50చ.గ.లు లేదా 96.55చ.మీ.ల విస్తీర్ణపు బ్లాక్ నెం.1లో రెస్టాప్ ఏరియాలో ఒపెన్ ప్లాట్‌లో 900చ.అ.ల (ఆర్‌సిసి) ఇంటి నెం.3-6/2గల ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారు, దక్షిణం: పొరుగువారు, తూర్పు: లైన్, పడమర: పొరుగువారు. అస్తి 3: దర్గా హుస్సేన్ షావలి గ్రామం, శేరిలింగంపల్లి గ్రామం మరియు మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల (ఎక 0-26 గుంటలకుగాను) 225 చ.గ.ల విస్తీర్ణపు సర్వే నెం.47లోని ప్లాట్ నెం.2 యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.1, దక్షిణం: ప్లాట్ నెం.3, తూర్పు: యాజమానుల అస్తి, పడమర: రోడ్డు.

తేది: 03-08-2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

బహిరంగ ప్రకటన

ICICI Home Finance రిజిస్టర్డు ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400051.

కార్పొరేట్ ఆఫీసు: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400059.
బ్రాంచ్ ఆఫీసు: 1వ అంతస్తు, ఆఫీస్ నెం.16-11-20/7/ఎ, టి.వి.టవర్ ఎదురుగా, మలక్‌పేట్, హైదరాబాద్-500036.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి") నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగిచెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను అస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఎ తేది
1.	మహ్మద్ సలీమ్ (రుణగ్రహీత), సర్వారా బహమా (సహ-రుణగ్రహీత), 14-1-121-11, ప్లాట్ నెం.32ఎ, మేరాజ్‌నగర్, అల్లాపూర్, బోరబండ, బాలానగర్, కెవి రంగారెడ్డి,తెలంగాణ, హైదరాబాద్, తెలంగాణ-500018. LHHEC00001504261	ఇంటి నెం.10-5-667, పిటిఐఎన్ నెం.1181012494, ఫ్లాట్ నెం.41, సర్వే నెం.848/1, "తుకారం గేట్ నార్త్ లాలాగూడ" తుకారంగేట్ నార్త్ లాలాగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్-500085. సరిహద్దులు: ఉత్తరం: 13 అడుగుల వెడల్పు రోడ్, దక్షిణం: పొరుగువారి ఇంటి నెం.10-5, తూర్పు: ఇంటి నెం.10-5-666, పడమర: పొరుగువారి ఇంటి నెం.10-5.	17-07-2023 Rs. 51,84,811/-	09/07/2023

నోటీసు సరిగా బట్వాడా అగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: ఆగస్టు 03, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 (ది యాక్ట్) మరియు ఆర్థిక అస్తుల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ లోని సెక్షన్ 13 (2) కింద నోటీసు

వ. సంఖ్య	రుణగ్రహీత(ల) పేరు (ఎ)	తాకట్టు ఆస్తి వివరాలు (బి)	ఎన్‌పిఎ తేదీ (సి)	బకాయివున్న మొత్తం (రూ.) (డి)
1.	రుణ ఖాతా నం. HHLHYD00062412 1. సోమేశ్వరరావు పాలి అలియాస్ పి. సోమేశ్వరరావు 2. పాలి ఈశ్వరి	ఫ్లాట్ నం. 204, 2వ అంతస్తు, శ్రీ గాయత్రి అవెన్యూ, మల్లంపేట గ్రామం, ఖుత్‌బుల్లాపూర్, హైదరాబాద్-500055, హైదరాబాద్	04.06.2023	12.07.2023 నాటికి రూ. 11,46,398.01/- (పదకొండు లక్షల నలభై ఆరు వేల మూడు వందల తొంభై ఎనిమిది రూపాయలు మరియు ఒక్క పైసా మాత్రమే)

పైన పేర్లు ఇవ్వబడిన రుణ గ్రహీత(లు) రుణ ఖాతా(ల)లో ఆర్థిక క్రమశిక్షణను పాటించడంలో విఫలమయ్యారు మరియు కంపెనీ నిర్వహించే మామూలు వ్యాపార నిర్వహణలో తేలిందేమిటంటే నిర్వహించబడే ఖాతాల పుస్తకాల ప్రకారం, బకాయివున్న మొత్తాన్ని కాలమ్ డి సూచిస్తోంది.

రుణ గ్రహీత(లు) అప్పు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో పదేపదే విఫలమవుతున్న కారణంగా, రెగ్యులేటరి అథారిటి జారీచేసిన అస్తుల వర్గీకరణకు సంబంధించిన మార్గదర్శకాల లోపల సదరు రుణ ఖాతాను కంపెనీ నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది (కాలమ్ సిలో తేదీ నాటికి ఉన్నట్లుగా). అనంతరం, ప్రతి రుణగ్రహీతకు చట్టంలోని సెక్షన్ 13 (2) ప్రకారం నోటీసులు కూడా జారీచేయడమైనది.

పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుంచి 60 రోజుల లోపల అప్పటి వరకు అయినవడ్డీ, ఖర్చులు మరియు చార్జీలతో సహా, పైన కాలమ్ డి లో సూచించబడిన చెల్లించవలసిన బకాయిలు మొత్తాన్ని చెల్లించడం ద్వారా కంపెనీ పట్ల ఉన్న అతని/ఆమె బాధ్యతలను పూర్తిగా నెరవేర్చవలసిందిగా పై రుణగ్రహీత(లు)ను కంపెనీ కోరుతోంది, అలా చెల్లించని పక్షంలో, పైన కాలమ్ బిలో తెలియజేసిన తనఖాఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు కంపెనీకి హక్కువుంది మరియు చట్టంలో కంపెనీకి లభించే ఎలాంటి ఇతర చర్యలను కూడా తీసుకుంటుంది.

సర్ఫేయిసి చట్టం సెక్షన్ 13 లోని ఉప-సెక్షన్ (8) నిబంధనల ప్రకారం, "బహిరంగ వేలం ద్వారా, ప్రజల నుంచి కొటేషన్, టెండర్ పిలవడం ద్వారా లేదా ప్రైవేట్ ట్రీటీ ద్వారా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విక్రయించేందుకు నోటీసు ప్రచురితమైన తేదీ వరకు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా మాత్రమే అయిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు అవుట్‌స్టాండింగ్ బకాయిల పూర్తి మొత్తాన్ని రుణగ్రహీత సమర్పించవచ్చు. పైన తెలియజేసిన చట్టబద్ధంగా ప్రిస్క్రయిబ్ చేసిన కాల వ్యవధి లోపు సెక్యూర్డ్ ఆస్తిని రిడీమ్ చేసుకోవడంలో రుణగ్రహీత విఫలమైతే, ఆస్తిని రిడీమ్ చేసుకునేందుకు రుణగ్రహీతకు హక్కు లేదని కూడా గమనించాలి."

సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (13) నిబంధనల ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి ముందుగా రాతపూర్వక సమ్మతి లేకుండా, నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్డ్ అస్తులు వేటినైనా విక్రయం, లీజు లేదా ఇతరత్రా (తన వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో కాకుండా ఇతరత్రా) బదిలీచేయకుండా మిమ్మల్ని ఇందుమూలంగా నిషేధించడమైనది.

స్థలం : హైదరాబాద్

ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున,
అధీకృత అధికారి

ఫారం-జి

ఆసక్తి వ్యక్తీకరణ కొరకు ఆహ్వానం
జైరామ్ ఫౌండ్రీ ప్రైవేట్ లిమిటెడ్
నల్గొండ వద్ద ఐరన్ & స్టీల్ తయారీలో అపరేటింగ్
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 36ఎ (1) క్రింద)

1.	కార్పొరేట్ డెటార్ పేరు PAN/ CIN/ LLP నెం.తోసహా	జైరామ్ ఫౌండ్రీ ప్రైవేట్ లిమిటెడ్ (CIN: U28990TG2009PTC063504)
2.	రిజిస్టర్డు ఆఫీసు చిరునామా	సర్వే నెం.21, మహాదేవ్‌పూర్ గ్రామం, నేమురాగోముల గ్రామపంచాయతీ, బీబీనగర్ మండలం, నల్గొండ, నల్గొండ, టిఎస్-508126, ఇండియా.
3.	వెబ్‌సైట్ యొక్క యుఆర్ఎల్	వర్తించదు
4.	స్థిర ఆస్తులు మెజారిటీ ఉన్న స్థలం వివరాలు	సర్వే నెం.21, మహాదేవ్‌పూర్ గ్రామం, నేమురాగోముల గ్రామపంచాయతీ, బీబీనగర్ మండలం, నల్గొండ, నల్గొండ, టిఎస్-508126, ఇండియా.
5.	ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల ఇన్‌స్టాల్‌చేసిన సామర్థ్యం	మాకు మెయిల్ చేయండి jairamfoundry.cirp@gmail.com
6.	గత చివరి సంవత్సరంలో విక్రయించిన ప్రధాన ఉత్పత్తులు/ సర్వీసుల పరిమాణం & విలువ	31.03.2022 నాటికి ఆపరేషన్ల నుండి రెవెన్యూ రూ.13,00,86,799/-
7.	ఉద్యోగులు/ కార్మికుల సంఖ్య	Nil
8.	రెండు సంవత్సరాల చివరిగా అందుబాటులోఉన్న ఆర్థిక నివేదికలు (షెడ్యూళ్లతో)సహా మరిన్ని వివరాలు, రుణదాతల జాబితా, ప్రక్రియ యొక్క తదుపరి ఈవెంట్లకు సంబంధిత తేది ఇక్కడ లభించును.	మాకు మెయిల్ చేయండి jairamfoundry.cirp@gmail.com
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2) (హెచ్) క్రింద రిజొల్యూషన్ దరఖాస్తులకు అర్హత ఇక్కడ లభించును	సిఓసిచే ఆమోదించిన ప్రమాణాలు: 1. రీఫండబుల్ డిపాజిట్ రూ.2 లక్షలు 2. ఇండస్ట్రీలో కనీస అనుభవం 2 (రెండు) సంవత్సరాలు
10.	ఆసక్తి వ్యక్తీకరణకు స్వీకరణకు చివరి తేది	18 ఆగస్టు, 2023
11.	నిర్ణీత రిజొల్యూషన్ దరఖాస్తుదారుల ప్రొవిజనల్ జాబితా జారీ తేది	28 ఆగస్టు, 2023
12.	ప్రొవిజనల్ లిస్ట్ అభ్యంతరాలను సమర్పించుటకు చివరి తేది	2 సెప్టెంబర్, 2023
13.	EOI సమర్పించుటకు ప్రాసెస్ ఇమెయిల్ ఐడి	మాకు మెయిల్ చేయండి jairamfoundry.cirp@gmail.com

మలిరెడ్డి రమణారెడ్డి
రిజొల్యూషన్ ప్రొఫెషనల్
జైరామ్ ఫౌండ్రీ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు
Reg. No. IBBI/IPA-003/IP-N-00308/2020-2021/13452
e-mail id: jairamfoundry.cirp@gmail.com
సంప్రదించుటకు చిరునామా:
ఫ్లాట్ నెం.403, నిర్మల్ టవర్స్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, సాయిబాబా టెంపుల్ దగ్గర, హైదరాబాద్-500082.
ఐబిబిఐతో ఐఆర్‌పి రిజిస్ట్రేషన్ చిరునామా:
ఫ్లాట్ నెం.202, ఇ.నెం.8-3-191/155(16ఏ), వెంగళరావు నగర్, హైదరాబాద్-500038.

తేది: 03-08-2023
ప్రదేశం: హైదరాబాద్

PRISM JOHNSON LIMITED

CIN : L26942TG1992PLC014033

Registered Office : 305, Laxmi Niwas Apartments, Ameerpet, Hyderabad - 500 016
Phone : +91-40-23400218 ; Fax : +91-40-23402249
e-mail : investor@prismjohnson.in ; website : www.prismjohnson.in
Corporate Office : Rahejas, Main Avenue, V. P. Road, Santacruz (West), Mumbai - 400 054

EXTRACT OF CONSOLIDATED UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED JUNE 30, 2023

₹ Crores

Particulars	Unaudited Quarter ended		Audited Year ended
	June 30, 2023	June 30, 2022	March 31, 2023
Total Income from operations	1,942.15	1,811.17	7,360.52
Net Profit/(Loss) before share in Profit of Associates & Joint Ventures, Exceptional item and Tax	24.57	(10.09)	(180.60)
Net Profit/(Loss) for the period before tax and after Exceptional item	27.34	(7.30)	(177.79)
Net Profit/(Loss) for the period after tax	20.76	(16.01)	(157.73)
Total Comprehensive Income/(Loss) for the period *(comprising profit/(loss) for the period after tax and other comprehensive income after tax)*	29.25	(33.93)	(182.71)
Paid-up Equity Share Capital (Face value ₹ 10/- per share)	503.36	503.36	503.36
Reserves	725.63	819.81	703.33
Net Worth	1,228.99	1,323.17	1,206.69
Earnings Per Share (of ₹ 10/- each) (Not Annualised) Basic & Diluted (₹)	0.36	0.19	-2.05
Outstanding Debt	1,446.72	1,571.55	1,467.65
Capital Redemption Reserve	12.69	12.69	12.69
Debt Service Coverage Ratio (times)	1.25	1.94	0.99
Interest Service Coverage Ratio (times)	3.79	3.37	2.33
Debt - Equity Ratio (times)	1.18	1.19	1.22

Notes :

(1) Key Standalone Financial information :

₹ Crores

Particulars	Unaudited Quarter ended		Audited Year ended
	June 30, 2023	June 30, 2022	March 31, 2023
Total Income from operations	1,792.06	1,639.83	6,711.46
Net Profit/(Loss) before Tax	13.71	43.87	(84.18)
Net Profit/(Loss) after Tax	10.26	32.83	(58.86)

(2) The above is an extract of the detailed format of Unaudited Financial Results filed with the Stock Exchanges under Regulations 33 and 52 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Unaudited Financial Results is available on the Stock Exchange's websites viz. www.nseindia.com, www.bseindia.com and on the Company's website www.prismjohnson.in.

(3) For other line items referred in Regulations 52(4) and 54(3) of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, pertinent disclosures have been made to the Stock Exchanges and can be accessed on the Stock Exchange's websites viz. www.nseindia.com, www.bseindia.com and on the Company's website www.prismjohnson.in.

For and on behalf of the Board of Directors

Place : Mumbai
Date : August 2, 2023

Vijay Aggarwal
Managing Director

PRISM CEMENT दूर की सोच | JOHNSON Not just tiles, Lifestyles. | PRISM RMC Complete Concrete Solutions

వరద సవాల్..!



ఎమ్మెల్యేలకు ముంపు చిక్కులు

- శాశ్వత పరిష్కారానికి డిమాండ్
- మున్నేరుపై ఆర్‌సీసీ వాల్ సాకారమేనా..?
- గోదావరి ముంపు ఊసేలేని క్యాబినెట్ భేటీ
- వరద తక్షణ సాయంపైనా విమర్శలు
- అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు వచ్చేనా..

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

జులై 18 నుంచి మొదలైన వర్షాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. 27వ తేదీ నుంచి భారీగా వరదలు పోటెత్తడంతో ఖమ్మం జిల్లా మున్నేరు పరివాహక ప్రాంతం.. అటు కొత్తగూడెం జిల్లాలోని గోదావరి పరిసరాలు ముంపు బారిన పడిన విషయం తెలిసిందే. ఇటీవల క్యాబినెట్ భేటీలో ముంపు బాధితులకు తక్షణ సహాయార్థం రూ.500 కోట్లు కేటాయించింది. కానీ ఇవి ఏమేరకు సరిపోతాయనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గురువారం నిర్వహించే చిట్టచివరి అసెంబ్లీ సమావేశాల్లోనైనా ఉమ్మడి ఖమ్మం జిల్లా నదీ తీర ప్రాంత వాసుల సమస్యలు పరిష్కారం అవుతాయో.. లేదోనన్న సందేహాలు నెలకొన్నాయి. ఈ సమావేశాల్లో ఏ మేరకు ముంపు ప్రాంత ఎమ్మెల్యేలు మాట్లాడతారు.. శాశ్వత పరిష్కారం చూపుతారు అనే ప్రశ్నలకు సమాధానం కోసం వరద బాధితులు ఎదురుచూస్తున్నారు.

మున్నేరుకు అడ్డుగోడ సాకారమయ్యేనా..?

ఖమ్మం నగరానికి సరిహద్దున ఉన్న మున్నేరు పరివాహంలోనూ ఇటీవల వరదలు భారీగా పోటెత్తాయి. 2005లో ఎగువన బయ్యారం, పదుల సంఖ్యలో చెరువులకు గండ్లు పడటంతో ఉగ్రరూపం దాల్చిన మున్నేరు చేసిన నష్టానికన్నా ఈసారి రెట్టింపు స్థాయిలో ముంపు సంభవించింది. నగరానికి ఎగువన రెండు, మూడుచోట్ల చెక్‌డ్యాంలు నిర్మించినా అవీ వరదలను నియంత్రించలేకపోయాయి. మున్నేరు ఎగువ ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురవడంతో పైన ఏ చెరువుకూ గండిపడకపోయినా ఖమ్మం అర్బన్, రూరల్ మండలాల్లోని మూడువేలకు పైగా ఇండ్లు జలమయమయ్యాయి. పదివేల మందికి పైగా ప్రజలు ముంపు బారిన పడ్డారు. ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన క్యాబినెట్ భేటీలో మున్నేరుకు ఇరువైపులా ఆర్‌సీసీ వాల్ మంజూరు చేస్తూ రూ.150 కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. గతంలో పలుమార్లు కరకట్ట గురించి హామీ ఇచ్చినప్పటికీ అది కలగానే మిగిలింది. టీడీపీ హయాంలో తుమ్మల నాగేశ్వంరావు మంత్రిగా ఉన్నప్పుడు కరకట్టలకు ప్రతిపాదనలు పంపించారు. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ ప్రతిపాదనలు వెళ్లాయి. టీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాక కూడా మాజీ మంత్రి తుమ్మల, ప్రస్తుత మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సీఎం, కేటీఆర్‌లలో ఎవరూ వచ్చినా కరకట్టల విషయం ప్రస్తావించారు. రెండేండ్ల క్రితం కార్పొరేషన్ ఎన్నికల ముందు మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. ఆ తర్వాత వెంటనే రూ.146 కోట్లు కేటాయిస్తూ అనుమతులు జారీ చేశారు. కానీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఇలా మూడు దశాబ్దాలుగా మున్నేరుకు అడ్డుగోడ కలగానే మిగిలింది. ఇప్పుడు కూడా సాకారం అవుతుందో లేదోనన్న సందేహాలు నెలకొన్నాయి.

మంత్రి, ఎమ్మెల్యేలు చొరవ చూపాలి..



అటు గోదావరి, ఇటు మున్నేరు కరకట్టల విషయంలో ఉమ్మడి జిల్లా మంత్రి, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్‌తో పాటు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, భద్రాచలం, పాలేరు ఎమ్మెల్యేలు పోడెం వీరయ్య కందాల ఉపేందర్‌రెడ్డి చొరవ చూపి కరకట్టలపై ఈ అసెంబ్లీ సమావేశాల్లో గట్టిగా మాట్లాడాలి. నష్టాల తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా ముంపు వాసులకు ప్రభుత్వం కేటాయించిన తక్షణ సహాయం రూ.500 కోట్లను మూడింతలు పెంచాలి.

– నున్నా నాగేశ్వరరావు,
సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి

వరదల నియంత్రణకు శాశ్వత పరిష్కారం లేదా..?

సాధారణంగా భద్రాచలానికి ఆగస్టులో భారీగా వరదలు పోటెత్తుతాయి. కానీ ఈ ఏడాది జూన్, జులైలోనే గోదావరి ఎగువ ప్రాంతాల్లో కురిసిన వానలతో వరదలు పోటెత్తాయి. పోలవరం ఎత్తు పెంచడం.. కాపర్ డ్యామ్ నిర్మాణంతో బ్యాక్‌వాటర్ భద్రాచలం వరకు ఎగపోటు వేస్తున్నా కేంద్ర జలమండలి, రాష్ట్ర ప్రభుత్వాలు దాని ప్రస్తావనే తేవడం లేదు. రెండు, మూడేండ్లుగా కొద్దిపాటి వర్షానికే భద్రాచలం జలమయం అవుతుండటం.. మూడో ప్రమాద హెచ్చరిక స్థాయిలో నీరు ప్రవహిస్తున్నా ప్రభుత్వాలకు పట్టడం లేదు.

భద్రాచలం వరదలకు కరకట్టల నిర్మాణం అసాధ్యమని జలసౌధలో మంగళవారం నిర్వహించిన నీటిపారుదల శాఖ సమీక్షలో ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ చేసిన ప్రకటన వల్ల ఆందోళన వ్యక్తమవుతోంది. గతేడాది వరదల సందర్భంగా భద్రాద్రిలో పర్యటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ వరదల నియంత్రణ, భద్రాద్రి అభివృద్ధి కోసం రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తానన్న హామీ అమలుకాలేదు. ఇటీవల జరిగిన మంత్రిమండలి సమావేశంలోనూ భద్రాచలం వరదల ఊసే ఎలేకపోవడంతో ఆ ప్రాంతవాసులు ఆగ్రహం వ్యక్తంతో ఉన్నారు.

తెలంగాణలో వరద నష్టాన్ని పూడ్చండి

- పది లక్షలకు పైగా పంట నష్టం
- కేంద్ర వ్యవసాయ మంత్రికి లేఖ : మీడియాతో హన్నన్ మొల్లా, బి. వెంకట్




నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో వరద నష్టాన్ని పూడ్చాలని ఏఐకేఎస్ ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్‌కు హన్నన్ మొల్లా (ఏఐకేఎస్), బి.వెంకట్ (ఎఐఏడబ్ల్యూయూ) సంయుక్తంగా లేఖ రాశారు. అనంతరం ఏపీ, తెలంగాణ భవన్‌లో హన్నన్ మొల్లా మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో ఇటీవలి వచ్చిన వరదలతో పది జిల్లాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తాగునీటి సమస్య ఏర్పడిందని, రోడ్లు కొట్టుకుపోయాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వరద సాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. పది లక్షలకు పైగా పంట నష్టం జరిగిందని, 40 మంది చనిపోయారని తెలిపారు.

ఎకరాకు రూ.20 వేలు నష్టపరిహారం ఇవ్వాలి

ఎకరాకు రూ.20 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని ఎఐఏడబ్ల్యూయూ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ డిమాండ్ చేశారు. వరదల వల్ల తెలుగు రాష్ట్రాలు భారీగా నష్టపోయాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలుగు రాష్ట్రాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. దేశంలోనే అధికంగా వరి పండించే తెలుగు రాష్ట్రాల్లో వచ్చిన వరదల గురించి కేంద్రం కనీసం స్పందించలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అంటే గుజరాత్ ప్రభుత్వమా? అని ప్రశ్నించారు. జీఎస్టీ పేరుతో లక్షల కోట్లు తీసుకుని రాష్ట్రానికి కష్టం వచ్చినపుడు నిధులు ఇవ్వరా? అని ప్రశ్నించారు. వరదలు సంభవించిన రాష్ట్రాల్లో పరిస్థితి దారుణంగా ఉందని, వ్యవసాయ పంటలకు భారీగా నష్టం జరిగిందని అన్నారు. విపత్తు సహాయ నిధి నుంచి, పిఎం కేర్ నిధి నుంచి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వరదలు సంభవించిన రాష్ట్రాల్లో పర్యటించి నష్టంపై అంచనా వేసి వరద సహాయం అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సినీనటులను పార్టీలు చేర్చుకునే దానిపై ఉన్న శ్రద్ధ, రాష్ట్రంలోని వరద బాధితులను ఆదుకోవడంలో లేదని విమర్శించారు. తెలంగాణకు కేంద్ర మంత్రి ఎన్ని నిధులు తెచ్చారని ప్రశ్నించారు.





అటవీ సంరక్షణ బిల్లు ఆమోదం

- ఖనిజాల తవ్వడానికి ప్రయివేట్‌కు అనుమతి ఇచ్చే బిల్లుకూ ఓకే
- రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్
- లోక్‌సభలో గందరగోళం వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యసభలో అటవీ సంరక్షణ బిల్లు ఆమోదం పొందింది. పార్లమెంట్ ఉభయ సభల్లో బుధవారం కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో వాయిదా పర్వం కొనసాగింది. రాజ్యసభలో మాత్రం మూడు బిల్లులు ఆమోదం పొందాయి. రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ఈ సందర్భంలో కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ అటవీ సంరక్షణ బిల్లును చర్చకు ప్రవేశపెట్టారు. బీజేపీ, వైసీపీ, అన్నాడీఎంకే, బీజేడీ పార్టీల ఎంపీలు మాట్లాడిన తరువాత బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించుకున్నారు. అలాగే లిథియం, ఐదు ఇతర ఖనిజాలను తవ్వడానికి ప్రయివేట్ వ్యక్తులకు అనుమతించే గనులు, ఖనిజాల సవరణ బిల్లును, జన విశ్వాస్ సవరణ బిల్లులను కూడా ఆమోదించారు.

సభకు హాజరుకాను...స్పీకర్ ఓం బిర్లా

మరోవైపు లోక్‌సభలో అధికార, ప్రతిపక్ష సభ్యులు వ్యవహరిస్తున్న తీరుపై స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభలో మంగళవారం బిల్లులకు ఆమోదం తెలిపే సమయంలో ఆయన దిగ్భ్రాంతికి గురయ్యారు. ఎడతెగకుండా సభా కార్యకలాపాలకు అంతరాయం కల్పిస్తుండటాన్ని తప్పుబట్టారు. సభా గౌరవానికి అనుగుణంగా సభ్యులు ప్రవర్తించే వరకు తాను సభకు హాజరుకాబోనని హెచ్చరించారు. ఈ హెచ్చరిక అనుగుణంగానే ఆయన బుధవారం సభాధ్యక్ష స్థానంలో కనిపించలేదు. మణిపూర్ సమస్యపై ప్రధాని మోడీ స్వయంగా పార్లమెంటులో ప్రకటన చేయాలని ప్రతిపక్ష సభ్యులు అవిశ్రాంతంగా పట్టుబట్టారు. దీంతో లోక్ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్‌సభ కార్యకలాపాలను బుధవారం వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, బీజేపీ ఎంపీ కిరీట్ సోలంకి నిర్వహించారు. సభ్యులు శాంతియుతంగా వ్యవహరించాలని కిరీట్ కోరినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆయన సభను వాయిదా వేశారు. దేశ రాజధాని ఢిల్లీ ప్రాంత ప్రభుత్వ సవరణ బిల్లును బుధవారం లోక్ సభ పరిశీలించి, ఆమోదించాల్సి ఉంది. కానీ సభ వాయిదా పడటంతో అది సాధ్యం కాలేదు.

ఆగస్టు 15 నుంచి 'డబుల్' ఇండ్ల పంపిణీ

- మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆరే.. :మంత్రి కేటీఆర్
- జీవో 118 కింద పట్టాల పంపిణీ



నవతెలంగాణ-వనస్థలిపురం

ఆగస్టు 15 నుంచి డబుల్ బెడ్‌రూమ్స్ పంపిణీ మొదలెట్టి అక్టోబర్‌లోగా లక్ష ఇండ్ల పంపిణీ పూర్తి చేస్తామని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చెప్పారు. దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా అత్యంత ఆదాయం కలిగిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని చెప్పారు. హైదరాబాద్ ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో జీవో నెం.118 కింద రెగ్యుల రైజ్ చేసి పట్టాలను బుధ వారం వనస్థలిపురం జీఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ సమస్యను 118 జీవోతో పరిష్కరించినట్టు తెలిపారు.

ఇందులో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కృషి చాలా ఉందని చెప్పారు. దీని వల్ల 18 వేల కుటుంబాలకు లబ్ది చేకూరుతున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇండ్లు ఇస్తామన్న హామీని నెరవేర్చుకుంటాపోతుంటే.. పనీ పాట లేని కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఆగస్టు 15 నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీని ప్రారంభిస్తా మని, అక్టోబర్‌లోపు లక్ష ఇండ్ల పంపిణీ పూర్తి చేస్తామని చెప్పారు. పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయన్నారు. సంక్షేమ కార్యక్రమాలే కాకుం డా, శాశ్వత సమస్యల పరిష్కారంపై ముందుకు సాగుతున్నామన్నారు. కరోనా అనంతరం ప్రతి ప్రాంతంలో అత్యాధునిక ఆస్పత్రుల నిర్మాణం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన నాయకులు ఇచ్చిన హామీలు నెరవేరిస్తే.. వారిని ప్రజలు వదులుకోరని, రాష్ట్రానికి మూడో ముఖ్యమంత్రిగా కేసీఆరే ఉంటారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, రాచకొండ సీపీడీఎస్ చౌహాన్, బీఆర్‌ఎస్ నాయకులు క్యామ మల్లేష్, అమరవాది లక్ష్మీనారాయణ, జీహెచ్ ఎంసీ కమిషనర్, సుష్మ, గజ్జల మధు సూదన్ రెడ్డి, బీఆర్‌ఎస్ వనస్థలిపురం, బీఎన్‌రెడ్డి డివిజన్ల అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా, కటికరెడ్డి అరవింద్ రెడ్డి, డీసీపీ సాయిశ్రీ, వనస్థలిపురం ఏసీపీ భీమ్ రెడ్డి, వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, మాజీ కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

బాధితులు అభద్రతాభావానికి లోనుకావొద్దు

- కష్టసుఖాల్లో ఎల్లవేళలా అండగా సీపీఐ(ఎం) ఉంటుంది : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వరద బాధితులు అభద్రతాభావానికి లోనుకావొద్దని, మీ కష్టసుఖాల్లో సీపీఐ(ఎం) అండగా ఉంటుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హామీ ఇచ్చారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హన్మకొండ పట్టణంలో ముంపునకు గురైన గుడిసెవాసులను పరామర్శించారు. వారికి సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కార్యాలయంలో బెడ్ షీట్స్ పంపిణీ చేశారు. అనంతరం తమ్మినేని మాట్లాడుతూ.. జిల్లాలో వారం రోజులుగా కురిసిన వర్షాలకు స్థానిక భూపోరాటాల్లోని చాలా మంది ఆశ్రయం కోల్పోయారన్నారు. గుడిసెల్లోకి వరద నీరు వచ్చి బియ్యం, నిత్యావసర సరుకులు, బట్టలు తడిచి పూర్తిగా రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వరద బీభత్సం కారణంగా నగరం అతలాకుతలమై పలు కాలనీల్లో ప్రజలు ఆర్థికంగా ఎంతో నష్టపోయారని, వారందరినీ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న రోడ్లు, కాలువలు, కట్టలు మరమ్మతులు చేయాలని కోరారు. కాలువలు ఆక్రమించి నిర్మించిన వాటిని తొలగించాలని, భవిష్యత్తులో వరద నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కన్వీనర్ చక్రపాణి, జిల్లా నాయకులు ఎస్.వాసుదేవరెడ్డి, జి.ప్రభాకర్ రెడ్డి, ఎం.చుక్కయ్య, టీ.ఉప్పలయ్య, గొడుగు వెంకట్, మంద సంపత్, కె.లింగయ్య, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నల్లమల్లలో పోడు రగడ

- రైతులను అడ్డుకున్న అటవీ శాఖ అధికారులు

నవతెలంగాణ- అచ్చంపేట

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ నల్లమలలో పోడు వివాదం మళ్లీ రాజుకుంది. అటవీ శాఖ అధికారులు, పోడు రైతుల మధ్యన ఘర్షణ జరిగింది. కొన్నేండ్లుగా అక్కడ పోడు ఘర్షణ కొనసాగుతోంది. మండల పరిధిలోని మాధవానిపల్లి గ్రామానికి చెందిన కొంతమంది దళితులు తాటి చేలుక అడవి ప్రాంతంలో పోడు సాగు చేసేవారు. మూడేండ్లుగా అటవీశాఖ అధికారులు నిబంధనల పేరుతో వారిని సాగు చేయకుండా అడ్డంకులు సృష్టించారు. దాంతో ఆ పొలాల్లో ఎవరూ సాగు చేయలేదు. అయితే, ఇటీవల స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అటవీశాఖ అధికారులతో మాట్లాడి పోడు రైతులను సాగు చేసుకోనివ్వాలని చెప్పారు. దాంతో తాటిచెలక ప్రాంతంలో సాగు చేసేందుకు వెళ్లిన రైతులను బుధవారం అటవీశాఖ అధికారులు అడ్డుకున్నారు. తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. అయితే తాటిచెలకలో ఎలాంటి సాగుకు అనుమతించేది లేదని అటవీశాఖ ఉన్నతాధికారులు తెగేసి చెప్పారు. అయినా.. ఇటీవల ఎమ్మెల్యే చెప్పారనే సమాచారంతో రైతులు సాగుకు సిద్ధపడటంతో అధికారులు అడ్డుకున్నారు. రాష్ట్రమంతా పట్టాలు ఇచ్చిన ప్రభుత్వం తమను విస్మరించడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆంక్షలు లేకుండా..

- బీడీ కార్మికులందరికీ జీవన భృతి ఇవ్వాలి
- కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలి : తెలంగాణ బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి నూర్జహాన్



నవతెలంగాణ-కంఠేశ్వర్

సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు బీడీ పరిశ్రమలో పని చేసే ప్యాకర్స్, గంప చాటాన్ బట్టి, బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలూ లేకుండా జీవనభృతి అమలు చేయాలని తెలంగాణ బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. బుధవారం నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయం ఎదుట యూనియన్ ఆధ్వర్యంలో బీడీ ప్యాకర్లు ధర్నా చేపట్టి అనంతరం ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమలో పనిచేస్తూ పీఎఫ్ ఉన్న ప్రతి ఒక్కరికీ జీవన భృతి అమలు చేస్తామని చెప్పారని, కానీ జిల్లాలో ప్యాకర్స్ కార్మికులకు అమలు కావడం లేదని తెలిపారు. పరిశ్రమలో పనిచేసే కార్మికులు అనేకసార్లు వినతి పత్రాలు, ధర్నాలు, రాస్తారోకోలు, వ్యక్తిగత దరఖాస్తులు పెట్టుకొని విసిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేనియెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం మోహన్, ప్యాకర్స్ జిల్లా నాయకులు జమీల్, విశ్వనాథ్, నారాయణ, మైనుద్దీన్, ప్రమీల, మోహన్ రామచందర్, హమీద్ హైమద్, దేవదాస్ గని, రజాక్ చిన్నయ్య, రవి, గణేష్, లింగం శ్రీనివాస్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అర్హత లేని వారు మందులిస్తే రూ.ఐదు లక్షల జరిమానా

- డాక్టర్ సంజయ్ రెడ్డి


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్మసీ, మెడికల్ షాపుల్లో అర్హత లేని వ్యక్తులు, నకిలీలు ప్రజలకు మందులిస్తే అత్యధికంగా రూ.ఐదు లక్షలకుపైగా జరిమానాతో పాటు మూడు నెలల జైలు శిక్ష పడుతుందని తెలంగాణ ఫార్మా సొసైటీ అధ్యక్షులు డాక్టర్ సంజయ్ రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు లోక్ సభ ఆమోదించిన జన్ విశ్వాస్ బిల్లు ఫార్మసీ చట్టం 1948లోని సెక్షన్ 42 ఉల్లంఘిస్తే మూడు నెలల జైలు శిక్ష, రూ.2 లక్షల వరకు జరిమానా విధించవచ్చని తెలిపారు. ఫార్మసీ యాక్ట్ 1948 ప్రకారం... ఫార్మసీల్లో ఫార్మసిస్టుల (ఔషధ నిపుణుల) ద్వారా మాత్రమే నాణ్యమైన మందులను తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. జన్ విశ్వాస్ బిల్లు (డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టంలోని 27డీ ప్రకారం... ఫార్మసీలు, మెడికల్ దుకాణాల్లో అర్హత లేని వ్యక్తులు, నకిలీలు ప్రజలకు మందులిస్తే రూ.ఐదు లక్షలు, అంతకన్నా ఎక్కువ జరిమానా విధిస్తారని హెచ్చరించారు.

టెట్ దరఖాస్తుల స్వీకరణ షురూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ బుధవారం నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభమైంది. టెట్ నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ మంగళవారం విడుదల చేసిన విషయం తెలిసిందే.

దరఖాస్తుల సమర్పణ కు తుది గడువు ఈనెల 16 వరకు ఉన్నది. వచ్చేనెల 15న టెట్ రాతపరీక్షను రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లోనూ నిర్వహిస్తారు. అదేరోజు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2 రాతపరీక్షలుం టాయి. ఇతర వివరాలకు https://tstet.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. మొదటిరోజు 16 వేల మంది దరఖాస్తు చేసినట్టు సమాచారం.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు కావాలి

- నూతన మోటార్ వాహన చట్టం -2019ను రద్దు చేయాలి : ఆల్ ఇండియా కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య



నవతెలంగాణ- యాదగిరి గుట్ట

రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయు) జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని మున్నూరుకాపు సంఘం భవనంలో రాష్ట్ర కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అధ్యక్షత బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆర్.లక్ష్మయ్య మాట్లాడుతూ.. దేశ వ్యాపితంగా ఎనిమిది కోట్ల మంది రవాణా రంగంలో పనిచేస్తున్నారని, నిత్యం ప్రమాదాలకు గురవుతూ ఎంతో మంది చనిపోతున్నారని తెలిపారు. 2019లో లక్షా 54 వేలమంది, గంటకు 17 మంది కార్మికులు రోడ్డు ప్రమాదంలో చనిపోయారని తెలిపారు. దీంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన మోటార్ వాహన చట్టం - 2019 కార్మికులకు తీవ్ర నష్టం చేసేవిధంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని ఉపసంహరించే వరకు కార్మికులు పెద్దఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి సతీష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్ బాబు, రుద్ర కుమార్, కోటయ్య రాంబాబు, రాష్ట్ర కార్యదర్శులు పున్నం రవి, రవికుమార్, విజేందర్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు యండి పాషా, నాయకులు కుమాస్వామి, గోవర్ధన్, రాజమౌళి, నాగరాజు, శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

సర్కార్‌కు జీపీ కార్మికుల పొర్లుదండాలు

- దమ్మపేటలో పోటీ కార్మికులతో పని చేయించే యత్నం అడ్డుకున్న పంచాయతీ కార్మికులు

నవతెలంగాణ- విలేకరులు

తమ సమస్యల పరిష్కారం కోసం సుమారు నెల రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు బుధవారం సర్కార్‌కు పొర్లు దండాలు పెట్టారు. "మాతో వెట్టిచాకిరీ చేయించుకోని.. మా కడుపులు మాడ్చుతారా" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపకపోగా.. పలుచోట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శులు పోటీ కార్మికులతో పని చేయించేందుకు యత్నించగా కార్మికులు అడ్డుకున్నారు.

నల్లగొండ జిల్లా చండూరులో దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు. మునుగోడులో కార్మికులు పొర్లు దండాలు పెట్టి నిరసన తెలిపారు. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలో కార్మికులకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాండ్లపల్లి మోహన్‌రావు సంఘీభావం తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ ప్రారంభించారు. దమ్మపేటలో పోటీ కార్మికులను అడ్డుకున్నారు. అశ్వారావుపేటలో బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు.

మద్యం షాపులకు రేపే నోటిఫికేషన్

- 21న లాటరీ
- షెడ్యూల్ ప్రకటించిన అబ్కారీ శాఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో 2023-25 సంవత్సరానికిగాను మద్యం దుకాణాల లైసెన్స్‌ల జారీకి ఆబ్కారీ శాఖ కసరత్తు చేస్తున్నది. ముందుగా ఎస్సీ, ఎస్టీ, గౌడ కులస్తులకు సంబంధించిన షాపులను ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో గుర్తించనున్నారు. అనంతరం లైసెన్స్‌ల జారీకి సంబంధించిన నోటిఫికేషన్ ఈనెల 4న జారీచేయనుంది.

ఆ రోజు నుంచే దరఖాస్తులను స్వీకరించనున్నది. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ 18వ తేదీ సాయంత్రం 6గంటలకు ముగియనుంది. 21వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో లాటరీ ద్వారా దుకాణాలను అధికారులు కేటాయించనున్నారు. లైసెన్స్ ఫీజులో మొదటి వాయిదాను 21, 22 తేదీల్లో చెల్లించాలని ఆబ్కారీ శాఖ నిర్ణయించింది. అయితే లాటరీ ద్వారా దక్కించుకున్న కొత్త షాపులకు నవంబర్ 30 తర్వాతనే స్టాక్ పంపించాలని, డిసెంబర్ 1న వాటిని తెరవాలని ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. రాష్ట్రంలో 2300 మద్యం దుకాణాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 700 మద్యం దుకాణాలు, బార్లు ఉన్నాయి. వీటి ద్వారా రాష్ట్రంలో ప్రతి రోజూ రూ.150కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో ఆబ్కారీ శాఖ నుంచే అధికంగా ఉంది. గతేడాది ఈ శాఖ నుంచి రూ.33వేల కోట్ల ఆదాయం వచ్చిన విషయం తెలిసిందే.

ఆంధ్రప్రదేశ్ చేసినట్టుగానే... టీవీవీపీ యాక్ట్‌ను రద్దు చేయాలి

- టీఎస్ సెకండరీ హెల్త్ కేర్ సర్వీసెస్‌గా మార్చాలి : టీవీవీపీ జీడీఏ, టీవీవీపీ జేఏసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్ యాక్ట్‌ను రద్దు చేసినట్టుగానే తెలంగాణలో తెలంగాణ వైద్యవిధాన పరిషత్ యాక్ట్‌ను రద్దు చేయాలని తెలంగాణ వైద్యవిధాన పరిషత్ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టీవీవీపీ జీడీఏ) , టీవీవీపీ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం టీవీవీపీ జీడీఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎం.శ్రీనివాస్, డాక్టర్ ఎం.కె.రవూఫ్ ఒక ప్రకటన విడుదల చేశారు. పొరుగు రాష్ట్రంలో వైద్య విధాన పరిషత్ సేవలను ఏపీ హెల్త్ కేర్ సర్వీసెస్ గా మార్చి పూర్తిగా ప్రభుత్వ ఆరోగ్య విభాగంగా మారుస్తూ అక్కడి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. తెలంగాణలోనూ టీఎస్ సెకెండరీ హెల్త్ సర్వీసెస్ ను ఏర్పాటు చేసి ఉద్యోగుల జీతాలు ట్రెజరీ ద్వారా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా పరిషత్ లో జిల్లాకు ఒక డీసీహెచ్ఎస్ పోస్టులను సృష్టించాలని కోరారు.

మనం ఎలా ఉండాలో ఏకాంతం నేర్పుతుంది.
మనం ఎలా ఉన్నామో సమాజం చెపుతుంది - సిసిల్


సంపాదకీయం

హక్కులకు సమాధి!

ఆదివాసీల జీవితాలతో ఆది నుంచి చెలగాటమాడుతూ వస్తోన్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం అడవితల్లిపై గొడ్డలి వేటు లాంటి సవరణలతో ఇప్పుడు అటవీ సంరక్షణ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు వ్యూహం పన్నడం దారుణం. సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం మణిపూర్‌లో గిరిజన తెగల మధ్య విద్వేషాగ్ని రాజేసి... అక్కడ

> 'వన (సంరక్షణ్ ఏవం సంవర్ధన్) అధినీయం-1980గా పేరు మారుస్తున్న ప్రభుత్వం అందుకు పూర్తి విరుద్ధంగా అటవీ విధ్వంసానికి దారితీసే సవరణలతో నయవంచనకు పాల్పడుతోంది. కర్బన ఉద్గారాల తగ్గింపు కోసం, అటవీ విస్తరణ కోసం ప్రస్తుత నిబంధనలు అడ్డుగా ఉన్నాయట! దేశ భద్రత కోసం సరిహద్దులో సైనికులకు మౌలిక సదుపాయాల కల్పించేందుకు అటవీ చట్టం అడ్డువస్తోందట. పర్యావరణ హిత పర్యాటక ప్రాజెక్టులకు నిబంధనలు అడ్డేనట! ఈ అడ్డులన్నింటినీ తొలగించేసి కొత్త చట్టాన్ని తీసుకురావడం అంటే అడవి బిడ్డలకు ఉన్న రక్షణ కవచాలను తొలగించడమే.

అంతులేని అరాచకాలు కొనసాగుతుంటే మౌనం దాల్చిన మోడీ సర్కార్‌పై ప్రతిపక్షాలు అవిశ్వాసం ప్రకటించిన సమయంలోనే లోక్‌సభలో అటవీ సంరక్షణ (సవరణ) చట్టం బిల్లును ఆమోదింపజేసుకోవడం బీజేపీ బరితెగింపునకు మరో ఉదాహరణ. ముసాయిదా బిల్లులో ప్రతిపాదించిన సవరణలపై గిరిజనులు, పర్యావరణ వేత్తలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినా మోడీ సర్కార్ ఖాతరు చేయలేదు. వేలాది మంది తమ అభ్యంతరాలను, విజ్ఞాపనలను పంపినా.. బీజేపీ ఎంపి రాజేంద్ర అగర్వాల్ నేతృత్వంలోని సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి) వాటిని బుట్టదాఖలు చేసింది. జెపిసి తీరును నిరసిస్తూ కమిటీలోని ప్రతిపక్ష సభ్యులందరూ ముక్తకంఠంతో బహిరంగంగానే అసమ్మతి ప్రకటించాల్సి వచ్చిందంటే జెపిసి ఎవరి కనుసన్నల్లో పనిచేసిందో అర్థం చేసుకోవచ్చు.



కేంద్రం ప్రతిపాదించిన సవరణలన్నీ కూడా అటవీ సంరక్షణ (కన్జర్వేషన్) చట్టాన్ని అటవీ కార్పొరేటీకరణ చట్టంగా మార్చే కుట్రపూరిత వ్యూహాలను ప్రస్ఫుటం చేస్తున్నాయి. కార్పొరేట్, ప్రయివేటు కంపెనీలు అడవితల్లిని తమ కబంధహస్తాల్లో బంధించేందుకు వీల్లేకుండా అడ్డుపడుతున్న నిబంధనలను నీరుగార్చేలా సవరణలు తీసుకొచ్చింది. అటవీ భూములను అటవీయేతర ప్రయోజనాల కోసం వినియోగించడానికి బదలాయింపునకు సంబంధించి ఇప్పటి వరకు ఉన్న '100 హెక్టార్లు లేదా అంతకు మించి' అని ఉన్న నిబంధనను సవరించి '1000 హెక్టార్లు పైగా' అని మార్చారు. అంటే ఇక నుంచి వెయ్యి హెక్టార్లలోపు అటవీ భూమిని వేరే వాటికి వినియోగించడానికి ఎటువంటి అనుమతులూ అక్కర్లేదు. ఇంత పెద్ద మొత్తంలో భూమిని అటవీయేతర ప్రయోజనాలకు బదిలీ చేస్తే జీవావరణం దెబ్బతింటుందని 2019లో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖే అభ్యంతరాలు, ఆందోళన తెలిపింది. అలాగే అటవీ భూసేకరణలో గ్రామసభ సమ్మతి తీసుకోవడం అత్యంత కీలకమైనది. కానీ ప్రస్తుత సవరణలతో గ్రామసభ హక్కులకు మోడీ సర్కార్ సమాధి కట్టేసింది.

అటవీ ప్రాంతంలో చేపట్టే ఏదైనా ప్రాజెక్టుకు అనుమతి కావాలన్నా, తుది ఆమోదం పొందాలన్నా... గ్రామసభ నుంచి ముందస్తు సమ్మతి తీసుకోవడం తప్పనిసరి అని 2009 ఆగస్టు 3న కేంద్ర పర్యావరణ, అటవీశాఖ ఒక ప్రత్యేక సర్క్యులర్ కూడా జారీ చేసింది. అయితే ఈ సర్క్యులర్‌ను 2017లో ఇదే మోడీ సర్కార్ వెనక్కి తీసుకున్నా.. గ్రామసభ ఆమోదం పొందాలనే నిబంధన మాత్రం అలానే ఉంది. దానిని ఇప్పుడు నీరుగార్చేసింది. అలాగే అటవీ భూమి బదలాయింపునకు అనుమతులు ఇవ్వడానికి ముందుగానే ప్రతిపాదిత ప్రాంతంలోని గిరిజనులందరికీ షెడ్యూల్డు తెగలు, సంప్రదాయ అటవీ నివాసుల చట్టం 2006 ప్రకారం దక్కాల్సిన ప్రయోజనాలన్నిటినీ సంబంధిత కలెక్టర్లు చేకూర్చాలి. నూతన సవరణల్లో ఈ నిబంధనలన్నింటినీ తుంగలో తొక్కి అడవి తల్లికి, అడవి బిడ్డలకి, గ్రామసభకు ఉన్న హక్కులను గంగలో కలిపేశారు.

'వన (సంరక్షణ్ ఏవం సంవర్ధన్) అధినీయం-1980గా పేరు మారుస్తున్న ప్రభుత్వం అందుకు పూర్తి విరుద్ధంగా అటవీ విధ్వంసానికి దారితీసే సవరణలతో నయవంచనకు పాల్పడుతోంది. కర్బన ఉద్గారాల తగ్గింపు కోసం, అటవీ విస్తరణ కోసం ప్రస్తుత నిబంధనలు అడ్డుగా ఉన్నాయట! దేశ భద్రత కోసం సరిహద్దులో సైనికులకు మౌలిక సదుపాయాల కల్పించేందుకు అటవీ చట్టం అడ్డువస్తోందట. పర్యావరణ హిత పర్యాటక ప్రాజెక్టులకు నిబంధనలు అడ్డేనట! ఈ అడ్డులన్నింటినీ తొలగించేసి కొత్త చట్టాన్ని తీసుకురావడం అంటే అడవి బిడ్డలకు ఉన్న రక్షణ కవచాలను తొలగించడమే. పదికోట్ల మంది అమాయక గిరిజనులను ఇప్పటికే టైగర్ జోన్ల పేరిట, రిజర్వు ఫారెస్టుల పేరిట, మైనింగ్ లీజులు, సౌర విద్యుత్ జోన్ల పేరిట అడవి నుంచి తరిమేస్తున్నారు. మోడీ సర్కార్ సాగిస్తున్న ఈ దురాగతాలను తిప్పికొట్టి అడవిని, అడవి బిడ్డలను రక్షించుకునేందుకు సమస్త ప్రజానీకం ముందుకు కదలాలి.

అనుచిత వ్యాఖ్యలు ఎవరికి లాభం?



ఎస్. వీరయ్య

రాష్ట్రంలో కమ్యూనిస్టులకేమున్నదనీ, కార్యకర్తలే లేరనీ, జెండాలు మోసేందుకు ఆశాలను, అంగన్‌వాడీలను వాడుకుంటున్నారనీ సీపీఐ, సీపీఐ(ఎం) ఉచ్చులో పడొద్దనీ హరీశ్‌రావు అన్నట్టు వార్తలు వచ్చాయి. సహజంగానే కమ్యూనిస్టు శ్రేణులకూ, ప్రజాస్వామ్యవాదులకూ ఆగ్రహం తెచ్చే విషయమిది. రాష్ట్ర మంత్రివర్గంలోనూ, బీఆర్ఎస్‌లోనూ కీలక స్థానాలలో ఉన్న నాయకుల మాటల ప్రభావం తక్కువేమీ ఉండదు. అనాలోచితంగా అనవల్సిన మాటలు కాదు. అట్లా అనే నాయకుడు కూడా కాదు ఆయన. దీనికి తోడు, ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేటీఆర్ 'రానున్న ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని' అన్నారు. 'వామపక్షాలతో సర్దుబాట్లు ఉండవా?' అన్న ప్రశ్నకు 'చూస్తారుగా...' అని దాటవేసారు. సహజంగానే ఈ వ్యాఖ్యలన్నీ అనేక అనుమానాలకు అవకాశమిస్తాయి.

ప్రతి రాజకీయ పార్టీకీ, తమ గురించే కాకుండా, ఇతర పార్టీల బలాబలాల గురించి కూడా అంచనాలు ఉంటాయి. ఆయా అంచనాల తప్పొప్పులు ఆచరణలో తేలుతాయి. కొన్నింటిని కాలం పరిష్కరిస్తుంది. బీఆర్ఎస్ నాయకులకు కూడా కమ్యూనిస్టుల పట్ల అంచనానే ఉండకూడదని ఎవరూ అనజాలరు. కానీ హరీశ్‌రావు వ్యాఖ్యలు అసందర్భం... అవాంఛనీయం. రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం ముసురుకుంటున్న సమయంలో మాట్లాడవల్సిన తీరు కాదు. ఒకవైపు దేశంలో బీజేపీ పాలన దుష్ప్రభావాలు చూస్తున్నాం. ధరల పెరుగుదల,

> దేశ ప్రయోజనాల కోసం విశాల దృక్పథంతోనే, రాజకీయ లక్ష్యంతోనే బీఆర్ఎస్‌తో సర్దుబాటుకు వామపక్షాలు సిద్ధంగా ఉన్నాయి. దేశంలో మతోన్మాద ప్రమాదాన్ని ఎదుర్కోవల్సిన బాధ్యత కేవలం వామపక్షాలదే అనుకోరాదు. ఆ బాధ్యత బీఆర్ఎస్ మీద కూడా ఉన్నదని గుర్తించాలి. ఈ బాధ్యతను ఏమాత్రం విస్మరించినా దేశ సమైక్యతకు, ప్రజా ప్రయోజనాలకు కలిగే హానిని విస్మరించడమే అవుతుంది.

ఉపాధి సమస్యలు, ఆర్థిక అసమానతలు, మహిళలమీద లైంగిక దాడులు, కులదురహంకార దాడులు పెరుగుతున్నాయి. రాష్ట్రాల హక్కులు హరిస్తున్నారు. సుదీర్ఘ కాలంగా మిలటరీ పదఘట్టనల కింద నలుగుతున్నది కాశ్మీర్. ఇప్పుడు మణిపూర్ మండుతున్నది. దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక విలువలు మంటగలుపుతున్నారు. ఇలాంటి సమయంలో తెలంగాణలో కూడా తిష్టవేయాలని బీజేపీ అన్ని ప్రయత్నాలూ చేస్తున్నది. తాత్కాలికంగా, ఈ ఎన్నికల సందర్భంగా అవకాశాలు తగ్గి ఉండవచ్చు. ఎత్తుగడలు మారుతున్నాయి తప్ప బీజేపీ-ఆర్ఎస్ఎస్ ప్రయత్నాలు ఆగలేదు. ఆగవు కూడా. ఇలాంటి రాజకీయ వాతావరణంలో బీఆర్ఎస్ నాయకత్వం కమ్యూనిస్టులతో కయ్యం కోరుకుంటున్నదనుకోలేం. పైగా మునుగోడు ఎన్నికల ఫలితాల అనంతరం, 'రానున్న ఎన్నికల్లో కూడా కమ్యూనిస్టులు, మేమూ కలిసే పనిచేస్తామ'ని ముఖ్యమంత్రి బహిరంగంగా చెప్పారు. ఇప్పుడు సహజంగానే బీఆర్ఎస్-వామపక్షాల మధ్య సర్దుబాట్లుంటాయని ప్రజలు భావిస్తారు. వామపక్షాలకు కూడా అందుకేమీ అభ్యంతరాలు లేవు. మరోవైపు త్వరలో బీఆర్ఎస్ అభ్యర్థులను కూడా ప్రకటించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఇలాంటి కీలక సమయంలో, సాధ్యమైనంత త్వరగా వామపక్షాలతో సర్దుబాట్లు చేసుకోవాల్సిన సమయంలో బీఆర్ఎస్‌లో కీలక నేతల వ్యాఖ్యలు అనుమానాలకు అవకాశం ఇస్తున్నాయి. సర్దుబాట్లు జరగటం తమ ప్రయోజనాలకు నష్టమని భావిస్తున్న పార్టీలు "బీఆర్ఎస్ నాయకత్వం ఇతరులను వాడుకుని వదిలేస్తారనీ... మునుగోడులో కమ్యూనిస్టులను అట్లానే వాడుకున్నార"నీ ప్రచారం చేస్తున్నారు. అంతేకాదు, బీజేపీ-బీఆర్ఎస్‌ల మధ్య అంతర్గత బంధం ఉన్నదని కూడా కాంగ్రెసుగానీ, మీడియాలో ఒక భాగంగానీ బహిరంగంగానే ప్రచారం చేస్తున్నాయి. ఇలాంటి సమయంలో కమ్యూనిస్టుల పట్ల చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు ఎవరికి ఉపయోగపడతాయి? ఉమ్మడి పౌరస్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్) సహా కీలకమైన, విధానపరమైన అంశాలన్నింటిలో బీఆర్ఎస్ నాయకత్వం స్పష్టంగానే బీజేపీ విధానాలకు వ్యతిరేక వైఖరి తీసుకుంటున్నది. అదే సమయంలో వాడుకోవటం కాదనీ, కలిసి నడిచామనీ... కలిసే నడుస్తామనే సంకేతాలు పోవాల్సిన సమయమిది. ప్రజలకు విశ్వాసం కల్పించవల్సిన సందర్భం.



ఏ పార్టీ చరిత్ర ఏమిటో తెలియనివారు కాదు ప్రజలు. కీలకమైన రాజకీయాంశాలు మాట్లాడేటప్పుడు సంకుచిత ధోరణి పనికిరాదు. దూరదృష్టి కావాలి. శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ నాయకత్వం ఒంటరిగానే పోటీ చేస్తుందని రాజకీయాలు పరిశీలిస్తున్నవారెవరూ భావించజాలరు. బీజేపీ-ఆర్ఎస్ఎస్ మతోన్మాద ప్రభావం ఒకవైపూ, కాంగ్రెసు ప్రచారం మరోవైపూ ఉన్న తరుణంలో ఒంటరి పోరుకు సిద్ధపడతారని అనుకోలేం. కొన్ని తరగతులలో, సమూహాలలో బీఆర్ఎస్ పట్ల అసంతృప్తి ఉన్నమాట నిజం. అలాంటివారి సమస్యలు పరిష్కరించటం, నచ్చజెప్పటం ద్వారా మాత్రమే ముందుకు సాగగలరు. అంతే తప్ప, ఆ ప్రజలు గౌరవించే పార్టీలను హేళన చేయటం ద్వారా ఏమి సాధించగలరు? సాధారణ ప్రజలలో వామపక్షాల పట్ల సదభిప్రాయం, గౌరవం ఉన్నవారిలో వ్యతిరేకత పెంచుకోడానికే ఇలాంటి వ్యాఖ్యలు తోడ్పడతాయి. రాష్ట్రంలో మతోన్మాదం ప్రమాదాన్ని తక్కువ అంచనావేయటం తగదు. రానున్న శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రధాన పోటీదారు బీజేపీ కానంతమాత్రాన నిర్లక్ష్యం పనికిరాదు. దీర్ఘకాలిక ప్రమాదాన్ని విస్మరించకూడదు. పార్లమెంటు ఎన్నికల లక్ష్యం కూడా మరువరానిది. ఇప్పుడు ఓట్లు పెరిగినా భవిష్యత్తుకు ముప్పు. రాష్ట్రంలో మతసామరస్యం చాలా సున్నితమైంది. ఏ క్షణంలోనైనా చిచ్చుపెట్టవచ్చు. భావోద్వేగాలు రెచ్చగొట్టవచ్చు. ఈ ప్రయత్నంలో భాగంగానే 'రజాకార్ ఫైల్స్' పేరుతో సినిమా నిర్మిస్తున్నారు. ఇప్పటికే 'కాశ్మీర్ ఫైల్స్', 'కేరళ స్టోరీ' పేరుతో చేసిన ప్రయత్నాలు చూసాం కదా! కేంద్రంలో మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే ప్రమాదం ఏ స్థాయిలో ఉంటుందో అంచనా అవసరం. వామపక్షాలతో కలిసి నడిచే ప్రయత్నం కేవలం ఓట్ల కోసమేనా! ఓట్ల దృష్టితోనే మాట్లాడుకోవాలా! కాదు. రాష్ట్రాల హక్కులు, ప్రజాస్వామ్యం, లౌకిక విలువలు వంటి విస్తృత ప్రయోజనాల కోసం పనిచేయాలి. అంతేకాదు, 'ఉచితాల' పేరుమీద బీజేపీ సంక్షేమ పథకాల మీద కూడా దాడి చేస్తున్నది. ప్రజల సంక్షేమం కోసం వామపక్షాలు, బీఆర్ఎస్ కలిసి పనిచేయాలి.

ఎన్నికలలో బీఆర్ఎస్‌తో కలిసి పని చేయటమంటే వామపక్షాలకు అధికార పార్టీతో విభేదాలేమీ లేవని కాదు. రాష్ట్రంలో కోటిమంది కార్మికులకు వర్తించే కనీస వేతనాలు సవరించలేదు. గ్రామపంచాయతీ కార్మికులు పోరాడు తున్నారు. అంగన్‌వాడీలు, ఆశాలు, ఐకేపీ వీఓఏలు, మధ్యాహ్న భోజనం కార్మికులు, మున్సిపల్ కార్మికులు, వీఆర్ఏలు, పంచాయతీ కార్యదర్శులు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడవల్సి వచ్చింది. ఇంకా అనేక సమస్యలు పరిష్కారం కావల్సి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, ఆర్టీసీ, సింగరేణి కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారు. 'ధరణి' సమస్యలు , రుణమాఫీ కోసం రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ కార్మికుల గురించిన మాటే పాలకులనుంచి రావటంలేదు. ఇండ్లు, ఇండ్లస్థలాలు, డబల్ బెడ్రూమ్ ఇండ్ల సమస్యలు పరిష్కారం కావాలి. అనేక సందర్భాలలో పాలకుల అప్రజాస్వామిక ధోరణుల మీద కూడా పోరాడవల్సి వస్తున్నది. కార్మికుల సమిష్టి బేరసారాల హక్కును గుర్తించకపోవటం చూస్తున్నాం. ధర్నాచౌక్ పరిరక్షణ కోసం కూడా పోరాడక తప్పలేదు. అవకాశవాద ధోరణులు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి సమస్యలు అనేకం ఉన్నప్పటికీ, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంతో పోరాడుతూనే, దేశ ప్రయోజనాల కోసం విశాల దృక్పథంతోనే, రాజకీయ లక్ష్యంతోనే బీఆర్ఎస్‌తో సర్దుబాటుకు

> మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్, వామపక్షాల మధ్య సహకారం ప్రజాస్వామ్యవాదుల మన్ననలు పొందింది. మతోన్మాదుల స్పీడుకు బ్రేకులు వేసింది. ఈ సహకార ధోరణి కొనసాగాలని కోరుకుంటున్నారు. దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితుల ప్రాధాన్యత రీత్యా బీఆర్ఎస్ కూడా వామపక్షాలతో కలిసి నడిచేందుకు సిద్ధపడవచ్చు. అది సాధ్యం కానప్పుడు సహజంగానే సీపీఐ-సీపీఐ(ఎం) కలిసి నడుస్తాయి. ఏం జరుగనున్నదో వేచి చూడవల్సిందే.

వామపక్షాలు సిద్ధంగా ఉన్నాయి. దేశంలో మతోన్మాద ప్రమాదాన్ని ఎదుర్కోవల్సిన బాధ్యత కేవలం వామపక్షాలదే అనుకోరాదు. ఆ బాధ్యత బీఆర్ఎస్ మీద కూడా ఉన్నదని గుర్తించాలి. ఈ బాధ్యతను ఏమాత్రం విస్మరించినా దేశ సమైక్యతకు, ప్రజా ప్రయోజనాలకు కలిగే హానిని విస్మరించడమే అవుతుంది.

ప్రజా పోరాటాల పట్ల అసహనం, కమ్యూనిస్టుల పట్ల చులకనగా మాట్లాడటం రాష్ట్రంలో ఏ శక్తులు వినియోగించుకుంటాయో గమనించాలి. కమ్యూనిస్టులది ఘనమైన చరిత్ర. స్వాతంత్ర్యోద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది. పేదల హక్కుల కోసం, ప్రజల ప్రయోజనాల కోసం కమ్యూనిస్టుల త్యాగాలు అనితర సాధ్యం. శత్రువులు కూడా ఈ విషయంలో విభేదించజాలరు. కమ్యూనిస్టు ఉద్యమంలో తాత్కాలికంగా కొన్ని ఒడిదుడుకులు వచ్చి ఉండవచ్చు. అవే శాశ్వతం అనుకోవటం పొరపాటు. చరిత్రను విస్మరించడమే! శత్రుపక్షంలో ఉన్నవారు ప్రత్యక్ష దాడులతో దెబ్బతీస్తారు. కలిసి నడవవల్సిన వారు నిర్లక్ష్యం, హేళనతో బలహీన పరచాలనుకుంటే నష్టం ప్రజలకూ, ప్రజాస్వామ్యానికీ... ప్రాంతీయ పార్టీల అస్తిత్వానికి కూడా. దేశంలో వామపక్ష ఉద్యమం ప్రాధాన్యత గురించి అనేక సందర్భాలలో వామపక్ష వ్యతిరేకులు కూడా గుర్తిస్తారు. బెంగాల్‌లో వామపక్ష సంఘటన ఓడిపోయిననాడు వామపక్ష వ్యతిరేకులు కూడా దుర్దినంగానే భావించారు. వామపక్షం బలహీనపడితే ప్రజల గురించి ఈమాత్రం ఆలోచించే పరిస్థితి కూడా పోతుందన్నారు. అనేకమంది విశ్లేషకులు బహిరంగంగానే చెప్పారు. అందువల్ల వామపక్షం గురించి ఆషామాషీ ఆలోచనలూ, అంచనాలు తగవు. విస్తృత ప్రయోజనాల కోసం విశాల దృక్పథం అవసరం.

మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్, వామపక్షాల మధ్య సహకారం ప్రజాస్వామ్యవాదుల మన్ననలు పొందింది. మతోన్మాదుల స్పీడుకు బ్రేకులు వేసింది. ఈ సహకార ధోరణి కొనసాగాలని కోరుకుంటున్నారు. దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితుల ప్రాధాన్యత రీత్యా బీఆర్ఎస్ కూడా వామపక్షాలతో కలిసి నడిచేందుకు సిద్ధపడవచ్చు. అది సాధ్యం కానప్పుడు సహజంగానే సీపీఐ-సీపీఐ(ఎం) కలిసి నడుస్తాయి. ఏం జరుగనున్నదో వేచి చూడవల్సిందే. •



దాదాపు 1920 వరకూ దేశ స్వాతంత్ర్యం కోసం అందరూ ఒకతాటిపై నడిచిన భారతీయులు, తరువాత తలెత్తిన రాజకీయ నాయకుల మధ్య ఆలోచనా ధోరణులు, ప్రత్యేక మతాధారిత నియోజకవర్గాలు, పార్టీలు, అగ్గికి ఆజ్యం పోశాయి. బ్రిటిష్ వారి "విభజించు - పాలించు" విధానాలు కూడా దేశ విభజనకు దారి తీశాయి. అప్పటి నుంచి నేటి వరకూ అనేక రూపాల్లో హింసాత్మక సంఘటనలు దేశంలో చోటు చేసుకుంటూనే ఉన్నాయి. అనేక మంది ప్రాణాలు కోల్పోవడం, అదే సందర్భంలో అనేక కోట్ల రూపాయల ఆస్తి బుగ్గిపాలవడం జరుగుతోంది... దీనికి పరాకాష్టగా దేశ విభజన సందర్భంగా దేశంలో చెలరేగిన హింసాత్మక ఘటనలు దేశ చరిత్రలో నల్లటి మచ్చలుగా నేటికీ, ముమ్ముందు కదలాడుతూనే ఉంటాయి. దేశ స్వాతంత్ర్యం అనంతరం దేశంలో జరుగుతున్న అత్యధిక హింసాత్మక ఘటనలు మతపరమైనవే... 1960లో గుజరాత్ అల్లర్లు, 1984లో సిక్కు అల్లర్లు, 2002లో దేశాన్ని కుదిపేసిన గుజరాత్, గోద్రా అల్లర్లు, ఇక ఇటీవల యావత్ దేశాన్ని ఆ మాటకొస్తే ప్రపంచ దేశాలు చర్చిస్తున్న అవమానకరమైన "మణిపూర్ హింసాత్మక సంఘటనలు" ఆ కోవకు చెందినవే.

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, లౌకికదేశంగా పరిగణిస్తున్న మనదేశంలో ఇటీవల కాలంలో మతపరమైన హింసాత్మక ఘటనలు తరచూ దేశవ్యాప్తంగా సంభవిస్తున్న వేళ దేశమంతటా ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా దేశంలో శాంతి భద్రతలు కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం, హింసలు చెలరేగుతున్న రాష్ట్రాల్లో అయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజల మధ్య శాంతి భద్రతలు కాపాడాల్సినది పోయి, ఉదాసీనతతో వ్యవహరించి, హింసలను ప్రోత్సహించేటట్లు చేయటం అత్యంత బాధాకరమైన విషయం. అంతేకాదు రాజ్యాంగం ప్రకారం ప్రమాణం చేసిన ప్రభుత్వ పాలకులు ఒక వర్గ ప్రజానీకానికి కొమ్ము కాయడం క్షమించరాని నేరం. ప్రస్తుతం ఇటువంటి పరిస్థితి మణిపూర్ ఘటనల్లో స్పష్టంగా కనిపిస్తుంది. అందుచేతనే "సుప్రీంకోర్టు" కూడా తీవ్రంగా పరిగణిస్తున్న విషయం మనం గమనించాల్సిన అంశం.

మోడీ అధికారంలోకి వచ్చిన 2014 నుంచి నేటి వరకూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం, డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న వివిధ రాష్ట్రాల్లో ఈ కమ్యునల్ అల్లర్లు ఎక్కువగా చేసుకున్నాయి. 2016 నుంచి 2020 మధ్య కాలంలో దేశంలో నమోదైన మతపరమైన అల్లర్లు 3400 అని సమాచారం. యన్.సి.ఆర్.బి నివేదికల ప్రకారం గత ఐదేండ్లుగా దేశవ్యాప్తంగా నమోదైన కమ్యునల్ అల్లర్లు 2017లో 723, 2018లో 512, 2019లో 438, 2020లో 857, 2021లో 378 ఈ విధంగా అధికారికంగా గణాంకాలు యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ హోం కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ కూడా వెల్లడించారు. ఇక అనధికార హింసలు, దాడులు, దోపిడీలు మనం ఊహించవచ్చు. ముఖ్యంగా దేశంలో అధికారంలో ఉన్న పాలకులు ఒక మతం వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో మైనారిటీలు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల ప్రజలపై అధికార పక్షం అండదండలతో కొందరు రెచ్చిపోయి, హింసాత్మక సంఘటనలు పెచ్చుమీరుతున్నాయి అని అనేక మంది మేధావులు, విశ్లేషణకర్తల అభిప్రాయం. అదే సమయంలో ఎన్ఆర్‌సీ, సిఏఏ అనే పేరుతో కొంతమంది ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా దేశంలో ఇటీవల కాలంలో మతపరమైన, కుల, ప్రాంతీయ, భాషా, లింగ వివక్షతల ఆధారంగా అనేక చోట్ల అలజడులు జరుగుతున్నాయి.

ఇకనైనా దేశ ప్రజల్లో ప్రస్తుతం ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్య పద్ధతిలో, రాజ్యాంగ ప్రకారం పరిపాలన అందరికీ పారదర్శకంగా అందివ్వాలి. ప్రతిపక్ష పార్టీల నాయకుల సూచనలు సలహాలు తీసుకోవాలి. కానీ అదేమి పట్టించుకోకపోగా మందబలంతో చట్టాలను చేసి ప్రజల మీద రుద్దడం ఏలికలకు సమంజసం అనిపించుకోదు. ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకులు ప్రజలకు రక్షణ, భద్రత కల్పించాలి. కానీ వారు ఏమాత్రం ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని మణిపూర్‌ను చూస్తే అర్థం చేసుకోవచ్చు. సమస్యలు శాంతియుతంగా పరిష్కరించాలి. రక్షణ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ రాజ్యాంగం ప్రకారం సమన్యాయం అందించాలి. అంతేకాని, అధికారాన్ని ఆసరాగా చేసుకుని, రాజ్యాంగ సంస్థలను, ప్రభుత్వ సంస్థలను తమ ఆధీనంలో ఉంచుకుని, వారికి అనుకూలంగా పాలన చేయరాదు. అలా వ్యవహరించడం వల్లనే ప్రస్తుతం మణిపూర్ ఆందోళన పాలకుల స్థాయి దాటి, న్యాయం కోసం సుప్రీంకోర్టుకు చేరింది. ప్రభుత్వాల పనితీరు, డొల్లతనం బయటపడింది. ఇకనైనా పాలకులు రాజ్యాంగ పరిపాలన అందరికీ పారదర్శకంగా అందివ్వాలి. లేనట్లయితే న్యాయస్థానాలే ప్రజలకు ఆశాదీపంగా, హక్కులను కాపాడే దారిదీపాలుగా వెలుగొందుతాయి... - ఐ.పి.రావు

మెయిల్ @ నవతెలంగాణ

సొంతింటి కల నిజమయ్యేనా..?

రాష్ట్రంలో ప్రభుత్వం ఇండ్లు నిర్మిస్తుందని ఆశతో నిరుపేదలు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఇటీవల ప్రకటించిన గృహలక్ష్మి పథకంతో ఆనందపడ్డారు. అయితే ఈ మధ్య కాలంలో పేదలకు ఇల్లు కావాలి అనే డిమాండ్ కూడా బాగా పెరిగింది. ఇండ్లు, ఇండ్ల స్థలాలకై పోరాటాలు కూడా జరుగు తున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలు సమీపించడంతో కండ్లు తెరిచిన ప్రభుత్వం 'గృహలక్ష్మి'ని తీసుకొచ్చింది. పథకానికి విధివిధానాలు రూపొందించింది. మూడు విడతల్లో ఒక్కో విడతకు రూ.లక్ష చొప్పున రూ.3లక్షలు సాయమంది స్తామని చెప్పింది. మంచిదే కానీ.. ప్రకటించి రెండు నెలలు కావస్తున్నా రాష్ట్రంలో ఎక్కడ కూడా లబ్దిదారుల ఎంపికకాని, మంజూరు పత్రాలు కాని ఏ ఒక్కరికి ఇచ్చిన పాపాన పోలేదు. ప్రభుత్వం ప్రజాగ్రహాన్ని కట్టడి చేసేందుకు ప్రకటించినట్టుగా ఉంది తప్ప పథకాన్ని వేగవంతంగా అమలు చేయాలని చిత్తశుద్ధి ఉన్నట్లు కనపడటం లేదు. ఎందుకంటే గత పదేండ్లుగా రాష్ట్రం ఏర్పడి నప్పటి నుంచి నేటి వరకు ఏ ఒక్కరికి ఇండ్లు కట్టించిన దాఖలు లేవు. ఈ పదేండ్ల కాలంలో అనేక మందికి వివాహాలు జరిగి ఉమ్మడి కుటుంబాల ద్వారా విడిపోయిన వారి సంఖ్య లక్షల్లో ఉంది. అలా చూసుకుంటే ప్రతి నియోజక వర్గానికి కనీసం ఏడు నియోజకవర్గాల చొప్పున లెక్కించినా ఇరవై వేల పైచిలుకు ఇండ్లు అవసరం. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగా చూస్తే గ్రామానికి గ్రామానికి రెండు లేక మూడు ఇండ్లకంటే ఎక్కువ రావు. దీనికితోడు పథకం అర్హతకు ఆహార భద్రత కార్డును ప్రామాణికంగా ప్రకటించింది. చాలామందికి రేషన్‌కార్డులు లేవు. ప్రభుత్వం ఇదిగో అదిగో ఇస్తున్నామని చెప్పడమే తప్ప ఆ వైపు దృష్టి సారించడం లేదు. నూతన కార్డుల కోసం దరఖాస్తులు కూడా స్వీకరించడం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా రేషన్‌కార్డులతో పాటు అర్హులైన అందరికీ ఆర్థిక సాయం అందించి సొంతింటి కలను నెరవేర్చాలి.

- మట్టిపెళ్లి సైదులు, సెల్ 8106778287

జవాబుదారీతనం లేని ప్రధాని

> 2002 అల్లర్లు, హింసాకాండ సమయంలో గుజరాత్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు నరేంద్ర మోడీ ఏ రీతిన వ్యవహరించారో, అదే రీతిలో బీరేన్‌సింగ్ కూడా వ్యవహరిస్తున్నారు. మణిపూర్‌లో ప్రస్తుత పరిస్థితు లకు మూల కారణమేమిటనేదీ మోడీకి బాగా తెలుసు. జాతుల పరంగా వైవిధ్యభరితమైన, సున్నితమైన రాష్ట్రంలో విచ్ఛిన్నకర హిందూత్వ రాజకీయాలే దీనికి కారణం అనే విషయం నిరంకుశ నేతగా మోడీ తానెవరికీ చివరకు పార్లమెంట్‌కు సైతం జవాబుదారీ వహించాలని అనుకోవడం లేదు.

దాదాపు గత మూడు మాసాలుగా జాతీయ రాజకీయ పరిణామాల్లో తీవ్ర చర్చనీయాంశంగా ఉన్న మణిపూర్ ఘటనలు నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలన ఎంత ముదనష్టంగా ఉందో కండ్లకు కట్టినట్లు చూపిస్తున్నాయి. ఈ నిరంకుశ ప్రభుత్వం ఎవరికీ జవాబుదారీ వహించడం లేదు. జాతులు, తెగల మధ్య హింసాకాండతో మణిపూర్ అట్టుడుకుతోంది. ఇంతవరకు 150మందికి పైగా చనిపోయారు. వేలాదిమంది నిరాశ్రయు లయ్యారు. ముఖ్యంగా మహిళలపై భీతిగొలిపే రీతిలో నేరాలు జరుగు తున్నాయి. ఈ పరిణామాలను యావద్దేశం తీవ్ర ఆందోళనతో తిలకిస్తున్నది. అడ్డు అదుపు లేకుండా సాగుతున్న ఈ హింసను అరికట్టి, శాంతిని తిరిగి నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని ఎవరైనా ఆశిస్తారు. వాస్తవంగా అక్కడ జరుగుతున్నది ఎవరూ ఊహించనిది. సున్నితమైన ఈ ఈశాన్య రాష్ట్రంలో చెలరేగుతున్న విషాదాన్ని గురించి మాట్లాడేందుకు దేశ ప్రధాని మొండిగా తిరస్కరిస్తున్నారు. డబులింజన్ ప్రభుత్వం (కేంద్ర రాష్ట్రాల్లో రెండు చోట్లా బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయి) ప్రధానిగా మణిపూర్‌లో జరుగుతున్న నరమేధానికి ఎలాంటి జవాబుదారీ వహించడం లేదు.

సాయుధులైన మెయితీ పురుషులు ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి ఊరేగిస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో, అందునా పార్లమెంట్ సమావేశాల ప్రారంభ సమయం కావడంతో ప్రధాని మోడీ మణిపూర్‌పై నోరువిప్పక తప్పని పరిస్థితి ఏర్పడింది. అది కూడా పార్లమెంట్ వెలుపల మాట్లాడారు. ఆ ఇద్దరు మహిళలకు జరిగిన దాని పట్ల దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. కానీ ఆ వెంటనే, మహిళలపై ఇటువంటి నేరాలు జరిగినప్పుడు రాజస్థాన్, చత్తీస్‌గఢ్, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో కఠినంగా అణచివేయాలంటూ సమస్యను పక్కదారి పట్టించే యత్నం చేశారు. రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, చత్తీస్‌గఢ్ వంటి ప్రతిపక్షాల పాలిత రాష్ట్రాల్లో మహిళలపై జరిగే దాడులు, నేరాల విషయాన్ని ప్రస్తావించాలని తన పార్టీ నేతలకు, పార్టీ అధీనంలోని ఐటి విభాగానికి ఆయన ఈ విధంగా ఒక సంకేతమిచ్చినట్లైంది.

మణిపూర్‌లో తలెత్తిన పరిస్థితుల తీవ్రతను ప్రధాని, బీజేపీ గుర్తించ నిరాకరించే ఈ ధోరణి ఒక మానసికోన్మత్తత నుంచి వచ్చిందే తప్ప మరొకటి కాదు. మహిళలపై దాడులు ఏ రాష్ట్రంలో జరిగినా వాటిని నిర్దిష్ట నేరాలుగానే చూడాలి. మణిపూర్‌లో పరిస్థితి అలాంటిది కాదు. ఇక్కడ, ఒక ప్రత్యేక తెగకు చెందిన మహిళలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయి. వారు ఆ కమ్యూనిటీకి చెందడమే నేరం అన్నట్టుగా ఉంది. కుకీ మహిళలపై జరుగుతున్న హింస, అకృత్యాలన్నీ ముందస్తు పథకం ప్రకారం జరిగినవే. ఫాసిస్టు ఆరెస్సెస్ ప్రవచించే జాతుల ప్రక్షాళనా కార్యక్రమంలో భాగమే ఇదంతా. ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న ఘటనలతో మణిపూర్



ఘటనలను ప్రధాని పోల్చడమే తప్పు. మణిపూర్ పరిస్థితులపై ప్రధాని ఒక ప్రకటన చేయాలంటూ పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ డిమాండ్ అత్యంత సముచితమైనది. ప్రధానిగా ఆయన పార్లమెంట్‌కు వచ్చి కీలకమైన మణిపూర్‌పై ఒక ప్రకటన చేయాల్సి ఉంది. ప్రధాని, పార్లమెంటుకు జవాబుదారీ అన్న మౌలిక సూత్రాన్ని సైతం ఆయన గుర్తించడం లేదు. అందుకే ప్రధాని, పాలక పార్టీ ఇటువంటి ప్రకటన చేయడానికి ససేమిరా అంటున్నాయి. అలా ప్రకటన చేసినట్లైతే ఉభయసభల్లోనూ చర్చకు అది ఒక ప్రాతిపదికగా ఉంటుంది. అందుకు ప్రధాని తిరస్కరిస్తుండడం వల్లే అది పార్లమెంటులో ప్రతిష్టంభనకు దారి తీసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభం నుండీ ఇదే పరిస్థితి.

హిందూత్వ-నిరంకుశ ప్రభుత్వ స్వభావాన్ని సరిగా గ్రహించలేకపోతే, మణిపూర్‌పై ప్రధాని మాట్లాడడానికి, పార్లమెంటుకు జవాబుదారీ వహించడానికి ఎందుకు తిరస్కరిస్తున్నారో అర్థం చేసుకోలేరు. మణిపూర్‌లో ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ కుకీ గిరిజన మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని మెయితీలలో మత దురహం కారాన్ని రెచ్చగొడుతున్నారు. కుకీ కమ్యూనిటీకి బహిరంగంగానే వ్యతి రేకంగా మాట్లాడుతూ వారిని విదేశీయులుగా, గంజాయి సాగుచేసే వారిగా ముద్ర వేశారు. "విదేశీయు లైన కుకీ వలసవాదులు సామాజిక, రాజకీయ, ఆర్థిక వ్యవహారాలపై ఆధిపత్యం సాధించిన తర్వాత ఆది వాసులైన రాష్ట్ర ప్రజలు రెండో తరగతి పౌరుల స్థాయికి కుదించబడ్డారు" అంటూ మేలో ఈ అల్లర్లు తలెత్తడానికి కేవలం ఒక నెల రోజుల ముందే ముఖ్య మంత్రి ఆర్ఎస్ఎస్ పత్రిక అయిన ఆర్గనైజర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అస్సాం, ఈశాన్య ప్రాంతాల నుండి అక్రమంగా వలసవాదులు వెల్లువెత్తారన్న ఆర్ఎస్ఎస్ సుదీర్ఘకాల ప్రచారాన్నే ఆయన కూడా పునరుద్ఘాటించారు.

మెయితీ తీవ్రవాద సంస్థ అయిన ఆరంబై తెంగోల్‌ను బీరేన్ సింగ్ ప్రోత్సహిస్తున్నారు. ఈ సంస్థకి చెందిన వారే లోయలో కుకీ మహిళలపై, ఇళ్ళపై జరిగే దాడుల్లో ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. దాడులు, ప్రతిదాడులతో మెయితీ, కుకీ కమ్యూనిటీలకు చెందినవారు బాధితులుగా మారుతున్నారు. జాతుల మధ్య హింసను ప్రేరేపించడంలో బీరేన్‌సింగ్ చేసిన నేరం ఇది. నరేంద్ర మోడీ, బీజేపీ ఈ అంశాన్ని కప్పిపుచ్చాలని చూస్తున్నాయి. ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం రాజీ పడ్డారని, వారు నిష్పాక్షికంగా వ్యవహరించలేక పోతున్నారని, పరిస్థితిని అదుపుచేయలేక పోతున్నారని తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వమే పరిస్థితిని అదుపు చేయగలదనే రీతిలో కేంద్ర ప్రభుత్వం మాట్లాడు తోంది. 2002 అల్లర్లు, హింసాకాండ సమయంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మోడీ ఏ రీతిన వ్యవహరించారో, అదే రీతిలో బీరేన్‌సింగ్ కూడా వ్యవహరిస్తున్నారు. మణిపూర్‌లో ప్రస్తుత పరిస్థితులకు మూల కారణమేంటనేదీ మోడీకి బాగా తెలుసు. జాతులపరంగా వైవిధ్య భరితమైన, సున్నితమైన రాష్ట్రంలో విచ్ఛిన్నకర హిందూత్వ రాజకీయాలే దీనికి కారణం అనే విషయం నిరంకుశ నేతగా మోడీ తానెవరికీ చివరకు పార్లమెంట్‌కు సైతం జవాబుదారీ వహించాలని అనుకోవడం లేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాయి. చర్చ ద్వారా మణిపూర్‌లో పరిస్థితిని ప్రముఖంగా ప్రస్తావించడానికి, ఆచర్చకు స్పందించేలా మోడీ మెడలు వంచడానికి ఇదొక్కటే మార్గం.

(పీపుల్స్ డెమోక్రసీ సంపాదకీయం)

రూ.1 లక్షా 43వేల కోట్లిస్తాం...

డిస్కంలను అమ్మేయండి

- రాష్ట్రాలకు మరోసారి కేంద్రం ఆఫర్
- సంస్కరణల అమలు పేరుతో కార్పొరేట్లకు దోచిపెట్టే యత్నం





నవతెలంగాణ-హైదరాబాద్ బ్యూరో

దేశంలోని విద్యుత్ పంపిణీ సంస్థల్ని (డిస్కంలు) కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఉవ్విళ్లూరుతుంది. విద్యుత్ సవరణ బిల్లు-2022ను పార్లమెంటులో ప్రవేశపెట్టక ముందే, అది చట్టరూపం దాల్చకుండానే సంస్కరణల పేరుతో దానిలోని అంశాలను అమలు చేసేందుకు కసరత్తును ముమ్మరం చేసింది. దానిలో భాగంగా ఆర్థిక సహకారం పేరుతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను ముగ్గులోకి దించేందుకు శతథా ప్రయత్నిస్తోంది. తాజాగా విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తే ప్రోత్సాహకాలుగా ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక శాఖ వద్ద రూ.1,43,332 కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నాయంటూ రాష్ట్ర ప్రభుత్వాలకు వర్తమానం పంపారు. సంస్కరణల అమలును వ్యతిరేకిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలను మరింత ఊరించేందుకు ఇప్పటికే దేశంలోని 12 రాష్ట్రాలకు రూ.66,413 కోట్ల ప్రోత్సాహకాలు ఇచ్చామనీ తెలిపారు. సంస్కరణలు అమలు చేస్తే స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో ప్రస్తుతం ఉన్న 0.25 శాతం ప్రోత్సాహకాలను 0.5 శాతానికి పెంచేలా అర్హత కల్పిస్తామనీ పేర్కొన్నారు. రాష్ట్రాలపై కేంద్రం చూపుతున్న ఈ కరుణకు కారణం డిస్కంలను పూర్తిగా ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేయడమే. దానిలో భాగంగానే కేంద్ర ఆర్థిక శాఖ ద్వారా వర్తమానాలు పంపారు. గతంలో చెప్పినట్టే మోటార్లకు మీటర్లు పెట్టాలని పేర్కొన్నారు ప్రస్తుతం గ్యాస్ వినియోగదారులకు ఏ రూపంలో అయితే సబ్సిడీ సొమ్మును బ్యాంకు ఖాతాల్లో వేస్తున్నాయో అదే పద్ధతిని సబ్సిడీ పొందుతున్న విద్యుత్ వినియోగదారులకూ వర్తింప చేయాలని షరతు విధించారు. కేంద్రప్రభుత్వం డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) పేరుతో ఇప్పటికే గ్యాస్ వినియోగదారులకు సబ్సిడీ సొమ్మును వారి బ్యాంకు ఖాతాల్లో వేస్తున్న విషయం తెలిసిందే. క్రమేణా ఈ సబ్సిడీ మొత్తాన్ని తగ్గించేసి, ఇప్పుడు నామమాత్రంగా రూ.37 నుంచి రూ.45 మధ్య మాత్రమే ఖాతాల్లో జమచేస్తున్నారు. ఇదే తరహాలో ఇప్పుడు కరెంటు వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీలను

కుదించేయాలనే షరతును విధించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రీపెయిడ్ మీటర్లు పెట్టాలనీ, విద్యుత్ పంపిణీ సంస్థల సగటు విద్యుత్ సరఫరా, కొనుగోలు మధ్య వ్యత్యాసాన్ని తగ్గించేయాలని పేర్కొన్నారు. అక్కడితో ఆగకుండా డిస్కంల ఆధీనంలో ఉన్న కరెంటు స్తంభాలు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటి వాటన్నింటినీ ఫ్రాంచైజ్‌ల పేరుతో ప్రయివేటుకు ఇవ్వాలనే ప్రమాదకరమైన షరతును విధించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు ఈ సంస్కరణలు అమలు చేసేందుకు అంగీకరిస్తే, కేంద్ర ఆర్థిక శాఖ వద్ద ఉన్న రూ.1,43,332 కోట్ల ప్రోత్సాహక నిధుల్ని రాష్ట్రాల వారీగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఇవే అంశాలతో ఈ ఏడాది జూన్ 28న కేంద్ర ఆర్థికశాఖ రాష్ట్రాలకు లేఖలు రాసిన విషయం తెలిసిందే.

సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించండి

- మంత్రి కేటీఆర్‌కు వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైంస్కేల్ వర్తింపచేస్తూ వారి సర్వీసులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంత్రి కేటీఆర్‌ను బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి శ్రీలత నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. సమగ్ర శిక్ష, కేజీబీవీ, యూఆర్ఎస్‌లను విద్యాశాఖలో విలీనం చేసి కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు ఉద్యోగులందరికీ మినిమం టైం స్కేల్ అమలు చేయాలని తెలిపారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులివ్వాలని పేర్కొన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వివరించారు. నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలనీ, ఆరోగ్య కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో చేపట్టే ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో వారికి వెయిటేజీ కల్పించాలని కోరారు. మరణించిన, గాయపడిన కాంట్రాక్టు ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తెలిపారు.

అసెంబ్లీలో 5 ప్రయివేటు వర్సిటీల బిల్లు

- గవర్నర్‌కు మరోసారి సిఫారసు చేయనున్న ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ సమావేశాల్లో ఐదు ప్రయివేటు విశ్వవిద్యాలయాల బిల్లును మరోసారి ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ బిల్లును ఆమోదించాలని కోరుతూ మరోసారి గవర్నర్‌కు ప్రభుత్వం సిఫారసు చేయనుంది. శ్రీనిధి విశ్వవిద్యాలయం (ఘట్‌కేసర్), గురునానక్ విశ్వవిద్యాలయం (ఇబ్రహీంపట్నం), నిక్‌మర్ కన్‌స్ట్రక్షన్ విశ్వవిద్యాలయం (శామీర్‌పేట), ఎంఎన్ఆర్ విశ్వవిద్యాలయం (సంగారెడ్డి), కావేరి విశ్వవిద్యాలయం (గౌరారం)లో ప్రయివేటు విశ్వవిద్యాలయాలను నెలకొల్పుతూ గతేడాది సెప్టెంబర్ 13న ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. అయితే గవర్నర్ ఆ బిల్లును ఆమోదించకుండా ఇటీవల వెనక్కి తిప్పిపంపారు. గతనెల 31న నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో ఐదు ప్రయివేటు వర్సిటీల బిల్లును మళ్లీ అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ ఆమోదానికి పంపించాలని నిర్ణయించింది. అయితే రాజ్యాంగం ప్రకారం ఒకసారి వెనక్కి పంపిన బిల్లును రెండోసారి గవర్నర్ వాటిని తప్పనిసరిగా ఆమోదించాల్సి ఉంటుంది. వెనక్కి పంపే అవకాశం లేదు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆ బిల్లును ఆమోదించి పంపిస్తే తప్పకుండా గవర్నర్ ఆమోదిస్తారని భావిస్తున్నది. రాష్ట్రంలో 2021-22 విద్యాసంవత్సరంలో మహీంద్రా, మల్లారెడ్డి, వాక్సన్, అనురాగ్, ఎస్ఆర్ విద్యాసంస్థలు ప్రయివేటు విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

ఈసెట్ వెబ్‌ఆప్షన్ల నమోదుకు రేపే ఆఖరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ద్వితీయ సంవత్సరంలో (లాటరల్ ఎంట్రీ) ప్రవేశాలకు నిర్వహించిన ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఈసెట్) కౌన్సెలింగ్ ప్రక్రియలో ధ్రువపత్రాల పరిశీలన ముగిసింది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఈసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు 12,876 మంది అభ్యర్థులు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యారని తెలిపారు.

శుక్రవారం వరకు వెబ్‌ఆప్షన్లు నమోదు చేసేందుకు అవకాశముంటుందని పేర్కొన్నారు. ఈ నెల 8 నాటికి తొలివిడత సీట్లు కేటాయిస్తామని వివరించారు. ఇప్పటి వరకు 5,113 మంది అభ్యర్థులు వెబ్ ఆప్షన్లను నమోదు చేశారని తెలిపారు. పూర్తి వివరాలకు https://tsecet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ శ్రీమతి కోనాపురం సంగీత, భర్త కె.బసవరాజ్, నివాసం ఇ.నెం.8-4-369/259, బంజారానగర్, బోరబండ, హైదరాబాద్-18 అనువారు శ్రీమతి బెనెడిక్టా, భర్త ఎడ్వర్డ్, నివాసం: ఇ.నెం.548/ఎఫ్, సైట్-2, ఎస్.ఆర్.ఆర్.పురం కాలనీ, బోరబండ, హైదరా బాద్-18 వారితో ఎస్.ఆర్.ఆర్.పురం కాలనీ, సైట్-2, బోరబండ, హైదరాబాద్-18 వద్దగల సరిహద్దులు: ఉత్తరం: పొరుగవారి ఇల్లు, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: 10'రోడ్డు, పడమర: పొరుగువారి ఇల్లు కలిగిన 110చ.గ.ల విస్తీర్ణపు సర్వే నెం.127లోని మునిసిపల్ నెం.8-4-369/545/హెచ్ కలిగిన ఇంటి ఆస్తికి సంబంధించి విక్రయ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు, పేర్కొన్న ఆస్తిని కొనుగోలు చేయడానికి మరియు అమ్మకం పరిగణించుటకు బయానాను చెల్లించారు.. పార్టీల మధ్య పేర్కొన్న ఆస్తి లేదా లావాదేవీకి సంబంధించి ఎవరికైనా (లు) అభ్యంతరం లేదా క్లెయిమ్ ఉంటే, అతను/ఆమె/వారు ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి ఏడు (7) రోజులలోపు మద్దతు పత్రాలతో సహా క్రింది సంతకందారు వారిని సంప్రదించ వచ్చు, ఆ తర్వాత ఎటువంటి అభ్యంతరాలు (లు) స్వీకరించబడవు మరియు నా క్లయింట్ లావాదేవీని పూర్తి చేయడానికి మరియు ఆమె పేరు మీద సేల్ డీడ్ నమోదు చేయడానికి కొనసాగుతారు.

ముస్తఫా అలీ
అడ్వకేట్
ఫోన్: 9110500619, 9247877198

ఎర్రగడ్డలోని బీఆర్‌కేఆర్ వైద్య విద్యార్థుల నిరసన



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

తొమ్మిదేండ్ల నుంచి స్టైఫండ్ పెంచకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంపై నాలుగు రోజులుగా ఎర్రగడ్డలోని బీఆర్‌కేఆర్ ఆయుర్వేద వైద్య, పీజీ విద్యార్థులు, హౌజ్ సర్జన్లు నిరసన తెలుపుతున్నారు. బుధవారం విధులు బహిష్కరించి ఆస్పత్రి ప్రధాన కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. పీజీ విద్యార్థులకు 2014 నుంచి స్టైఫండ్ పెంచడం లేదని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం తమకు సానుకూలంగా తీర్పు వెలువరించిందన్నారు. దీనిపై ఆరోగ్యశాఖ మంత్రి, కమిషనర్‌కు ఆయుష్ వైద్య విద్యార్థులు పలుమార్లు వినతిపత్రాన్ని సమర్పించినా స్పందించకపోవడంతో ఆందోళనకు దిగామని చెప్పారు. కళాశాల యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేశారు. శాంతియుతంగా నిరసన చేపట్టినట్టు విద్యార్థులు తెలిపారు. వెంటనే ప్రభుత్వం తమ డిమాండ్‌లను పరిష్కరించాలని, లేని యెడల నిరసన కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీజీ విద్యార్థులు డా.టి.శ్రీనివాస్, డా.తుమ్మ శ్రీనివాస్, డా.జగన్‌లాల్, డా.శ్రీహర్ష, డా.సెలాన రాంబాబు, డా.సందీప్ అలేటి, డా.సంధ్య డా. శ్రావణి, డా.సహన తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశాల మేరకైనా....
ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మెన్‌ను నియమించాలి

- కేవీపీఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైకోర్టు ఆదేశాల మేరకైనా.... ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మెన్‌ను నియమించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్ వెస్లీ, టి.స్కైలాబ్ బాబు ఒక ప్రకటన విడుదల చేశారు. సెప్టెంబర్ 15లోగా కమిషన్‌కు చైర్మెన్‌ను, సభ్యులను నియమించాలంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

గత మూడేండ్లుగా దళితులు, గిరిజనుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష పాటించిందనేందుకు హైకోర్టు తీర్పే నిదర్శనమని తెలిపారు. తల లేని మొండంలాగా పడి ఉన్న ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఇప్పటికైనా చైర్మెన్, సభ్యులను నియామించాలని వారు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 15లోగా నియమించాలనీ, లేదంటే దశల వారీగా ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు.

లే అవుట్ వేసిన భూములకు రైతుబంధు

- ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సాగు భూములను ఇండ్ల స్థలాలుగా మార్చేసి ఏకంగా 17 ఏండ్లయ్యిందని, ఆ స్థలాల్లో నిర్మాణాలు కూడా ఉన్నాయనీ, అయినా స్థలాలుగా మార్చేందుకు ముందు ఉన్నా సాగు భూమి ఇప్పటికీ అదే స్థితిలో ఉన్నట్టుగా ప్రభుత్వం రైతుబంధు కింద డబ్బులు ఇస్తోందంటూ హైకోర్టులో కీలకమైన పిటీషన్ దాఖలైంది. దీన్ని జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి విచారించి ప్రతివాదులతోపాటు రైతు బంధు డబ్బు అందుకునే నాటి భూయజమానికి నోటీసులిచ్చారు. 17 ఏండ్ల క్రితం అమ్మేసిన గత భూయజమానికి రైతు బంధు పథకం డబ్బు చెల్లించడంపై కౌంటర్ దాఖలు చేయాలని రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి, సీసీఎల్ఏ కమిషనర్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు, మునిపల్లి, మారపల్లి మండలాల తహసీల్దార్లకు, భూమి పూర్వపు యజమాని అద్దంకి స్వామి నాయుడులకు నోటీసులు జారీ చేశారు.

రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల సరిహద్దుల్లోని ఇబ్రహీంపూర్, బిల్కల్ గ్రామాల పరిధిలోని 65 ఎకరాల భూమిని ఇండ్ల స్థలాలుగా మార్పు చేశారు. వాటిని కొన్న వాళ్లు అపెక్స్ రిసార్ట్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ పేరిట రిజిస్టర్ చేశారు. అయితే ఇప్పటికీ అక్కడ సాగు భూమి ఉన్నట్టుగా నాటి భూయజమానికి రైతుబంధు డబ్బులు చెల్లింపులపై అభ్యంతరం లేవనెత్తినా ఫలితం లేకపోవడంతో అసోసియేషన్ హైకోర్టులో రిట్ వేసింది. విచారణను ఈ నెల 14కి వాయిదా వేసింది.

ఆ స్థలంలో నిర్మాణాలపై ఇతరులకు హక్కు కల్పించొద్దు

- హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డెక్కన్ క్రానికల్ దినపత్రికకు 2009లో రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎకరంన్నర భూమిలో చేస్తున్న నిర్మాణాల్లో ఇతరులకు హక్కులు కల్పించరాదని హైకోర్టు ప్రతివాదులను ఆదేశించింది. న్యూస్ పేపర్ కోసం ఇచ్చిన స్థలంలో విల్లాలు, ప్లాట్ల నిర్మాణాల రూపంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ టి.వినోద్‌కుమార్‌ల డివిజన్ బెంచ్ విచారించింది. ప్రభుత్వంతోపాటు డీసీహెచ్ఎల్, టీఎస్ఆర్ కనస్ట్రక్షన్స్ కంపెనీలకు నోటీసులు ఇచ్చింది.

ఉన్నత విద్యలో పెరిగిన మహిళల భాగస్వామ్యం

మంత్రి సబితా ఇంద్రారెడ్డి

- మహిళా విశ్వవిద్యాలయం లోగో ఆవిష్కరణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉన్నత విద్యలో మహిళలు ముందంజలో ఉండేందుకు వీలుగా తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశామని విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆ విశ్వవిద్యాలయం ఏర్పాటుతో రాష్ట్ర విద్యార్థుల కల సాకారమయ్యిందనీ, ఉన్నత విద్యలో మహిళల భాగస్వామ్యం మరింతగా పెరిగిందని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆమె 'తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం' లోగో'ను విడుదల చేశారు. 'లోగో'ను రూపొందించిన అధికారులను మంత్రి అభినందించారు. అంతర్జాతీయ ప్రమాణాలకనుగుణంగా నూతన కోర్సులను ప్రవేశపెట్టాలనీ, వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా సిలబస్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

బోధనా సౌకర్యాలు, విద్యార్థినులకు కావాల్సిన వసతులు, మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డి రవీందర్ యాదవ్, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వైస్ చాన్సలర్ విజ్జులత తదితరులు పాల్గొన్నారు.

వెబ్ 3 ఆవిష్కరణ లక్ష్యంగా టీ హబ్‌తో బ్రాడ్ రిడ్జ్ ఒప్పందం

సంతోషంగా ఉంది : మహంకాళి శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వెబ్ 3 సాంకేతికత, ఆవిష్కరణలే లక్ష్యంగా టీ-హబ్‌తో బ్రాడ్ రిడ్జ్ ఒప్పందం చేసుకుంది. దేశంలోనే ప్రముఖ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ సెంటర్, గ్లోబల్ ఫిన్‌టెక్ లీడర్ అయిన బ్రాడ్‌రిడ్జ్ ఒప్పందం ద్వారా తమ సహకారాన్ని ప్రకటించింది. దీంతో వ్యూహాత్మక భాగస్వామ్యం, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, విద్యాసంస్థలు, విస్తృత వెబ్ 3 కమ్యూనిటీ మధ్య సహకారాలు, భాగస్వామ్యాలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఇరు సంస్థలు వెల్లడించాయి. వికేంద్రీకృత వెబ్ ల్యాండ్‌స్కేప్‌లో ఆవిష్కరణ, వృద్ధిని ముందుకుతీసుకుపోవడంతో ఉమ్మడి ప్రయత్నాలే కీలకం కానున్నాయి. వెబ్ 3 టెక్నాలజీలతో కార్పొరేట్‌ల నైపుణ్యం, అనుభవం, వనరులను ఉపయోగించుకునేలా స్టార్టప్‌లను శక్తివంతం చేస్తుంది. ఈ సందర్భంగా టీ-హబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, 'ప్రఖ్యాత గ్లోబల్ పవర్‌హౌస్ అయిన బ్రాడ్ రిడ్జ్‌తో చేతులు కలపడం మాకు గౌరవంగా ఉంది. ఈ రెండు సంస్థలు కలిసి వెబ్ 3 సాంకేతికత అపరిమితమైన సామర్థ్యాన్ని ఆసక్తిగా స్వీకరిస్తాం. మా స్టార్టప్‌లకు వారి ఆలోచనలను అపూర్వమైన ఎత్తులకు పెంచడానికి వినూత్న సాధనాలతో సాధికారత కల్పిస్తాం' అని అన్నారు.

బ్రాడ్‌రిడ్జ్ చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ జర్మన్ సోటో సాంచెజ్ 'వెబ్ 3 స్టార్టప్‌లకు మద్దతు ఇచ్చే బలమైన యాక్సిలరేషన్ ప్రోగ్రామ్‌లను రూపొందించడంలో నిరూపితమైన ట్రాక్ రికార్డ్ ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ టీ-హబ్‌తో సహకరించడానికి మేము సంతోషిస్తున్నాం. వినూత్న స్టార్టప్‌లతో కలిసి పనిచేయడానికి, పర్యావరణ వ్యవస్థ వృద్ధికి సహాయపడటానికి ఇది మాకు గొప్ప అవకాశం. ఈ సహకారం ఆవిష్కరణలో ముందంజలో ఉండటానికి, మా కస్టమర్‌లకు సాధ్యమైనంత ఉత్తమమైన పరిష్కారాలను అందించడంలో మాకు సహాయపడుతుందని నమ్ముతున్నాం. వెబ్ 3 ప్రాముఖ్యతను, పరిశ్రమలను మార్చడానికి, వ్యాపారాలకు కొత్త అవకాశాలను సృష్టించే సామర్థ్యాన్ని మేము గుర్తించాం' అని అన్నారు.

3 గంటలు అదనంగా గ్రూప్-2 పాఠ్యాంశాలు ప్రసారం

- పరీక్షలపై అభ్యర్థులకు ప్రత్యేక అవగాహన : టీశాట్ సీఈవో శైలేష్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-2 పోటీ పరీక్షల కోసం గురువారం నుంచి మరో మూడు గంటలపాటు అదనంగా పాఠ్యాంశాలను ప్రసారం చేయనున్నట్టు టీశాట్ సీఈవో రాంపురం శైలేష్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతనెల రోజులుగా ప్రతి రోజూ రెండు గంటలపాటు ప్రసారాలు అందించామని పేర్కొన్నారు. గురువారం నుంచి ఉదయం ఐదు నుంచి పది గంటల (అదనంగా మూడు గంటలు) వరకు ఛానళ్ల ప్రసారాలు కొనసాగిస్తాయని వివరించారు. నిపుణ ఛానల్‌లో సాయంత్రం ఐదు నుంచి రాత్రి పది గంటల వరకు ఇంగ్లీష్, జాగ్రఫీ, తెలంగాణ ఉద్యమం, చరిత్ర, ఎకానమి సబ్జెక్టులపై ప్రసారాలుంటా యని తెలిపారు. మరుసటి శుక్రవారం విద్య ఛానల్‌లో తెల్లవారు జామున ఐదు నుంచి పది గంటల వరకు పున:ప్రసారాలుంటాయని పేర్కొన్నారు. గ్రూప్-2 పరీక్షలు ఈనెల 29, 30 తేదీల్లో నిర్వహిస్తున్నట్టు టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన నేపథ్యంలో అభ్యర్థులకు మరిన్ని పాఠ్యాంశాలను అందించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గతనెల మొదటి వారం నుంచి రెండు గంటలు ప్రసారాలు అందించిన టీశాట్ నెట్వర్క్ ప్రస్తుతం అందించే మరో మూడు గంటలు అదనం కానున్నాయని వివరించారు. పరీక్షల సందర్భంగా అభ్యర్థులకు సబ్జెక్ట్‌లపై ప్రత్యేక అవగాహన ప్రసార కార్యక్రమాలుంటాయని తెలిపారు.

అమెరికాకు ఫిచ్ భారీ షాక్

- అనుహ్యంగా పరపతికి కోత
- ఒత్తిడిలో ప్రపంచ మార్కెట్లు

న్యూఢిల్లీ : ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ అమెరికాకు ఊహించని షాక్ ఇచ్చింది. ఆ దేశం పరపతికి అనుహ్యంగా కోత పెట్టింది. 'ఎఎఎ'గా ఉన్న అమెరికా సార్వభౌమ రేటింగ్‌ను ఎఎ ప్లస్‌కు తగ్గించింది. పరపతికి కోత పెట్టడంతో పాటుగా రానున్న మూడేళ్లలో అమెరికా ఆర్థిక వ్యవస్థ మరింత క్షీణించొచ్చని హెచ్చరించింది. యుఎస్‌పై పెరుగుతున్న రుణ భారమే ఇందుకు ప్రధాన కారణమని విశ్లేషించింది. ఫిచ్ ప్రకటన వైట్‌హౌజ్‌ను, ఇన్వెస్టర్లను తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ ప్రభావం భారత్‌పైనా పడొచ్చనే ఇన్వెస్టర్ల ఆందోళనతో ప్రపంచ మార్కెట్లు సహా సెన్సెక్స్, నిఫ్టీలు కుప్పకూలాయి. భారత మార్కెట్ల పతనంతో ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.3.5 లక్షల కోట్లు ఆవిరయ్యింది. అమెరికా మార్కెట్లు నష్టాలతో ప్రారంభమయ్యాయి. డోజోన్స్ 155 పాయింట్లు లేదా 0.4 శాతం, ఎస్అండ్‌పి 500 సూచీ 0.8 శాతం చొప్పున నష్టాలతో మొదలయ్యాయి. వచ్చే మూడేళ్లలో అమెరికా బిల్లుల చెల్లింపుల్లో సామర్థ్యం తగ్గొచ్చని ఫిచ్ పేర్కొంది. ఇటీవలే స్టాండర్డ్ అండ్ పూర్ (ఎస్అండ్‌పి) ఏజెన్సీ అమెరికా పరపతిని ఎఎఎకు తగ్గించింది. ఫిచ్ రేటింగ్‌ను యుఎస్ ట్రెజరీ సెక్రటరీ జానెట్ యెల్లెన్ తప్పుబట్టారు.

40 నుంచి 50 మంది వరకూ మార్చాలి..

- లేదంటే ఇబ్బందులు తప్పవు..
- సీఎంకు ఇంటిలిజెన్స్ వర్గాల రిపోర్టు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రాతినిధ్యం వహిస్తున్న 40 నుంచి 50 శాసనసభా నియోజకవర్గాల్లో ప్రస్తుతమున్న సిట్టింగులను మార్చాల్సిందేనంటూ ఇంటిలిజెన్స్ వర్గాలు సీఎం కేసీఆర్‌కు రిపోర్టునందించాయి. వారిని మార్చకపోతే ఇబ్బందులు తప్పవని అందులో పేర్కొన్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం... వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థుల బలాబలాలు, గెలుపోటములు తదితరాంశాలపై కేసీఆర్ ఇప్పటికే రెండు సార్లు సర్వేలు నిర్వహించారు.

వీటితోపాటు ఇంటిలిజెన్స్ వర్గాలు సైతం ఆయనకు ఇదే అంశంపై ఇటీవల నివేదికను అందించాయి. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పథకాలకు ప్రజల్లో మంచి ఆదరణ ఉందని ఆ రిపోర్టు స్పష్టం చేసింది. కేసీఆర్ పాలనపై కూడా అత్యధిక మంది విశ్వాసాన్ని, నమ్మకాన్ని కలిగున్నారనే విషయాన్ని అది తెలిపింది. అయితే క్షేత్రస్థాయి, నియోజకవర్గ స్థాయిల్లో పలువురు ఎమ్మెల్యేల వ్యవహారశైలి, ప్రజలను పట్టించుకోకపోవటం, అవినీతి, అక్రమాలు, దందాలకు పాల్పడటం ఇబ్బందికరంగా మారుతోందని ఆ నివేదిక తేల్చి చెప్పింది. ఈ క్రమంలో ప్రభుత్వం పట్ల సానుకూలత ఉన్నా.. ఎమ్మెల్యేల పట్ల వ్యతిరేకత ఉందని పేర్కొంటూ సంబంధిత జాబితాను ఆయా వర్గాలు గులాబీ బాస్ చేతికి అందించాయి. అందువల్ల ఆయా నియోజకవర్గాల్లో పాత వారిని మార్చేసి.. కొత్త వారికి టిక్కెట్లు ఇస్తేనే లాభం జరుగుతుందని రిపోర్టు స్పష్టం చేసినట్టు తెలిసింది. ఇదే విషయాన్ని పార్టీలోని సీనియర్లు, కేసీఆర్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే నేతలు కూడా ఆయన దృష్టికి తీసుకుపోయినట్టు సమాచారం. ఈనెల 18న అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారనే వార్తల నేపథ్యంలో సీఎం పాత వారిని మార్చి కొత్త వారికి టిక్కెట్లు ఇస్తారా..? లేక తన ఛరిష్మాతోనే గెలవొచ్చనే ధీమాతో సిట్టింగులకే టిక్కెట్లు ఇస్తారా..? అనేది వేచి చూడాలి. మరోవైపు ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో కమ్యూనిస్టులతో కలిసి వెళ్తేనే ప్రయోజనకరంగా ఉంటుందంటూ నిఘా వర్గాలు పేర్కొనట్టు సమాచారం.

ఫామ్ యుఆర్‌సి-2

చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి ఇస్తున్న ప్రకటన
(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (బి) మరియు కంపెనీస్ (అథారైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క ఉప-సెక్షన్ (2)ను అనుసరించి కంపెనీల చట్టం, 2013 యొక్క చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద వాటాల ద్వారా పరిమితమైన **క్రెడిట్‌యంత్ర టెక్నాలజీస్ ఎల్ఎల్‌పి (ఎల్ఎల్‌పిఐఎన్: ఎజిఎ-5834)** వారు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారికి దరఖాస్తు చేశారు.

2) కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి:
సాఫ్ట్‌వేర్ డిజైనింగ్, అభివృద్ధి, కస్టమైజేషన్, పాటించడం, మెయింటెనెన్స్,టెస్టింగ్ మరియు బెంచ్ తయారీలు, డిజైనింగ్, డెవలప్‌మెంట్ మరియు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ మరియు సొల్యూషన్స్‌కు అనుగుణంగా నిర్వహించడం మరియు అభివృద్ధి చేయడం, ఎగుమతి, దిగుమతి, కొనుగోలు, విక్రయం, పంపిణీ, అలిఖ్యం (డాటా కేంద్రాలు లేదా వెబ్ ద్వారా) లేదా ఇతర వ్యవహారాలను సొంతంగా నిర్వహించడం మరియు థర్డ్ పార్టీ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ప్యాకేజీలు, ప్రోగ్రామ్స్ మరియు సొల్యూషన్స్, మరియు ఇంటర్‌నెట్ ఏర్పాటు చేయడం/వెబ్ ఆధారిత అప్లికేషన్స్, సర్వీసులు మరియు సొల్యూషన్స్ తదితరమైనవి వాణిజ్య నిర్వహణలో భాగంగా నిర్వహించడం.

3) ప్రతిపాదిత డ్రాఫ్ట్ మెమోరాండమ్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌ను కంపెనీ యొక్క కార్యాలయ చిరునామాలో తనిఖీ చేసుకోవచ్చును. చిరునామా: **సర్వే నెం.102/పి, కోకాపేట్, రాజేంద్రనగర్, హైదరాబాద్-500075, తెలంగాణ, ఇండియా.**

4) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఈ దరఖాస్తుకు సంబంధించి అభ్యంతరాలున్న ఎవరైనా వ్యక్తి రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్ఐ పోస్ట్, తట్టిఅన్నారం, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్-500068, ఇండియా చిరునామాకు ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుంచి ఇరవై ఒకటి (21) రోజుల్లోపు లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరాలను తెలియజేయవచ్చును. దీనితో పాటు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంలో ఒక కాపీని అందజేయాలి.

దరఖాస్తుదారుల యొక్క పేరు/పేర్లు
1) విక్రమ్ కల్వకుంట్ల
2) నిర్మల గౌతమి నాగపరపు
తేది: 03 ఆగస్టు, 2023

Tyche Industries Limited
Registered Office: C-21/A, Road No.9, Film Nagar
Jubilee Hills, Hyderabad 500 096
Ph. No. 040-23541688, Email: cs@tycheindustries.net

ప్రకటన
(కంపెనీ యొక్క వాటాదారుల యొక్క శ్రద్ధ వహించడం కోసం)
కంపెనీ యొక్క వాటాలను ఐఇపిఎఫ్ అథారిటీ యొక్క డీమాట్ అకౌంట్‌కు బదలాయించడం

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ అండ్ రీఫండ్) రూల్స్, 2016లోని నిబంధనలకు సమ్మతిగా మరియు కంపెనీస్ యాక్ట్,2013లోని సెక్షన్ 124(6)లోని నిబంధనల ప్రకారం 7,సెప్టెంబర్,2016 నుంచి అమల్లోకి వచ్చింది. కంపెనీ వారు అన్ని రకాల వాటాలను అనగా ఏడేండ్ల కాలపరిమితి కోసం (2015-16 నుంచి 2021-22 వరకు) డివిడెండ్ల చెల్లింపు జరగనటువంటి లేదా క్లెయిమ్ చేసుకోనటువంటివి ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్(ఐఇపిఎఫ్) ఖాతాకు కంపెనీ వారు కచ్చితంగా మార్పు చేయాల్సి ఉంటుంది.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా రూల్స్‌లోని నిబంధనలకు అనుగుణంగా, సంబంధిత వాటాదారులకు వారి యొక్క కంపెనీ వద్ద నమోదు చేయబడిన లేటెస్ట్ చిరునామాకు అనుగుణంగా వ్యక్తిగతంగా నోటీసు పంపడం జరిగింది, దీనిలోని వివరాల ప్రకారం వాటాల యొక్క వివరాలను అనగా ఐఇపిఎఫ్ ఖాతాకు బదిలీ చేయాల్సిన అకౌంట్ వివరాలు మరియు ఈ ఆర్థిక సంవత్సరంలో ఎవరైతే వాటాదారుల యొక్క వాటాలను ఐఇపిఎఫ్ ఖాతాలకు బదిలీ చేయాల్సి ఉన్నదో వారి యొక్క పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.tycheindustries.net వద్ద అందుబాటులో ఉంటుంది.

సంబంధిత వాటాదారులకు అభ్యర్థించునది ఏమనగా చెల్లింపు జరగని/క్లెయిమ్ చేసుకోనటువంటి డివిడెండ్ మొత్తాన్ని క్లెయిమ్ చేసుకోవాలంటే వారంతా బ్యాంక్ యొక్క పూర్తి వివరాలను వ్యక్తిగతంగా సమర్పించాల్సి ఉంటుంది, ఒకవేళ విఫలమైనట్లయితే వాటాలు ఐఇపిఎఫ్ ఖాతాకు బదిలీ చేయబడును.

ఒకవేళ సంబంధిత వాటాదారులు వాటాలు ఐఇపిఎఫ్ సస్పెన్స్ అకౌంట్‌కు బదిలీ జరిగిన తర్వాత వాటాలను క్లెయిమ్ చేసుకోవాలని భావించినట్లయితే, ఐఇపిఎఫ్ అథారిటీకి వారంతా ప్రత్యేక దరఖాస్తును ఐఇపిఎఫ్-5 రూపంలో సమర్పించాల్సి ఉంటుంది, దీనికి సంబంధించిన నిబంధనలు మరియు రూల్స్ కోసం దయచేసి www.iepf.gov.in వెబ్‌సైట్ వద్ద సందర్శించవచ్చును.

ఒకవేళ ఏమైనా సమాచారం పొందాలని భావించినట్లయితే/క్లారిఫికేషన్ కోసం, దయచేసి cs@tycheindustries.net వెబ్‌సైట్ వద్ద సందర్శించాలి లేదా 040-23541688.నెంబర్‌పై ఫోన్‌పై సంప్రదించాలి.

For Tyche Industries Limited
సం/-
జి.గణేష్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది:24-07-2023

'పార్కులను శుభ్రంగా ఉంచాలి'



నవతెలంగాణ-వనస్థలిపురం

పార్కులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీలోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ పార్కును బుధవారం ఏఈ జీవన్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కులో వాకింగ్‌కు కాలనీవాసులు, చిన్న పిల్లలు వస్తున్నారన్నారు. ఎప్పటికప్పుడు పార్కును శుభ్రపరుచుకోవాలని, మొక్కలకు నీళ్ల పోయాలని సూచించారు.

ఘనంగా మేయర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం కార్పొరేషన్ పరిధిలో ఉన్న మల్లాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మేయర్‌ను పూలమాలలు, శాలువాలు, గజమాలలతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ



నవతెలంగాణ - ధూల్ పేట్ / సంతోష్ నగర్

రవీంద్రా నాయక్ నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చాంద్రాయణ గుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. ఈ మేరకు బుధవారం చాంద్రాయణ గుట్ట పర్యటనలో భాగంగా వచ్చిన ఎమ్మెల్యేను రవీంద్రా నాయక్ నగర్ కాలనీ బంజారా వెల్ఫేర్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత కాలనీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కాలనీ ప్రెసిడెంట్, సెక్రటరీలు కృష్ణా నాయక్, శంకర్ నాయక్‌లు మాట్లాడారు. కాలనీలో ఉన్న సమస్యలను, జేఎస్ఎన్ యూఆర్ఎం ఇండ్లను మరమ్మతు చేయించాలన్నారు. రవీంద్ర నాయక్ నగర్ కాలనీలో పర్యటించాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బంజారా వెల్ఫేర్ కమిటీ సభ్యులు శ్రీను, సంతోష్, గోపాల్, జావాహర్ లాల్, నగేష్ చందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

'కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్



కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని సర్పంచ్ పోచంపల్లి సుధాకర్ రెడ్డి కోరారు. సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో 28 రోజులుగా సమ్మె చేస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగా బుధవారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం, మజీద్ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోచంపల్లి సుధాకర్ రెడ్డి ఆ సమ్మెకు మద్దతు తెలుపుతూ మాట్లాడారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు నరసింహ, ప్రభాకర్, శివకుమార్, భీమనపల్లి కనకయ్య, కార్మికులు అంజయ్య, మల్లయ్య, వెంకటమ్మ, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

'సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం'



నవతెలంగాణ- బడంగ్ పేట్

సీఎం సహాయ నిధి పేదలకు ఓ వరం అని కార్పొరేటర్ శివకుమార్, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మల నరేందర్ గౌడ్‌లు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న లబ్ధిదారులకు బుధవారం సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడి పల్లి గ్రామానికి చెందిన హరికిషన్‌కు రూ.60వేలు,పెరుమోని శ్రీకృష్ణకు రూ.22 వేలు, నల్లపోతుల నవీన్‌కు రూ. 25వేలు, ఈరంకి సందీప్ గౌడ్‌కు రూ. 25వేలు, డాక్టర్ శ్రీనివాస్ వాళ్ళ అమ్మ లక్ష్మీ దేవమ్మకు రూ.32వేలా 500 విలువ గల చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని కొనియాడారు. అర్హులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాజీ టెంపుల్ చైర్మన్ కోట్ల వెంకటేష్, 11వ డివిజన్ ప్రెసిడెంట్ అదిల్ల ఉదయ్, అఖిల్, శ్రీ బాలాజీ టెంపుల్ డైరెక్టర్ పెండ్యాల కృష్ణ, బీఆర్ఎస్ యువ నాయకులు లిక్కి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అదిల్ల యాదగిరి, గొండ్యాల శ్యామ్ ముదిరాజ్, కోట్ల శివశంకర్, బంటు శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

'దళితులకు భూమి దక్కేవరకూ పోరాటం ఆగదు'



నవతెలంగాణ - బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న దావుత్ ఖాన్ గూడలోని దళితుల భూమి దళితులకు దక్కేవరకూ బీజేపీ పోరాటం ఆగదని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డిలు అన్నారు. నాదర్ గుల్ గ్రామంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బడంగ్‌పేట్ లోని 9 దళిత కుటుంబాలు ఆ భూమిని ఎంతో కాలంగా సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఆ భూమిని గతంలో ఆనాటి హోంమంత్రిగా ఉన్న.. నేటి విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి 5ఎకరాల భూమిని ప్లాట్ల కోసం ఇవ్వటం జరిగిందని తెలిపారు. అనాడు ఓ దళిత నాయకుడే 60గజాల చొప్పున 310 ప్లాట్లను లే అవుట్ చేసి.. అందులో 150 ప్లాట్లను మాత్రమే పంపిణీ చేసినట్లు ఆరోపించారు. మిగతా ప్లాట్లను అక్రమంగా తమ కుటుంబ సభ్యుల పేర్లతో అమ్ముకొని దళితులకు న్యాయం చేశాడని ఆరోపించారు. ఈ విషయంలో దళితులు కోర్టును ఆశ్రయించగా..కోర్టు దళితులకు న్యాయం చేయాలని కలెక్టర్, ఆర్‌డీవో, తహసీల్దార్‌లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జీ.ఇంద్రసేన, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, చిత్రం శ్రీను, బీజేవైఎం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆర్.రామకృష్ణ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా పలువురు తహశీల్దార్ల బదిలీలు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు చెందిన పలువురు తహశీల్దార్లను రిలీవింగ్, ఇతర జిల్లాల నుంచి వచ్చిన అధికారుల నుంచి రిపోర్టులు స్వీకరించి వారికి ఆయా మండలాల్లో పోస్టింగ్ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ జారీ చేశారు.



ఇద్దరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రిలీవ్

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పని చేస్తున్న తహశీల్దార్లను పరిపాలనా ప్రాతిపదికన బదిలీ చేస్తూ కలెక్టర్ అమోయ్ కుమార్ రిలీవింగ్ ఉత్తర్వులను జారీ చేశారు. జిల్లా కలెక్టర్ రిలీవ్ చేసిన అధికారులు, తహశీల్దార్ల వివరాలు ఇలా ఉన్నాయి. పదోన్నతిపై డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్న ఎన్.వి.లక్ష్మిని భద్రాచలం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్న పి.పద్మప్రియను నిర్మల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతిపై బదిలీ అయ్యారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా నుంచి బదిలీ అయిన తహశీల్దార్లను రిలీవ్ పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

జిల్లాకు బదిలీపై వచ్చిన తహశీల్దార్లు..

ఆయా జిల్లాల నుంచి వచ్చిన తహశీల్దార్లు జిల్లాకు బదిలీపై రాగా.. వారికి పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. వారిలో హైదరాబాద్ జిల్లాలో తహశీల్దార్‌గా ఉన్న బి.శైలజను మేడ్చల్, హైదరాబాద్ తహశీల్దార్ ఎస్.ఎమ్.హసీనాను మేడిపల్లికి, జనగామ్ తహశీల్దార్ ఎల్.పూల్సింగ్‌ను బాచుపల్లికి, నల్గొండ జిల్లాలోని తహశీల్దార్ సైదులును కుత్బుల్లాపూర్, నల్గొండ జిల్లా తహశీల్దార్ ఎం.కష్టారెడ్డిని ఉప్పల్‌కు, రంగారెడ్డి జిల్లా తహశీల్దార్ టి.సుచరితను దుండిగల్ గండిమైసమ్మ మండలానికి, రంగారెడ్డి జిల్లా తహశీల్దార్ ఎల్.రామ్మోహన్‌ను జిల్లా కలెక్టరేట్ ఏవోగా, రంగారెడ్డి జిల్లాకు చెందిన వై.ఎస్.శ్రీనివాస్‌ను బాలానగర్‌కు, రంగారెడ్డి జిల్లాకు చెందిన యు.అశోక్ కుమార్‌ను కీసరకు, వికారాబాద్ జిల్లాకు చెందిన సుధా లింగాలను అల్వాల్‌కు, సంగారెడ్డి జిల్లాకు చెందిన జె.స్వామిని కూకట్‌పల్లికి, సంగారెడ్డి జిల్లాకు చెందిన ఎం.సుజాతను కాప్రాకు, మేడ్చల్ జిల్లాకు చెందిన జి.కష్ణను ఘట్‌కేసర్‌కు, మేడ్చల్ జిల్లాకు చెందిన ఎల్.వెంకటేశ్వరరావును కీసర డీఏవోగా బదిలీ చేస్తూ పోస్టింగ్ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ జారీ చేశారు.

జిల్లా నుంచి ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్ళిన తహశీల్దార్లు..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో తహశీల్దార్లుగా విధులు నిర్వహిస్తున్న ఎం.మహిపాల్‌రెడ్డిని జనగామ్ జిల్లాకుకు, పి.సంజీవరావును సంగారెడ్డి జిల్లాకు, ఎం.ఎస్తేర్ అనితను సంగారెడ్డి జిల్లాకు, కె.నాగమణిని సంగారెడ్డి జిల్లాకు, వై. గౌరీవత్సలను సంగారెడ్డి జిల్లాకు, ఎస్.ఆర్.సరితను సంగారెడ్డి జిల్లాకు బదిలీ చేశారు. ఎం.సురేందర్‌ను రంగారెడ్డి జిల్లాకు, ఆర్.గోవర్ధన్‌ను రంగారెడ్డి జిల్లాకు, కె.గౌతమ్ కుమార్‌ను రంగారెడ్డి జిల్లాకు, డి.అహల్యను హైదరాబాద్ జిల్లాకు బదిలీ చేశారు. ఈ మేరకు బదిలీ అయిన తహశీల్దార్లకు రిలీవ్ చేస్తూ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

నాలాల అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- ఎస్ఎన్ డీపీ నాలాల పనులపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం



నవతెలంగాణ-బడంగ్ పేట్

నాలాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఎస్ఎన్ డీపీ నాలాల పనులపై వివిధ శాఖల అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమ కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో వరద కాల్వల నిర్మాణం కోసం గ్రేటర్ పరిధిలో ప్రత్యేక నిధులు రూ.1200 కోట్లతో నాళాల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అందులో రూ.110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనుల వలన ఇటీవల ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు గతంలో లాగా సమస్యలు ఉత్పన్నం కాలేదని హర్షం వ్యక్తం చేశారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులకు సూచించారు. దీంతో వరద నీరు సాఫీగా వెళ్లే అవకాశం ఉంటుందన్నారు.

జల్ పల్లి మున్సిపాలిటీలో సుమారు రూ. 13 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. అందులో నబిల్ కాలనీలో ఎగువ ప్రాంతాల నుండి నీరు రావటంతో సమస్య ఏర్పడిందని..దానిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా సాధి, వైస్ చైర్మన్ యూసుఫ్ పటేల్, మున్సిపల్ ఆయా కార్పొరేషన్ల, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లు సుమన్ రావు, వసంత, కార్పొరేటర్లు, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

6న ఎరుకల మహా గర్జన సభ

నవతెలంగాణ- నాగోల్

ఆదివాసి, ఎరుకల, గిరిజనుల సమస్యల సాధన కోసం ఈ నెల 6న ఎల్బీ నగర్ నియోజకవర్గంలో ఎరుకల మహా గర్జన సభ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం నాయకులు సిలమర్తి శేఖర్, బుడ్డ సత్యనారాయణలు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వాతంత్రం సిద్ధించి 75 ఏండ్లు గడుస్తున్నా ఎరుకల, గిరిజనులకు నేటికీ పక్కా ఇల్లు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. పూరి గుడిసెల్లోనే కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. నాటినుండి పాలించిన పాలకుల నిర్లక్ష్య వైఖరి వలనే వారి సామాజిక, రాజకీయ, ఆర్థిక వెనుకబాటు తనానికి ప్రధాన కారణం అని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎస్టీ కమీషన్ ఏర్పాటు చేయాలని కోరారు. రాజకీయ పార్టీల్లో ఎరుకల, గిరిజనులకు స్థానం కల్పించాలన్నారు. ట్యాంక్ బండిపై, ఎల్బీనగర్‌లో ఏకలవ్యుని విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. ఎరుకల కమ్యూనిటీ భవనానికి వెయ్యి గజాల స్థలాన్ని కేటాయిస్తూ.. ఎల్బీనగర్ నియోజకవర్గంలో నివసిస్తున్న ఎరుకల, గిరిజనులకు 10 శాతం రెండు పడకల గదులను కేటా యించాలని ఈ ఎరుకల గర్జన మహా సభ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు న్నట్లు వివరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ఎరుకల సోదరులంతా ఈ నెల 6న ఆదివారం మనస్సురాబాద్ రోడ్డులోని ఎస్కే గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్న సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన కార్పొరేటర్ అరుణ



నవతెలంగాణ -నాగోల్

ఇటీవల నూతన బాధ్యతలు స్వీకరించిన జీహెచ్ఎంసీ కమిషనర్ డి. రోనాల్డ్ రాస్‌ను జీహెచ్ఎంసీ కార్యాలయంలో బుధవారం నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ నాథ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగోల్ డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ, తాగునీటి, తదితర సమస్యలను జీహెచ్ఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. తర్వాత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన కమిషనర్ రోనాల్డ్ రాస్ మాట్లాడుతూ..ప్రభుత్వం ద్వారా తగినన్ని నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

ప్రమాదకరంగా రోడ్లు..



నవతెలంగాణ - సంతోష్ నగర్

యాకుత్ పురా నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్ చౌరస్తా దేవరకొండ బస్టాండ్ నుండి నైటింగేల్ ఆస్పత్రి వరకు రహదారి అధ్వానంగా మారింది. పలుచోట్ల కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినా సంబంధిత అధికారులు రోడ్లకు మరమ్మతులు చేపట్టడంలేదు. దీంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు వాపోతు న్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వీలైనంత త్వరగా రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

పర్మినెంట్ చేయాలని ఔట్‌సోర్సింగ్ కార్మికుల ధర్నా



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చి న హామీని వెంటనే నిలబెట్టు కోవాలని గ్రేటర్ హైద రాబాద్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూని యన్ డిమాండ్ చేసింది. జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలన్నారు. బుధవారం మధ్యాహ్నం ట్యాంక్ బండ్ వద్ద నున్న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో వందలాది మంది కార్మికులు అకస్మి కంగా ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎంప్లా యిస్ యూనియన్ అధ్యక్షుడు ఊదరీ గోపాల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్య మంలో భాగంగా సీఎం కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని పర్మినెంట్ చేయాలన్నారు. లేని పక్షంలో తాము సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు.

అల్బెండజోల్ మాత్రలను వేయిద్దాం..

నులిపురుగులను నివారిద్దాం..

హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా వ్యాప్తంగా నేడు పిల్లలకు నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను వేయనున్నట్టు హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి తెలిపారు. 1-2 ఏండ్ల పిల్లలకు సగం మాత్ర, 2-3 ఏండ్ల పిల్లలకు పూర్తి మాత్ర చెంచాలో పొడిచేసి పరిశుభ్రమైన నీళ్లలో కలిపి అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు తాగిస్తారని తెలిపారు. 3-19 ఏండ్ల పిల్లలు పూర్తి మాత్రను నమిలి, చప్పరించి, మింగి పరిశుభ్రమైన నీరు తాగాలని సూచించారు. ఏదైనా కారణంతో మాత్రలు వేయించుకోకపోతే ఈ నెల 10వ తేదీన మాపప్ రౌండ్‌లో మాత్రలు తీసుకోవచ్చు అని తెలిపారు. ప్రతి పిల్ల వాడికీ అల్బెండాజోల్ మాత్రలు వేయించాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. హైదరాబాద్ జిల్లాలో సుమారు 10 లక్షలా 70 వేల మంది పిల్లలకు ఈ మాత్రలు వేయనున్నట్టు డాక్టర్ వెంకటి తెలిపారు.

'పాలక మండలి నిర్లక్ష్యం వలనే సమస్యలు'



నవతెలంగాణ - హయత్ నగర్

ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోక పోవడం, పాలక మండలి నిర్లక్ష్యం వలనే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం కమిషనర్ రోనాల్డ్ రోజ్‌తో భేటి అయ్యి పలు అంశాలను చర్చించారు. తర్వాత బీజేపీ కార్పొరేటర్లు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డిలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలో ఏ రోడ్డు చూసినా గుంతలే అని అన్నారు. వాటిని పూడ్చే పరిస్థితి లేదని..దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేటర్‌లో, ఎల్బీనగర్‌లో ఎస్ఎన్‌డీపీ నాలాల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయని.. యుద్ధప్రాతిపాదికన వాటిని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జీహెఎంసీ, వాటర్ వర్క్స్ శాఖల సమన్వయ లోపంతో డ్రైనేజీ నిర్వహణ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ఏ రోడ్డు చూసిన డ్రైనేజీ మురుగునీరే దర్శనమిస్తుందని మండిపడ్డారు. ఏదైనా ఎమర్జెన్సీ పని చేయాలన్నా.. చేసే పరిస్థితి వాటర్ వర్క్స్ శాఖలో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన్సూరాబాద్ డివిజన్, సహార స్టేట్స్ వెనకాల ఆటోనగర్ రోడ్డు వద్ద కొనసాగింపుగా రూ.6 కోట్లతో బాక్స్ నాలా పనులను హిమపురి కాలనీ, సౌత్ ఎండ్ పార్క్ మీదుగా డబుల్ బెడ్ రూంల వరకు చేయాల్సిన పనులను వెంటనే మొదలుపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరారు.

షేర్‌మార్కెట్‌లో మా టిప్స్ పాటిస్తే అధిక లాభాలు

- నకిలీ కాల్‌సెంటర్‌తో గాలం
- ఐదుగురు సైబర్ నేరగాళ్ల అరెస్టు



నవతెలంగాణ-సిటీబ్యూరో

షేర్‌మార్కెట్‌లో మా టిప్స్ పాటిస్తే చాలు అధిక లాభాలు వస్తాయని మోసం చేస్తూ లక్షలు కాజేస్తున్న ఐదుగురు సైబర్‌నేరస్తులను సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఆరు సెల్‌ఫోన్లు, 31ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ శివ మారుతీతో కలిసి డీసీపీ స్నేహామెహ్రా తెలిపిన వివరాల మేరకు చిత్తూర్‌కు చెందిన తిప్పన్నగారి సాయి శరణ్ కుమార్, కొత్తోళ్ల మహేష్, రెడ్డివారి హరిబాబు యాదవ్, కొర్రు అజిత్, మాదిగ దివాకర్ సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా షేర్ మార్కెట్ చేసేవారిని టార్గెట్ చేయాలని పథకం వేశారు. చిత్తూర్ జిల్లా పీలేర్‌లో 'ఇంటీగేర్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్' పేరుతో ట్రేడింగ్ అడ్వైజరీ కంపెనీ (నకిలీ) కాల్‌సెంటర్‌ను ఓపెన్ చేశారు. డిమ్యాట్ ఖాతాదారుల వివరాలు సేకరించారు. కాల్‌సెంటర్‌లో కొంతమందిని టెలీకాలర్స్‌గా నియమించారు. 'ట్రేడింగ్ అడ్వైజరీ కంపెనీ' నుంచి మాట్లాడుతున్నామని షేర్ మార్కెటింగ్ టిప్స్ చెపుతామని పరిచయం చేసుకునేవారు. తాము చెప్పిన విధంగా వివిధ కంపెనీ షేర్లలో డబ్బులు పెడితే అధిక లాభాలొస్తాయని నమ్మించి వారి డిమ్యాట్ అకౌంట్ నెంబర్, బ్యాంక్ ఖాతా వివరాలను తీసుకునేవారు. షేర్‌హోల్డర్స్‌ను నమ్మించేందుకు కొద్దిరోజులు వారి బ్యాంక్ అకౌంట్ నుంచే ఆపరేట్ చేసేవారు. ఆ తర్వాత తాము సూచించిన బ్యాంక్ ఖాతాలో డబ్బులు వేయాలని కోరేవారు. డబ్బులు డిపాజిట్ కాగానే వాటిని విత్‌డ్రా చేసుకుని బాధితులను మోసం చేస్తున్నారు. ఇదే తరహాలో నగరానికి చెందిన ఓ వ్యక్తికి ఫోన్ చేసిన నిందితులు తాము చెప్పిన కంపెనీకి చెందిన షేర్లు కొనుగోలు చేస్తే లక్షలల్లో లాభాలొస్తాయని నమ్మించారు. బాధితుని నుంచి రూ.2,60,000లను వివిధ బ్యాంక్‌ల్లో డిపాజింట్ చేసుకున్నారు. తీరా మోసపోయినట్టు గుర్తించిన బాధితుడు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులు దేశవ్యాప్తంగా 140 మందిని మోసం చేసిన నిందితులు రూ.1.08కోట్లు దండుకున్నారని తెలిపారు. టెలీకాలర్స్‌కు నోటీసులు జారీ చేశామని డీసీపీ తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ కే.హరిభూషణ్ రావు, ఎస్ఐ ఏ.శైలేందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ వృత్తి విద్యదే

- వృత్తి విద్యా పాసౌట్‌లకు మరిన్ని అవకాశాలు : ఇంటర్ విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ జయపద్ర బాయి



నవతెలంగాణ-సిటీబ్యూరో

భవిష్యత్ వృత్తి విద్య అని, వృత్తి విద్యా పాసౌట్‌లకు మరిన్ని అవకాశాలు ఉన్నాయని ఇంటర్ విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ బి.జయప్రద బాయి తెలిపారు. మార్చి-జూన్ 2023లో ఒకేషనల్ ఉత్తీర్ణత సాధించిన, పారా మెడికల్, నాన్ పారా మెడికల్ స్కీమ్‌లకు సంబంధించి గత రెండు విద్యా సంవత్సరాల్లో మిగిలిపోయిన వారికి అప్రెంటిస్‌షిప్-కమ్-జాబ్ మేళాను బుధవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ సరోజిని నాయుడు వనితా మహా విద్యాలయంలో నిర్వహించారు. దీనికి ఇంటర్ విద్యాశాఖ, హైడీ అండ్ రీజనల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అధికారులు, వివిధ కంపెనీల మేనేజ్‌మెంట్లు, వృత్తి విద్యా అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృత్తి విద్యా విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్ ఆవశ్యకతను జాయింట్ డైరెక్టర్ జయపద్ర బాయి నొక్కి చెప్పారు. ఇక జాబ్‌మేళాలో పారామెడికల్ కోర్సులకు 18 ఆస్పత్రులు, నాన్ పారామెడికల్ కోర్సులకు 5కంపెనీలు పాల్గొనగా.. పారామెడికల్ కోర్సుల్లో 173 మంది అభ్యర్థులు, నాన్ పారామెడికల్ కోర్సుల్లో 108 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. పారామెడికల్, నాన్ పారామెడికల్ కోర్సులకు కలిపి 585 విద్యార్థులు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్‌డీఈ డైరెక్టర్, జిల్లా డీఐఈవో డి.ఒడ్డెన్న, ఎస్ఐవీఈ జ్యోత్స్న రాణి, వనితా మహావిద్యాలయ, ప్రిన్సిపాల్ శోభ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐబాల్ ముందు భాగాన్ని ప్రభావితం చేసే సంక్రమణం 'కండ్లకలక'



నవతెలంగాణ-సిటీబ్యూరో

కండ్లకలక లేదా పింక్ ఐ ఐబాల్ ముందు భాగాన్ని ప్రభావితం చేసే కాలానుగుణ సంక్రమణం అని రచయిత డాక్టర్ శిబు వర్కీ, రీజినల్ మెడికల్ డైరెక్టర్, మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్, తిరుచిరాపల్లి తెలిపారు. అడెనోవైరస్ సంక్రమణకు కారణమయ్యే ఏజెంట్ అనీ, దీనికి ముందు తేలికపాటి గొంతు నొప్పి, జలుబు ఉండవచ్చు అని తెలిపారు. ఇది జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలు, పని ప్రదేశంలో రద్దీగా ఉండే సంస్థల్లో వేగంగా వ్యాపిస్తుందని తెలిపారు. బహిరంగ ప్రదేశాలు, ప్రజా రవాణా కూడా వైరస్ వేగంగా వ్యాప్తి చెందే ప్రాంతాలు అని తెలిపారు. సోకిన వ్యక్తి కన్నీళ్లు కంటి స్రావాలు సంక్రమణ వ్యాప్తికి మూలం, చేతులు దాన్ని ఒకరి కండ్లకు ప్రసారం చేస్తాయి అని తెలిపారు. నీరు కారడం, చికాకు, తేలికపాటి ఉత్సర్గ, ఎరుపు ప్రధాన లక్షణాలైతే తీవ్రమైన సందర్భాల్లో కనురెప్పల వాపు, కంటి చుట్టూ నొప్పి, శోషరస కణుపు పెరుగుదల కారణంగా చెవి ముందు భాగంలో నొప్పి ఉండవచ్చు అని తెలిపారు.

పీర్జాదిగూడ కమిషనర్‌కు స్వాగతం పలికిన మేయర్



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ నగర కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఇస్లావత్ నమ్యా నాయక్‌కు మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ కే.సుభాష్ నాయక్‌లు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ 2వ డివిజన్ అధ్యక్షులు పగడాల బాలరాజ్, ఎస్వీ కాలనీ అధ్యక్షులు రాధాకృష్ణ రావు, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బీసీ సెల్ అధ్యక్షులు శంకరాచారి, బండారి మల్లేష్, బాల్ రెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్‌హెూల్స్‌ను మూసివేయాలని వినతి



నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హెూల్స్‌ను మూసివేయాలని 5వ వార్డు నాయకుడు కుండా భానుచందర్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గుండ్లపోచంపల్లి నుంచి అప్పెరల్ పార్కుకు వెళ్లే రోడ్డులో ప్రమాదకరంగా మ్యాన్ హెూల్స్ తెరిచి ఉన్నాయని తెలిపారు. వాటి వలన ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు మ్యాన్ హెూల్స్ మూసివేయాలని కోరారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి



- ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర

నవతెలంగాణ-కాప్రా

నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.6,753కోట్లను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల బోధనా రుసుం, ఉపకార వేతన బకాయిలను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేయాలన్నారు. బుధవారం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నాచేశారు. ఈ సందర్భంగా కె. ధర్మేంద్ర మాట్లాడుతూ..రాష్ట్రంలో వివిధ శాఖలో ఉన్న ఖాళీలను ఆలస్యం చేయకుండా భర్తీ చేయాలన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ, విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వమని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేండ్లు అవుతున్నా యువతకు పూర్తి స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. పోటీ పరీక్షల ద్వారా ఉద్యోగాల భర్తీ చేయాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఓ వైపు ప్రశ్నప త్రాల లీకేజీలకు పాల్పడుతూ నిరుద్యోగులను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. పోటీ పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని పాలకులు ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ నిరుద్యోగులకు ఇచ్చిన నిరుద్యోగ భృతి రూ.3116 హామీని అమలు చేయాల న్నారు. ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి సల్మాన్, టి. సత్యప్రసాద్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తూ, ఆచరణకు సాధ్యం కాని హామీలతో మభ్యపెడుతుందని విమర్శించా రు. మేడ్చల్ జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ బోర్డు ప్రకటనలకే పరిమితం అయిందన్నారు. నిరుద్యోగుల ప్రిపరేషన్‌కు ఉచితంగా పోటీ పరీక్షల మెటీరియల్స్‌ను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ రవి, ఇమ్రాన్, కరీం, గిరిబాబు, రాఫీక్, భరత్,సంతోష్, ప్రమోద్, వెంకట్ తదితరులున్నారు.

ప్రజా సమస్యలు పట్టని ప్రతిపక్షాలు

- కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి
- రేవంత్‌కు వివాదాలే కానీ సమస్యలపై దృష్టి లేదు
- మెట్రో విస్తరణతో మేలు
- ఆర్టీసీ విలీనం చారిత్రాత్మక నిర్ణయం



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతిపక్ష పార్టీలకు చిత్తశుద్ధి లేదని, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి వివాదాలే తప్పా.. ప్రజా సమస్యలపై దృష్టి లేదని రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం మల్లారెడ్డి పీర్జాదిగూడలో కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్ మహానగరం దేశంలోనే నెంబర్ సిటీ అని పేర్కొన్నారు. ప్రజా రవాణాను మెరుగుపర్చాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మెట్రో విస్తరణకు శ్రీకారం చుట్టిందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చేందుకు సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం దేశంలోనే చారిత్మాత్మక నిర్ణయమని ఆనందం వ్యక్తం చేశారు. కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. రూ.69వేల కోట్లతో మెట్రోను విస్తరించి ప్రజా రవాణాను మెరుగుపర్చేందుకు నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో వేల మంది కార్మికులకు మేలు జరుగుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని పీర్జాదిగూడ, బోడుప్పల్ కార్పొరేషన్, పోచారం మున్సిపాల్టీలో 1500 మందికి కుట్టు మిషన్లను పంపిణీ చేస్తామన్నారు. సంక్షేమంలో పథకాల అమలు తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలిందన్నారు. పర్ క్యాపిటాలోనూ దేశంలోనే ముందుందున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వరంగల్ హైవేపై నిర్మిస్తున్న కారిడార్ పనులు ఐదేండ్లు అయినా 50శాతం పూర్తి కాలేదన్నారు. స్థానిక ఎంపీ ఉన్న రేవంత్‌రెడ్డి ఏనాడూ ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ గురించి మాట్లాడలేదన్నారు. తనతో పాటు మేయర్ వెంకట్ రెడ్డి సీఎం కేసీఆర్‌ను కలిసి ఈ రోడ్డు దుస్థితిని వివరించామని తెలిపారు. సీఎం వెంటనే రాష్ట్ర ఆర్ అండ్ బీ డిపార్ట్‌మెంట్ నిధులతో రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారని గుర్తు చేశారు.

మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కనస్ట్రక్షన్ సౌజన్యంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ ఇందిరానగర్‌లో మహిళలకు కుట్టు మిషన్లను మేయర్‌తో కలిసి పంపిణీ చేశారు.

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

మున్సిపల్ కార్యాలయంలో 26మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మెట్రో విస్తరణ, టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రాపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ గ్రంథాలయ చైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఇస్లావత్ నమ్య, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బస్తీ దవాఖాన ప్రారంభం



బోడుప్పల్ నగర పరిధిలోని 12 వ డివిజన్ అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను మేడ్చల్ మల్కాజి గిరి జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నారాయణ రావు, బోడుప్పల్ మేయర్ బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి, 12వ వార్డు కార్పొరేటర్ బొమ్మక్ కల్యాణ్ కుమార్, యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ రవీందర్, బీడీకే ఎంవో డాక్టర్ సింధూజా పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బండారి లక్ష్మారెడ్డి పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడకు చెందిన మేకపోతుల సరస్వతి (70) అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి బుధవారం మృతురాలికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఘనంగా శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కాప్రా

శుభోదయ కాలనీ ప్రెసిడెంట్, బీఆర్ఎస్ నాయకుడు బుచ్చన్నగారి శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శ్రీకాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ లీకేజీని పరిశీలించిన కార్పొరేటర్ ప్రభుదాస్



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ కాలనీలో మంచినీటి పైప్ లైన్ నుంచి కలుషిత నీరు వస్తుందని కాలనీవాసులు కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డికి చెప్పడంతో వారు క్విక్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ వాటర్ పొల్యూషన్ సోర్స్ అనే పరికరంతో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ..క్విక్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ వాటర్ పొల్యూషన్ సోర్స్ పరికరాన్ని తొలిసారి మన డివిజన్‌లోనే వాడుతున్నామని తెలిపారు. తాగునీరు కలుషితమై మురుగునీరుగా వచ్చినప్పుడు వాటర్ ఎక్కడ పొల్యూట్ అవుతుందనే విషయం సులువుగా గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ పరికరాన్ని జలమండలి అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ పరికరంతో శాస్త్రీయంగా క్షణాల్లో సమస్యను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ వేణుగోపాల్, తిరుమలానగర్ కాలనీ సంక్షేమ సంఘ అధ్యక్షులు మల్లేష్‌గౌడ్, నాయకులు శేఖర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'సీసీ రోడ్డు నిర్మాణంతో డివిజన్ ఎంతో అభివృద్ధి'



నవతెలంగాణ-జవహర్‌నగర్

సీసీ రోడ్ల నిర్మాణంతో డివిజన్‌కు కొత్త కల వచ్చిందని, డివిజన్‌ను సుందరంగా తీర్చిదిద్దుతున్నానని 16వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు ప్రశాంతీ బాబు రావు అన్నారు. బుధవారం కార్పొరేషన్‌లోని 16వ డివిజన్‌లో ఆర్అండ్‌బీ సహకారంతో 130 మీటర్ల సీసీ రోడ్డును పార్టీ ఇన్‌చార్జి సత్యంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ప్రశాంతి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయంలోనే డివిజన్ సమగ్రాభివృద్ధి చెందుతుందన్నారు. రూ.100కోట్లతో అన్ని కాలనీలను మేయర్ మేకల కావ్య డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'



నవతెలంగాణ-కీసర

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కీసర గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ రామిడి స్వప్నావిజయ్ రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మెలో భాగంగా కీసర మండలంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న జీపీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ మండల నాయకులతో సంఘీభావం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడు తూ.. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. వేతనాలను పెంచి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడకుండా చూడాలని కోరారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రం చేస్తామని హెచ్చరించారు. కార్మికులకు మద్దతు తెలిపిన వారిలో 4 వ వార్డు మెంబర్ రామిడి స్వప్నా విజయ్‌రెడ్డి, కీసర గ్రామాధ్యక్షుడు జూపల్లి రవీందర్, చిక్కుడు రమేష్ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ యాదవ్, అన్వర్ పాషా, కర్రే భిక్షపతి, మునిగంటి భానుచారి తదితరులు పాల్గొన్నారు.

యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ పనుల పరిశీలన



నవతెలంగాణ-కీసర

నాగారం పురపాలక సంఘం పరిధిలో జంతువుల కోసం ఏర్పాటు చేస్తున్న యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ పనులను చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ..పనులలో నాణ్యత పాటించి త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ రాజేంద్ర కుమార్, డీఈఈ రఘు, శానిటరీ వర్క్స్ ఇన్స్‌స్పెక్టర్ రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

'ప్రజలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం'



నవతెలంగాణ-ఉప్పల్

కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిలకానగర్ డివిజన్‌కు చెందిన జాజిరాల భార్గవ్‌రామ్ అనారోగ్యంతో మృతి చెందాడు. వారు వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ బుధవారం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ.. సీఎం సహాయనిధి పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ అండగా ఉంటూ ప్రజలకు భరోసానిస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, బింగి శ్రీనివాస్, రామానుజన్, ఎండీ షఫీ, ఫోటో బాలు, హనీఫ్, ఎండీ. గౌస్, బాలు, ప్రవీణ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గ విభేదాలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాల్టీలో మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పర్యటన సందర్భంగా బుధవారం మండల కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. బుధవారం మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రారంభించిన కూరగాయల మార్కెట్ వద్ద సెల్ఫీ విత్ కేఎల్ఆర్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇందిరమ్మ ఇళ్లు, వార్డు సమస్యలు తెలుసుకోవడానికి వెళుతున్న కేఎల్ఆర్‌ను నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి వర్గీయులు అడ్డుకుని ఎన్నికల సమయంలో మాత్రమే మేడ్చల్ గురుకు వస్తుందా అంటూ "కేఎల్ఆర్ గో బ్యాక్ కెఎల్ఆర్ డౌన్ డౌన్" అంటూ నినాదాలు చేస్తూ అడ్డుకునే ప్రయత్నం చేస్తుండగా ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఎన్నికల అప్పుడు మాత్రమే ప్రజలు గుర్తుకొచ్చే నేతను వార్డులోకి ఎలా ఆహ్వానిస్తారంటూ స్థానిక కౌన్సిలర్ చాప రాజుపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్రిక్త పరిస్థితుల మధ్య కేఎల్ఆర్ వార్డుల్లో పర్యటించి వర్షాలకు దెబ్బతిన్న ఇదిరమ్మ ఇండ్లను, రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించి పలువురికి ఆర్థిక సహాయం అందజేశారు.మేడ్చల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారా? అని మీడియా ప్రతినిధులు అడిగగా టికెట్ కేటాయించే అంశం టీపీసీసీ అధ్యక్షుడు, సీఎల్పీ నాయకుల పరిధిలో ఉండదని పార్టీ హై కమాండ్ సర్వే చేయించి అభ్యర్థిని నిర్ణయిస్తుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చాపరాజు, మండల మాజీ అధ్యక్షుడు వరదారెడ్డి, నాయకులు మల్లేష్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు నరేందర్, యాదగిరి, ఏ బ్లాక్ అధ్యక్షులు సింగరేణి పోచయ్య, కొండల్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేగు రాజు, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు లక్ష్మణ్,సాయి గౌడ్, మాణిక్య రెడ్డి,తొంట సుధాకర్, బలరాం రెడ్డి,నాగార్జున రెడ్డి,నాగని సాయి, మోహన్, పానుగంటి మహేష్,పానుగంటి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.


కేసీఆర్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం



నవతెలంగాణ-బోడుప్పల్

రాష్ట్రంలోని అన్నివర్గాల సంక్షేమం కేసీఆర్ తోనే సాధ్యమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డి అన్నారు. టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ 43వేల 373 మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు లభించేలా కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంతో ఆర్టీసీ ఉద్యోగులు, దర్గా దయాకర్‌రెడ్డి, డిపో మేనేజర్ శ్రీనివాస్‌లతో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిం చారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడు తూ... సీఎం కేసీఆర్ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారనడానికి ఇదే తాజా నిదర్శనమ న్నారు. డిపో మేనేజర్ శ్రీనివా సులు మాట్లాడు తూ.. కేసీఆర్‌పై నమ్మకంతో ఉద్యోగాలు చేస్తూ వచ్చామని తెలిపారు. మా కల నేరవేర్చిన సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశ గోని శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్, ఉపాధ్యక్షులు చింతల నరసింహారెడ్డి, కాటపాక కుమార్, మహేష్ గౌడ్ సత్యనారయణ, రాజేష్, విష్ణు, సంయుక్త కార్యదర్శి చిరంజీవి రెడ్డి,ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవిసింగ్, కార్యదర్శి శ్రీను నాయక్, 25వ వార్డు అధ్యక్షులు బొట్టుమంచి సునిల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, సూర్య నారాయణ, కాటపాక భరత్, నవీన్ గౌడ్, సంపత్ ఉన్నారు.

'తక్కువ-ఫీజు' పాఠశాల విభాగంలోకి లీడ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలోని అతిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్ బుధవారం దేశంలో తక్కువ ఫీజు గల పాఠశాల విభాగంలోకి ప్రవేశించే ప్రణాళికలను ప్రకటించింది. దేశంలోని ప్రముఖ స్కూల్ ఎడ్‌టెక్‌గా దశాబ్దానికి పైగా కార్యకలాపాలు నిర్వహించింది. 2028 నాటికి 25 మిలియన్‌ల విద్యార్థులు, 60 పాఠశాలలకు సేవ చేయాలనే లక్ష్యంతో లీడ్ తమ కార్యకలాపాలు విస్తరించింది. అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ, లీడ్ ఇప్పుడు, టైర్ 3 - 4 పట్టణాలు, గ్రామాల్లోని తక్కువ-ఫీజు పాఠశాలల నుంచి పెద్ద నగరాలు, మెట్రోల్లో మీడియం-ఫీజు, ప్రీమియర్ పాఠశాలల వరకు సేవలను అందించడానికి రెడీగా ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 300 పాఠశాలల అభ్యసన ఫలితాలను లీడ్ మారుస్తోంది. లీడ్ సీఈవో సుమీత్ మెహతా మాట్లాడుతూ 'సర్వేల ఆధారంగా అధిక శాతం పాఠశాలలు చాలా తక్కువ ఫీజుతో కూడిన పాఠశాలలు అని తేలింది. వారు ఖరీదైన, వినూత్నమైన పరిష్కారాలను కొనుగోలు చేయలేరు. తాము తక్కువ ఫీజు పాఠశాలల కోసం పరిష్కారాలను రూపొందించాం. తద్వారా ప్రతి పిల్లవాడు నాణ్యమైన విద్యను పొందగలడు. ఈ సరికొత్త ఆవిష్కరణతో, లీడ్ ఇప్పుడు దేశంలోని లక్షకు పైగా పాఠశాలల అవసరాలను తీర్చగల పరిష్కారాన్ని కలిగి ఉంది' అని తెలిపారు.

కష్టపడి చదివితేనే భవిష్యత్

- మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికానర్సింహరెడ్డి
- స్ఫూర్తి కళాశాలలో ఫ్రెషర్స్ డే



నవతెలంగాణ- మేడ్చల్

విద్యార్థులు కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని, ప్రతీ విద్యార్థి మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికానర్సింహరెడ్డి అన్నారు. బుధవారం మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే వేడుకను శ్రీనివాస కల్యాణం మండపంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులను వారి తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో చదివిస్తున్నారని తెలిపారు. వారి ఆశను నిరాశ చేయవద్దని విద్యార్థులకు సూచించారు. స్ఫూర్తి కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో మార్కులు సాధించడం అభినందనీయమని తెలిపారు.అనంతరం రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థులకు మున్సిపల్ చైర్ పర్సన్ బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు మంజుల ప్రకాష్, కమలాకర్ రెడ్డి, దేవరాజ్, గణేష్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎయిడెడ్ టీచర్ల బిల్లులు సకాలంలో పంపించండి

- హైదరాబాద్ డీఈవోకు జిల్లా టీఎస్‌యూటీఎఫ్ వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాల బిల్లులు పీఏవో కార్యాలయానికి సకాలంలో పంపించక పోవడంతో వలన అరియర్ బిల్లులతో కలిసి పోయి నెలలుతరబడి పెండింగ్‌లో ఉంటున్నాయని, తద్వారా ఇంటి అద్దెలు, పిల్లల ఫీజులు, లోన్లు, ఆస్పత్రి ఖర్చులు మొదలగు వాటికి చేతిలో డబ్బులు లేక ఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) హైదరాబాద్ జిల్లా కమిటీ డీఈవోకు విజ్ఞప్తి చేసింది. బుధవారం టీఎస్‌యూటీఎఫ్ హైదరాబాద్ జిల్లా నాయకులు డీఈవో ఆర్.రోహిణిని కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫిలింనగర్ పాఠశాల భవన నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు షిఫ్ట్ పద్ధతిలో నిర్వహించాలన్నారు. టీఆర్టీ-2017 ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సింహాచలం, జిల్లా అధ్యక్షుడు రాజారావు, ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ , రాష్ట్ర కమిటీ సభ్యుడు నరసింహారెడ్డి , జిల్లా కార్యదర్శిలు రఘునాథ్ బాబు, భాషా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సెలెబ్రిటీ విల్లాలో చోరీ..

10.5 తులాల బంగారం, 1.5కేజీ వెండి అపహరణ

నవతెలంగాణ-శామీర్‌పేట

ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సెలెబ్రిటీ విల్లాలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..శామీర్ పేట్ మండల కేంద్రంలోని సెలెబ్రిటీ క్లబ్‌లోని 9నెంబర్ విల్లాలో దాసరి మహేందర్‌రెడ్డి నివాసం ఉంటున్నాడు. గతనెల 24న కుటుంబంతో కలిసి న్యూజిలాండ్‌లో ఉంటున్న తన కూతురు వద్దకు వెళ్లారు. అయితే మహేందర్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్ చింతల రంగారెడ్డి ఈ నెల 2న బుధవారం మహేందర్ రెడ్డి ఇంటికి వెళ్లి ఇంటిని క్లీన్ చెపిద్దామని చూడగా విల్లా మెయిన్ డోర్ ఓపెన్ చేసి ఉన్నది. ఇంట్లోకెళ్లి చూడగా బట్టలు చిందర వందరగా పడ్డాయి. ఇంట్లో దాదాపు 10.5 తులాల బంగారం, 1.5 కిలోవెండి, కొంత నగదు కనిపించలేదు. దీంతో రంగారెడ్డి వెంటనే శామీర్ పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వినతి



నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పనిచేసే అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఘటకేసర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోతే వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జీ.బాల్‌రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి డి.వెంకట్ రాంరెడ్డిలతో పాటు మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలకు చెందిన జర్నలిస్టులు మల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు. వచ్చే అసెంబ్లీ సమావేశాలలో జర్నలిస్టుల సమస్యపై మాట్లాడాలని కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గణేష్, మేడిపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కల్వూరి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి చిర్ర శ్రీధర్ రెడ్డి, కోశాధికారి ఎన్.రాము యాదవ్, సభ్యుడు డి.నర్సయ్య గౌడ్ పాల్గొన్నారు.

15న టెట్ : మేడ్చల్-మల్కాజిగిరి డీఈవో



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 15వ తేదీన టీచర్ అర్హత పరీక్ష (టెట్-2023) నిర్వహించనున్నారు. ఆసక్తి గల వారు, అభ్యర్థులు నోటిఫికేషన్, సమాచారం కోసం వెబ్‌సైట్ https://tstets.cgg.gov.in నుంచి డౌన్ లోడ్ చేసుకుని, తమ స్వంత దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈ నెల 16వ తేదీ వరకు చేసుకోగలరని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయకుమారి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ట్రాన్స్‌జెండర్ మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాన్స్ జెండర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. చిన్న బంధం చెరువు సమీపంలో ట్రాన్స్ జెండర్ మృతదేహం బుధవారం లభ్యమైంది. చెట్ల పొదలలో మృతదేహాన్ని చూసిన స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ట్రాన్స్ జెండర్‌ను ఎక్కడో హత్య చేసి, ఇక్కడ చెట్ల పొదలలో పడేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతురాలి వయస్సు సుమారు 30-32 మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

- మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు

నవతెలంగాణ- కేపీహెచ్‌బీ



రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు అన్నారు. బుధవారం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని హబీబ్ నగర్‌లో వేస్తున్న సీసీ రోడ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రోడ్ పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత లోపిస్తే ఉరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఈ శ్రీనివాస్, సుశీల్, భాస్కర్ రావు, శారద తదితరులు పాల్గొన్నారు.

స్టాండింగ్ సమావేశంలో 7 అంశాలకు ఆమోదం

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 7 అంశాలకు కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారని మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు శాంతి సాయిజెన్ శేఖర్, సయ్యద్ సోహెల్ ఖాద్రీ, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహమ్మద్ అబ్దుల్ ముక్తర్, మహమ్మద్ మాజీద్ హుస్సేన్, మహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్, బండారి రాజ్ కుమార్, వనం సంగీత యాదవ్, రంగం నరేందర్ యాదవ్, సతీష్ బాబు పండాల, ఇ.ఎస్.రాజ్ జితేంద్రనాథ్, ఆర్.సునిత, టి.మహేశ్వరీలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ రోనాల్డ్ రోస్, ఈ.వీ. డీ.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ఇ.ఎస్.సీ. జియా ఉద్దీన్, అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్, యాదగిరి రావు, సరోజ, జయరాజ్ కెనడి, గీతా రాధిక, ఉపేంద ర్ రెడ్డి, సీసీపీ రాజేంద్ర ప్రసాద్ నాయక్, సీ.ఇ దేవానంద్, అకౌంట్స్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్లు, చీఫ్ ఎంటమాలజీ డా.రాంబాబు, ఎస్.ఎస్.డీ సురేష్ కుమార్, జోనల్ కమిషనర్ వెంకటేష్ దోంత్రె, రవికిరణ్, పంకజ, శ్రీనివాస్ రెడ్డి, మమత, వెంకన్న, సెక్రటరీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీ తీర్మానాలు



1.జీహెచ్ఎంసీ చీఫ్ అకౌంట్ ఎగ్జామినర్ మార్చి ఏప్రిల్ మే, 2023 మాసాల ఆదాయ, వ్యయం వివరణకు కమిటీ ఆమోదం లభించింది. 2.జీహెచ్ఎంసీ 6 జోన్ల పరిధిలో గల చెరువుల్లో 1170 సీసీ కెమెరాలు 2 సంవత్సరాలపాటు ఇన్స్టాలేషన్, టెస్టింగ్, కమిషనింగ్, ఆపరేషన్, మెయింటెనెన్స్ డేటా చార్జెస్ తో 18 శాతం జీఎస్‌టీ లేకుండా రూ. 3 కోట్ల 34 లక్షల 95 వేల 660 రూపాయల 18 శాతం జీఎస్‌టీతో రూ. 3 కోట్ల 75 లక్షల 81 వేల 089 రూపాయల (18 శాతం జీఎస్‌టీ సరఫరా, జీఎస్‌టీ లేకుండా మెయింటెనెన్స్, డేటా చార్జెస్) చెల్లించుటకు పరిపాల ఆమోదంతో పాటు టెండర్ పిలువడానికి కమిటీ ఆమోదం తెలిపారు. 3.మెదక్ రోడ్డు సాయి నగర్ నుండి మెట్టు గాని గూడెం వరకు 18 మీటర్ల రోడ్డు వెడల్పు చేయుటకు 139 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదించారు. 4.రియాసత్ నగర్ ఇందిరా నగర్ లో అహ్మద్ కేఫ్ నుండి కైసర్ కిరణ స్టోర్ వరకు 12 ఫీట్ల రోడ్డు వెడల్పు చేయుటకు 42 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం తెలిపారు. 5.వివిధ ప్రతిభావంతులు (దివ్యంగులు) సీనియర్ సిటిజన్స్‌లకు పరికరాలు, సహాయ కార్యదర్శి పరికరాలు ఆర్టిఫీషియల్ లింబ్స్ ఎల్ బి నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్, కూకట్‌పల్లి జోన్‌లకు సప్లై చేసిన అలిమ్ కో సంస్థ కు 313 మంది లబ్ధిదారులకు రూ.1 కోటి 82 లక్షల 28 వేల 654 లు చెల్లించుటకు, మిగతా జోన్ లకు చార్మినార్, శేరిలింగంపల్లి జోన్ రూ.1 ,33,05,627 లు సరైన ధవ పత్రాలు అందించిన అదనంగా 159 మంది లబ్ధిదారులకు రూ.14 28,879 లను చెల్లించుటకు కమిటీ ఆమోదించారు. 6. శేరిలింగంపల్లి పల్లి జోన్ ఖాజాగూడ సర్వే నంబర్ 27/2 లో పాత 120 ఫీట్ల లింక్ రోడ్డు ఫుట్ పాత్ నిర్మాణం, ఫెన్సింగ్, గ్రీనరి, సైక్లింగ్ ట్రాక్, సైన్ బోర్డు ఏర్పాటుకు తమ స్వంత నిధులతో సోహిని బిల్డర్స్ ఎల్.ఎల్.పి.సి ఎస్ ఆర్ పద్ధతిలో మూడేళ్ల వరకు నిర్వహించేందుకు ముందుకు రావడం తో జోనల్ కమిషనర్ శేరిలి ంగంపల్లితో ఒప్పందం చేసుకొనుటకు కమిటీ అనుమతినిచ్చింది.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

- జిల్లా ఉపాధ్యక్షులు ఎం. చంద్రకాంత్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జాతీయ నూతన విద్యా విధానం 2020ను రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజ్ భవన్ ముట్టడించారు. అనంతరం అరెస్ట్ చేసి ఎస్ఆర్ నగర్ పిఎస్‌కు తరలించారు. ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్టులను ఖండిస్తూ షాపూర్ నగర్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.చంద్రకాంత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ముట్టడి నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్ట్ చేయడం తగదని, ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 వల్ల ఎంతోమంది పేద విద్యార్థులకు నష్టం జరిగేలా ఈ బిల్లు ఉందన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను నేరుగా కార్పొరేట్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఈ బిల్లు అమలవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఎంతోమంది మహనీయుల చరిత్రలను పుస్తకాలనుంచి తొలగించి, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని విద్యార్థులకు చేరవేసే విధంగా ఈ బిల్లు రూపకల్పన జరిగిందని హెచ్చరించారు. యూనివర్సిటీలో ఉన్న విద్యార్థులకు ఫెలోషిప్‌లు ఇవ్వడం లేదని మోడీ వచ్చిన దగ్గరి నుంచి ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు విడుదల చేయలేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నూతన జాతీయ విద్యా విధానం 202 ను రద్దు చేయాలని లేని పక్షంలో రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అంసపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేస్తాం



- కమిషనర్ రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గంలో అసంపూర్తి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ అన్నారు. బుధవారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో కమిషనర్ స్థానిక శాసనసభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీతో కలిసి పలు నాలా అభివృద్ధి, రోడ్డు వెడల్పు, పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ నగరంలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా రవాణాకు పెద్ద పీట వేసినందున అంతర్గత రహదారులు, నాలా అభివృద్ధి పనులకు విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. శాసన సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ సూచించిన పనులను అధికారులతో కలిసి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓవైసీ హాస్పిటల్ నుండి పోచారం వరకు అప్రోచ్ వీడీసీసీ రోడ్డు, దర్గా బరాని నుండి అపోలో హాస్పిటల్ ఎం.జి రోడ్డుకు స్టార్మ్ వాటర్ డ్రయినేజీ, ఓవైసీ హాస్పిటల్ నుండి నాలా పనులు, హఫీజ్ బాబా నాలా, రోడ్డు వెడల్పు పనులు, గుర్రం చెరువు నుండి సన్ని నాలా, రోడ్డు, బండ్లగూడ సూరారం చెరువు నుండి బండ్లగూడ రోడ్డు వెడల్పు, పల్లె చెరువు నాలా పనులను చేపట్టాలని శాసన సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ కమిషనర్‌ను కోరారు. కమిషనర్ వెంట ఈ.ఎన్.సీ జియా ఉద్దీన్, జోనల్ కమిషనర్ వెంకన్న, ఓ.ఎస్.డీ సురేష్ కుమార్, ఈ ఈ సనా ఉద్దీన్, కార్పొరేటర్లు సయ్యద్ ముస్తఫా బెగ్, అబ్దుల్ వహీద్, ఫాహద్ బిన్ అబ్ దాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో పర్యటించి కార్పొరేటర్

నవతెలంగాణ-మల్కాజిగిరి



ఓల్డ్ మల్కాజిగిరిలో పలు ప్రదేశాలలో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటించి పలు సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మల్కా జిగిరి చౌరస్తా వద్ద మసీదు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సంబంధిత ఎఈ. శ్రీకాంత్, రజనీకాంత్‌కు సూచించారు. రోడ్డు బాలేక పోవడం వల్ల బస్సులు ఒకవైపే నుంచి వెళ్తూ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని వారికి తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పంది ంచి వెంటనే వెట్ మిక్స్ తోటి మరమ్మతులు చేపడతామని, వర్షాలు తగ్గ గానే రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఓల్డ్ మల్కాజిగిరి వ్యాయామశాల వెనకనున్న నాలాను యుజీడీ పైప్ లైన్ మాదిరిగా మార్చాలని హెచ్ఎండ బ్ల్యూఎస్,ఎస్‌బీ అధికారులకు సూచించారు. తదుపరి టీఎస్ఎస్ యపీసీడీఎల్ ఎడీ.యాదగిరి గారు కలిసి రాజీవ్ గాంధీ నగర్, సర్దార్ పటేల్ నగర్, బాల సరస్వతి నగర్ తదితర ప్రదేశాల్లో కరెంటు కొత్త పోల్స్ వేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో యాకుబ్ రెడ్డి, చారీ, ప్రదీప్, మహేందర్, సుబ్బారా వు, సునీల్, శ్రీకాంత్,రజనీకాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయం

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహ కల్ప లో మైనారిటీ సెల్ చైర్మెన్ ఎండి. అంజాద్ ఆధ్వర్య ంలో వివిధ ఇతర పార్టీ కార్యకర్తలు బుధవారం కాం గ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కోలన్ హనుమ ంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కొలను హనుమంత రెడ్డి వారిని సాధనంగా పార్టీలోకి స్వాగతించి, కాంగ్రెస్ జెండా కప్పి ఆహ్వానించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర వైఫల్యాల పై నిరంతరం పోరాటం చేస్తున్న టీపీసీసీ అధ్య క్షులు రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షితులై రాజేష్, సా యి, వీరేందర్, బాబు, నవీన్, మహేష్, దేవేందర్, బాలాజీ వారి మిత్ర బృందం పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు యుత్ కమిషన్‌ను ఏర్పాటు చేసి రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయం, ప్ర భుత్వ రాయితీలు పొందిన ప్రయివేటు కంపెనీల్లో తెలంగాణ యువతకు 75శాతం రిజిస్ట్రేషన్ కల్పించే విధంగా నాయ కులు, కార్యకర్తలు కృషి చేస్తూ చేస్తామన్నారు. కుత్బుల్లా పూర్‌లో కాంగ్రెస్ పునర్ వైభవం సంతరించుకొని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అవిజె జేమ్స్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, దాసరి మహేష్ మహిళా నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

సారాశంకర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సారా శంకర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు బుధవారం సాయంత్రం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి పంచశీల కాలనీలోని ముదిరాజ్ సంఘ కార్యాలయంలో సంఘం సీనియర్ సభ్యులు జింకల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పలువురు పారిశ్రామికవే త్తలు, వివిధ ప్రాంతాల ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సారా శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, మానస టూల్ టెక్ అధినేత వాకిటి రామిరెడ్డి, అడ్వకేట్ విష్ణు, ముదిరాజ్ సంఘ సభ్యులు ఆరే రామకృష్ణ ముదిరాజ్, కే .నాగేష్ ,రాజేశ్వర్ ,సుంకరి సాయి ప్రతాప్, తదితరులు ఉన్నారు.

కూతురిని పోగొట్టుకొన్న తండ్రిని పరామర్శించిన కొలను హనుమంత రెడ్డి

నవతెలంగాణ-దుండిగల్



కూతురిని స్కూలుకు పంపించేందుకు తండ్రి తన స్కూటీపై బుధవారం ఉదయం వెళ్తుండగా గుంత ల రోడ్డులో వాహనం అకస్మాత్తుగా వాహనం అదుపుతప్పి కింద పడడంతో వెనకాల వేగంగా వస్తున్న స్కూలు బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో తాను వేగం అదుపు చేయలేక కిందపడిన కూతురుపై బస్సు వెళ్లడంతో అక్కడికక్కడే కూతురు మరణించింది కిందపడిన తండ్రికి చేయి విరగడంతో కూతురుని కోల్పోయిన తండ్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడుని విషయం తెలుసుకున్న టీపీసీసీ కాంగ్రెస్ నాయకులు ప్రతినిధి కొలన్ హన్మంత్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ కమిషనర్ల నిర్లక్ష్యం వల్లే బాలిక చనిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారీగా కురిసిన వర్షాలకు రోడ్లమీద భారీగా ఇసుక పేరుకుపోయి వాహనాల రాక, పోకలకు బాగా ఇబ్బంది అయ్యి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు మొద్దు నిద్ర వీడి రహదార్లలో పడిన గుంతలను పూడ్చివేసి, రోడ్లపై నిలిచిన ఇసుకను తీసివేసే ప్రయత్నం చేయాలని తెలిపారు.

అదనంగా మరో రెండు అత్యవసర వాహనాలు



నవతెలంగాణ- కేపీహెచ్‌బీ/కూకట్‌పల్లి

ఆపద వస్తే అత్యవసర వైద్య సేవలు అందించేందుకు సీఎం కేసీఆర్ అదనంగా మరో 466 అంబులెన్స్‌లను కేటాయించారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన 108, 102 వాహనాలను ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు నడిపే గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఆపద వస్తే నేనున్నానంటూ భరోసా ఇచ్చే ముఖ్యమంత్రి దొరకడం మన అందరి అదృష్టం అని పేర్కొన్నారు. గిఫ్ట్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా తన సొంత నిధులతో గత రెండేండ్ల క్రితం రూ.44 లక్షలతో రెండు అంబులెన్స్‌ను కూకట్‌పల్లి నియోజకవర్గంలో అందుబాటులో ఉంచామన్నారు. అదనంగా నేడు ప్రభుత్వం కేటాయించిన ఈ అంబులెన్స్‌లను కూడా ఇక నుంచి నియోజకవర్గంలో వైద్య సేవలు అందించడానికి అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు అధికారులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బుధవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్‌ని చింతల్ లోని తన నివాస కార్యాలయంలో కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



నిధుల కొరత లేకుండా ప్రగతిని ఆవిష్కరించాం



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలు ప్రజాల సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధి సంక్షేమంతో కూకట్‌పల్లి నియోజక వర్గంలో ఎలాంటి నిధుల కొరత లేకుండా తొమ్మిదిన్నర ఏండ్లలో అద్భుత ప్రగతిని ఆవిష్కరించామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. బుధవారం ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఎమ్మెల్యే రెండవ రోజు కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు, డ్రయినేజీలు, మంచినీటి సమస్యను సత్వరమే పరిష్కరిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రధాన సమస్యలు పూర్తి చేస్తామని ఏనాడు కూడా ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి నియోజక వర్గంలో కనపడలేదని ఎమ్మెల్యే విమర్శించారు. ఈ నేపథ్యంలో శ్రీ సాయి ఎన్‌క్లేవ్, ముస్లిం బస్తీ, యాదవ్ బస్తీ, హరిజన బస్తీ, మల్లికార్జున్ నగర్ తదతర ప్రాంతంలో పాదయాత్ర చేస్తూ స్థానిక ప్రజలను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే సమస్య పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకా కుండా ప్రజలు తెలిపిన కలుషిత నీటి సమస్యకు సంబంధించి ఎమ్మెల్యే వివరణ ఇచ్చారు. భారీ వర్షాల వల్ల మురుగు నీరు రిజర్వాయర్లకు చేరడం వల్ల దాన్ని శుద్ధి చేయడానికి బ్లీచింగ్‌తో నీరు శుద్ధి చేయడంతో ఆ విధంగా రంగు వస్తుందని తెలిపారు. కొద్ది రోజుల్లోనే ఈ సమస్యకు పరిష్కార మవుతుందని, దీనికి ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ఈ సందర్భంగా పాదయాత్ర చేయడం వల్ల ప్రజా సమస్యలు దృష్టికి వస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హోంమంత్రిని కలిసిన బీఆర్ఎస్ నేత రాము యాదవ్

నవతెలంగాణ-మల్కాజిగిరి



ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్ హోమ్ మినిస్టర్ మేముద్ అలిని, ఎండోన్మెంట్ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణను బుధవారం కలిశారు. ఈ సందర్భంగా బోనాల పండుగకు ఇంతకు ముందు మల్కాజిగిరి మహంకాళి దేవాలయంకు రూ. 1.00.50.000 చెక్కు వచ్చింది, అదనంగా 3, లక్షల 50 వేలు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేత



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ డివిజన్‌లో బి బ్లాక్ అధ్యక్షులు గోపిషెట్టి రాఘవేందర్ అధ్యక్షతన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీసీసీ సభ్యులు వెంగల్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ మూసాపేట్ డివిజన్ కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వెంగల్ రావు మాట్లాడుతూ నూతన కార్యవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, పార్టీ కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇందులో డివిజన్ అధ్యక్షులుగా బొమ్మగాని సత్యనారాయణ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అక్కల్ దేవ్ మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా మాచిరె డ్డి సుధాకర్ రెడ్డి ,కోశాధికారిగా బిక్ష పతి ముదిరాజ్, జనరల్ సెక్రటరీగా చకినల కిరణ్ కుమార్, సెక్రటరీగా బాల రంగప్ప, జిల్లా శంకర్, కృష్ణ గౌడ్ జాయింట్ సెక్రటరీగా షకీల్, కురువరాజు, మురళి మోహన్ గౌడ్, ఎక్జిక్యూటివ్ మెంబెర్స్‌గా సయీద్ సలీమ్, రాంరెడ్డి, రమణ రెడ్డి, రూపేష్ గొడికే, పాషా నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ స్టేట్ జనరల్ సె క్రటరీ సయీద్ మిస్బా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము సంతోష్, కే. శ్రీనివాస్, మూసపెట్ డివిజన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీనదయాల్ నగర్‌లో తలెత్తిన డ్రయినేజీ సమస్యను సాధ్యమైంతన త్వరగా శాశ్వతంగా పరిష్కరిస్తానని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ స్థానికులకు హమీనిచ్చారు. బుధవారం ఆయన జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ డీఈ. శ్రీదేవి, ఏఈ పవన్ వాటర్ వర్క్స్ డీజీఎం శంషీర్ అధికారులతో కలిసి దీనదయాల్ నగర్‌లో పర్యటించి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయమై వారు డ్రయినేజీ సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాటాడుతూ దీనదయాల్ నగర్‌లో కొన్ని మ్యాన్ హెూళ్ళలో డ్రయినేజీలో వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకుపోయి మురుగునీటి పారుదల సాఫీగాలేక పొంగుతున్నాయని, అట్టి సమస్యాత్మకంగా ఉన్న వాటిని గుర్తించి వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఫతేనగర్ డివిజన్‌ను ఆదర్శంతంగా తీర్చిదిద్దేందుకు ముందుకు సాగుతున్న తరుణంలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని, ఇప్పటికే కోట్లాధి నిధులను డివిజన్ అభివృద్ధికి కేటాయించగా కొత్తగా నిర్మాణ పనులకు ప్రత్యేక నిధులను మంజూరీ చేయడం సంతోషంగా ఉందన్నారు. సకాలంలో పనులు చేపట్టి, ప్రజలు ఎదుర్కొంటున్న డ్రయినేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసు మహేందర్, సాయిలు యాదవ్, అశోక్, ప్రసాద్, రాజేశ్వర్ రెడ్డి, రామ్, బద్రి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌కి ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే కె .పి వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ప్రసూన నగర్ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్, ఫెడరేషన్ అఫ్ సీనియర్ సిటిజన్స్ అర్గోనిసా టిన్స్ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని తన నివాసం వద్ద కార్యా లయంలో కలిశారు. టీఎస్‌ఆర్టీసీ బస్సు సర్వీస్ టికెట్‌లపై అదనపు రాయితీ కల్పించవలసిందిగా సహకరించాలని వినతి పత్రం అందచేశారు. అలాగే సీనియ ర్ సిటిజన్స్ నివాసం ఉంటున్న ప్రాంతాలలో మొబైల్ హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయవలసిందిగా ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ తన వద్దకు వచ్చిన ఈ సమస్యని అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి సరైన న్యాయం చేకూరేలా చేస్తానని హామీ ఇచ్చారు. జి.నాగేశ్వర్ రావు, విద్య సాగర్ రెడ్డి, ఎస్ నాగేశ్వర్, జి.స్.నారా యణ రావు, డి.జి.ఎస్.రమేష్ పాల్గొన్నారు.

మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు పర్యటించారని వివరించారు. ఆయా జిల్లాల కార్యదర్శులు, జిల్లా, స్థానిక నాయకత్వం కూడా ఈ పర్యటనలో పాలుపంచుకున్నదని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో కూరగాయలు, నిత్యావసరాలు పంపిణీ చేసి ఆదుకున్నారని పేర్కొన్నారు. ఆయా బృందాల దృష్టికి వచ్చిన కొన్ని ముఖ్యమైన సమస్యలను సీఎం దృష్టికి తెస్తున్నామని తెలిపారు. సానుకూలంగా స్పందించి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాగునీటికోసం ఉద్దేశించిన భద్రకాళి చెరువుకు తూము లేనందున నీరు బయటకు వదిలే అవకాశం లేదని పేర్కొన్నారు. దానిపైన ఉన్న చెరువు తెగుతుందని అధికారులు ఆ నీటిని భద్రకాళి చెరువులోకి వదలడంతో కట్ట తెగిందని వివరించారు. ఈ చెరువుకు గేట్లు ఏర్పాటు చేస్తామంటూ 2020లో మంత్రి కేటీఆర్ తన పర్యటన సందర్భంగా వాగ్దానం చేసినా నేటికీ ఆ దిశగా ప్రయత్నమేమీ జరగలేదని తెలిపారు. వరంగల్ జిల్లాలో రూ.268 కోట్లు, హన్మకొండ జిల్లాలో రూ.206 కోట్లు మొత్తం రూ.474 కోట్లు వరద నష్టం జరిగినట్టు క్షేత్రస్థాయి పర్యటనలు ఏ ఒక్కచోట చేయకుండానే అధికారులు అంచనాలు వేశారని విమర్శించారు. వాస్తవంగా ఈ నష్టం మరో నాలుగు రెట్లు ఉంటుందని తమ బృందం భావిస్తున్నదని పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి

- **అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వరద నష్టంపై వాస్తవిక అంచనా వేయాలి.**
- **వరి పంటకు ఎకరాకు రూ.20 వేలు, వాణిజ్య పంటలకు రూ.40 వేలు పరిహారమివ్వాలి. అదనంగా భూమి లెవలింగ్ కోసం ఎకరాకు రూ.50 వేలు అందించాలి. రైతును ఆదుకునేలా పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలి.**
- **చనిపోయిన వారి కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.25లక్షల చొప్పున ఇచ్చి ఆదుకోవాలి.**
- **ఇండ్లు కూలిపోయిన వారికి డబుల్‌బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. పాక్షికంగా ఇండ్లు దెబ్బతిన్నవారికి రూ.3 లక్షల పరిహారం అందించాలి.**
- **ప్రతి కుటుంబానికీ నెల రోజులకు సరిపోయే నిత్యావసరాలు, తిండి సామాగ్రి అందించాలి. మంచినీటి సరఫరా చేయాలి.**
- **భద్రకాళి చెరువుకు గేట్లు నిర్మించాలి. నీట మునిగిన పేదల ఇండ్లకు మరమ్మత్తు చేయించాలి.**
- **దెబ్బతిన్న జాతీయ, ఆర్అండ్‌బీ, పీఆర్ రహదారులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలి.**
- **అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతిగ్రామానికీ వైద్య బృందాలను పంపి వైద్యంతోపాటు, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలి.**
- **సీఎం ఇచ్చిన వాగ్దానం ప్రకారం భద్రాచలం కోసం రూ.వెయ్యి కోట్లు వెంటనే విడుదల చేయాలి.**
- **గోదావరి కరకట్టను పటిష్టం చేసి, సుభాష్‌నగర్ వరకు పొడిగించాలి.**

ఆలయాలపై హైకోర్టులో పిటిషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రూ.5 లక్షల కంటే తక్కువ ఆదాయమున్న ఆలయాలను దేవాదాయ,ధర్మాదాయ శాఖ చట్ట పరిధి నుంచి తొలగించాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిని విచారించిన జస్టిస్ సుమలత దేవాదాయ శాఖ కార్యదర్శి, కమిషనర్లకు హైకోర్టు నోటీసులు జారీ చేశారు. అఖిల భారత హిందూ మహా సభ అధ్యక్షులు నాగిళ్ల శ్రీనివాస్, గుంటి రాఘునాథస్వామి ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు గురిగంట్ల రంగయ్య, ధర్మశాల వ్యవస్థాపక కుటుంబ సభ్యులు మటికె గౌరీ శంకర్ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించారు. రూ.5 లక్షల కంటే తక్కువ ఆదాయమున్న ఆలయాల నుంచి ప్రభుత్వం వివిధ రూపాల్లో వసూళ్లు చేస్తోందనీ, వాస్తవానికి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రూ.5 లక్షలలోపు ఆదాయం ఉన్న ఆలయాను చట్ట పరిధి నుంచి మినహాయింపు ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అధికారులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఎక్కడికక్కడే ప్రాథమిక వైద్యం..!

- పెద్దాస్పత్రులపై తగ్గిన భారం
- గ్రేటర్ బస్తీ దవాఖానాలు, పీహెచ్‌సీలతో మార్పు
- 85 శాతం వరకు ఇక్కడే చికిత్సలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జ్వరం, దగ్గు, జలుబు లాంటి లక్షణాలు కనిపిస్తే చాలు గతంలో గాంధీ, ఉస్మానియా, ఫీవర్‌తోపాటు నగరంలోని పెద్దాస్పత్రులకు రోగులు పరుగులు పెట్టేవారు. గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వచ్చేది. కొన్ని సందర్భాల్లో ఓపీ సమయం సైతం అయిపోయి మరుసటి రోజు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. తీరా వైద్యుడిని కలిశాక టెస్టుల కోసం మరో రెండ్రోజులు ఆగాల్సి వచ్చేది. ఇదంతా గతం. ప్రస్తుతం అలాంటి పరిస్థితుల్లేవంటున్నారు వైద్యాధికారులు. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఎక్కడికక్కడ ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో ఒత్తిడి తగ్గిందని అంటున్నారు.

బస్తీ దవాఖానాల రాకతో ఉస్మానియా, గాంధీ, ఫీవర్ ఆస్పత్రితోపాటు ఇతర పెద్దాస్పత్రులకు రోగుల సంఖ్య రోజురోజుకూ తగ్గుతోంది. ప్రస్తుతం ఉస్మానియాలో 1500, ఫీవర్ హాస్పిటల్‌లో 500 వరకు ఓపీ కొనసాగుతోంది. వర్షాకాలంలో ఈ రెండు ఆస్పత్రులు రోగులతో కిటకిటలాడేవి. ప్రస్తుతం బస్తీ దవాఖానాల రాకతో పరిస్థితి మారింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలకు రోగుల సంఖ్య పెరుగుతోంది. వాస్తవానికి పెద్దాస్పత్రుల్లో సర్జరీలు, ఇతర క్లిష్టమైన చికిత్సలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. కానీ రోగులు జ్వరానికి కూడా పెద్దాస్పత్రులకు వెళుతుండటంతో వాటిపై భారం పడుతోంది. ఫలితంగా సర్జరీలు, ఇతర సేవల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీన్ని గుర్తించిన వైద్య, ఆరోగ్యశాఖ గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు కంటోన్మెంట్‌తో కలిసి 283 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసింది. దీంతో 80-85 శాతం వరకు ప్రాథమిక ఆరోగ్య సమస్యలకు ఇక్కడే చికిత్సలు లభిస్తున్నాయి.



వీటికితోడు హైదరాబాద్ జిల్లాలో 90 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 3 కమ్యూనిటీ సెంటర్లు, 47 పల్లె దవాఖానాలు, 12 పీహెచ్‌సీలు, 24 ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో 19 పట్టణ, 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. హైపటైటీస్, మధుమేహం, బీపీ, థైరాయిడ్, జ్వరం, ఇతర సమస్యలకు ఈ హాస్పిటల్స్‌లోనే సేవలు అందుతున్నాయి. కార్డియాలజీ స్పెషలిస్టులు సైతం అందుబాటులో ఉన్నారు. టెలీ మెడిసిన్ ద్వారా ఉస్మానియా, గాంధీలోని వైద్య నిపుణులను ఇక్కడి నుంచే సంప్రదిస్తున్నారు. శస్త్ర చికిత్సలు, ఇతర అత్యవసర సమస్యలు ఉంటే పెద్దాస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు.

పరీక్షలు.. శాంపిళ్లు..

టెస్టుల కోసం తెలంగాణ డయాగ్నోస్టిక్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఉస్మానియా, గాంధీ లాంటి పెద్దాస్పత్రులకు వెళ్లే అవసరం లేకుండా 136 రకాల టెస్టులను ఈ కేంద్రాల్లోనే శాంపిళ్లు సేకరించి 24 గంటల్లో రిపోర్టు ఇస్తున్నారు. ఇలా నిత్యం దాదాపు 300కు పైగా కేంద్రాల నుంచి దాదాపు 9వేల శాంపిళ్ల వరకు నారాయణగూడ ఐపీఎంకు వస్తున్నాయి. కొన్ని కేంద్రాల్లో రేడియాలజీ సేవలు కూడా ప్రవేశపెట్టారు. ఎక్స్, ఈసీజీ, అల్ట్రాసౌండ్ తోపాటు ఎంఆర్ఐ, సీటీ స్కాన్ తదితర పరీక్షలను చేస్తున్నారు.

బస్తీ దవాఖానా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రాథమిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలి. చిన్న చిన్న సమస్యలకు పెద్దాస్పత్రులకు వెళ్లకపోవడం మంచిది. తెలంగాణ డయాగ్నోస్టిక్స్‌లో 24 గంటల్లోనే టెస్టుల ఫలితాలు వస్తాయి. రోగులకు ఇబ్బందుల్లేకుండా అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.



డాక్టర్ జె.వెంకటి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి, హైదరాబాద్

ఎంబీబీఎస్ డాక్టర్లు అందుబాటులో ఉన్నారు

బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఎంబీబీఎస్ డాక్టర్లు అందుబాటులో ఉన్నారు. అన్ని రకాల ప్రాథమిక వైద్య సేవలు అందిస్తారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఏ చిన్న లక్షణం ఉన్నా వెంటనే దగ్గర్లోని బస్తీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి చికిత్స తీసుకోండి. నిర్లక్ష్యం చేయొద్దు.

డాక్టర్ రుక్మారెడ్డి, బస్తీ దవాఖానాల ఇన్‌చార్జి, హైదరాబాద్ జిల్లా

హైదరాబాద్‌లో నయా మోసం..

- డ్రగ్స్ పార్సిల్ వచ్చిందని భయపెట్టి..!

నవతెలంగాణ -హైదరాబాద్

హైదరాబాద్‌లో కొత్తరకం సైబర్ క్రైమ్ చోటుచేసుకుంది. సిటీకి చెందిన ఓ ఐటీ ఉద్యోగికి కస్టమ్స్ ఉద్యోగులమంటూ ఫోన్ చేసి దుండగులు రూ.20 లక్షలు కొట్టేశారు. డ్రగ్స్ పేరుతో భయపెట్టి, డబ్బుల్లేవంటే అప్పటికప్పుడు బ్యాంక్ లోన్‌కు దరఖాస్తు పెట్టించి మరీ దోచుకున్నారు. గత నెలాఖరులో జరిగిన ఈ మోసంలో బండ్లగూడకు చెందిన యువతి మోసపోయింది. సైబర్ క్రైమ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడకు చెందిన యువతికి జులై 26న ఓ ఫోన్ కాల్ వచ్చింది. స్మిత పేరుతో ఓ యువతి పరిచయం చేసుకుని ముంబై నుంచి ఫోన్ చేస్తున్నట్లు తెలిపింది. బాధితురాలి పేరుతో మలేసియాకు పంపిన ఓ పార్సిల్ ముంబైకి తిరిగొచ్చిందని, అందులో డ్రగ్స్ ఉన్నాయని తెలిపింది. దీంతో భయాందోళనకు లోనైన బాధితురాలు.. ఆ పార్సిల్ తో తనకేం సంబంధం లేదని చెప్పింది. అయినా స్మిత వినిపించుకోకుండా కస్టమ్స్ అధికారులతో మాట్లాడాలంటూ మరో వ్యక్తిని వీడియో కాల్ లోకి తీసుకుంది. ముంబై కస్టమ్స్ ఆఫీసు నుంచి మాట్లాడుతున్నాం అంటూ పరిచయం చేసుకున్న ఆ వ్యక్తి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు అడిగి తీసుకున్నాడని బాధితురాలు చెప్పారు. ఆధార్ వివరాలను పరిశీలించగా తన పేరుతో హవాలా లావాదేవీలు జరిగినట్లు రికార్డైందని భయపెట్టాడని వివరించారు. ఇంతలో సీబీఐ అధికారిని అంటూ మరో వ్యక్తి లైన్ లోకి వచ్చాడని, తన కుటుంబం మొత్తం చిక్కుల్లో పడిందని భయపెట్టాడని బాధితురాలు తెలిపారు. రూ.20 లక్షలిస్తే ఈ సమస్య నుంచి గట్టెక్కిస్తానని చెప్పాడన్నారు. అంత డబ్బు లేదని చెప్పగా.. తనతో అప్పటికప్పుడు బ్యాంకు లోనుకు దరఖాస్తు పెట్టించారని, లోన్ శాంక్షన్ అయి రూ.19.94 లక్షలు తన ఖాతాలో పడగానే ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారని బాధితురాలు వివరించారు. డబ్బు ముట్టాక కొంతమంది అధికారులను ఇంటికి పంపించి పార్సిల్‌లో వచ్చిన డ్రగ్స్‌తో తనకు ఎలాంటి సంబంధంలేదని డాక్యుమెంట్లపై సంతకం తీసుకుంటామని చెప్పారని బాధితురాలు వివరించారు. అయితే, రాత్రి కావొస్తున్నా అధికారులు ఎవరూ తన ఇంటికి రాకపోవడంతో వారికి ఫోన్ చేసేందుకు ప్రయత్నిస్తే స్విచ్ఛాఫ్ వచ్చిందని తెలిపారు. దీంతో మోసపోయినట్లు గుర్తించి సైబర్ క్రైమ్ అధికారులను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు.

జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

- నంద్యాల యువ జవాన్ వీర మరణం

నవతెలంగాణ-జమ్మూకశ్మీర్

జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో నంద్యాల జిల్లాకు చెందిన యువ సైనికుడు వీరమరణం పొందాడు. ఈ మేరకు నిన్న ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. పాములపాడు మండలం మద్దూరు పంచాయతీలోని కష్టానగర్ గ్రామానికి చెందిన సిరిగిరి సురేంద్ర (24) 2019లో సైన్యంలో చేరారు. జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లా ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తున్న సురేంద్ర మూడు రోజుల క్రితం ఉగ్రవాదుల కాల్పుల్లో చనిపోయినట్టు కుటుంబ సభ్యులకు సైన్యాధికారుల నుంచి సమాచారం అందింది. ఆయన పార్థివదేహం నేడు స్వగ్రామం చేరే అవకాశం ఉంది. సెప్టెంబరులో వస్తానని మూడు రోజుల క్రితమే తల్లిదండ్రులు సుబ్బమ్మ, సుబ్బయ్యలకు చెప్పిన సురేంద్ర అంతలోనే మరణించాడన్న వార్తతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

విమానాన్ని ఢీకొట్టిన ట్రక్కు

నవతెలంగాణ-మహారాష్ట్ర

ముంబయి విమానాశ్రయంలో తృటిలో ఘోర ప్రమాదం తప్పింది. ఎయిర్ విస్తారా ఎయిర్లైన్స్‌కు చెందిన విమానాన్ని సామాన్లను తీసుకెళ్లే ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విమానం ఇంజిన్ దెబ్బతింది. ప్రమాద సమయంలో విమానంలో 140 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే వారికెవరికి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. ఈ ఘటన మంగళవారం జరిగిందని చెప్పారు. ముంబయి నుంచి కోల్కతాకు నడిచే విమానం ప్రమాదానికి గురైందని అధికారులు తెలిపారు. ఇంజిన్‌కు మరమ్మతులు చేశామని వెల్లడించారు. 'ఆగస్టు 1న ముంబయి నుంచి కోల్‌కతాకు బయలుదేరిన విమానాన్ని సామాన్లు తీసుకెళ్లే ట్రక్కు ఢీకొట్టింది. ఈ ఘటనలో విమానం ఇంజిన్ దెబ్బతింది. ప్రయాణికులకు ప్రత్యామ్నాయ విమానాన్ని ఏర్పాటు చేసి గమ్య స్థానాలకు తరలించాం. అదృష్టవశాత్తు ప్రయాణికులెవరికి గాయాలు కాలేదు.' అని విస్తార్ ఎయిర్లైన్స్కు చెందిన ఓ ఉద్యోగి తెలిపారు.

కూనో పార్కులోని మరో చీతా మృతి..

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రాజెక్ట్ చీతాలో భాగంగా దక్షిణాఫ్రికా, నమీబియా నుంచి తీసుకొచ్చిన చీతాల వరుస మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా 'కూనో పార్కులోని ఓ ఆడ చీతా (ధాత్రి) ఈ ఉదయం మరణించింది. చీతా మరణానికి గల కారణాలు పోస్టుమార్టం తర్వాత తెలుస్తాయి' అని పార్క్ అధికారులు విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో పేర్కొన్నారు. కాగా, ఐదు నెలల్లో ఇది తొమ్మిదో ఘటన కావడం గమనార్హం. దేశంలో అంతరించిపోయిన చీతాల పునరుద్ధరణ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గతేడాది సెప్టెంబర్‌లో 8 చీతాలు ఆఫ్రికాలోని నమీబియా నుంచి మధ్యప్రదేశ్‌లోని కూనో నేషనల్ పార్కుకు తీసుకొచ్చారు.

చంద్రబాబు రోడ్ షోలో అగ్ని ప్రమాదం..

నవతెలంగాణ-హైదరాబాద్

చంద్రబాబు జమ్మలమడుగు రోడ్ షోలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. చంద్రబాబు ప్రసంగిస్తున్న ప్రాంతానికి చేరువలో టిఫిన్ బండికి నిప్పంటుకుంది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగావచ్చాయి. అయితే.. ఈ సంఘటనలో ఎలాంటి ప్రమాదం జరుగలేదు. ఇక జమ్మలమడుగులో చంద్రబాబు రోడ్ షో మాట్లాడుతూ.. ప్రాజెక్టుల విధ్వంసంపై రాష్ట్ర పర్యటన చేస్తున్నా..భూ పేష్ వచ్చే ఎన్నికల్లో బుల్లెట్ గా దూసుకు వెళుతున్నాడన్నారు. ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి తన కోసం పని చేస్తే.. భూ పెష్ ప్రజల కోసం పని చేస్తాడు ఎమ్మెల్యే చికెన్ సెంటర్, తోపుడు బండ్ల నుంచి వసూళ్లు చేస్తున్నాడని ఆగ్రహించారు. నీచమైన వ్యక్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కడప జిల్లాలో ఒక పని అయిందా అని అడుగుతూన్నా అని వెల్లడించారు చంద్రబాబు. నేను 12 వేల కోట్లు తో ప్రాజెక్టు లు నిర్మిస్తే, వైసిపి రెండు వేల కోట్లు ఖర్చు చేశాడు. దోపిడీ ప్రభుత్వం పోవాలి ఈ ప్రభుత్వం ది దొంగ చూపు అంటూ రెచ్చిపోయారు.

దెయ్యం పట్టిందని భార్యను కొట్టి చంపిన భర్త

నవతెలంగాణ-హైదరాబాద్

దెయ్యం పట్టిందని భార్యను భర్త కిరాతకంగా కొట్టి చంపిన ఘటన కోనసీమ జిల్లాలో చోటుచేసుకుంది. రాజోలు మండలం శివకోటి గ్రామంలో బళ్ళవాణి మనీషాను తన భర్త విజయ్ కుమార్ దారుణంగా కొట్టి హత్య చేశాడు. మనీషా, విజయ్‌కుమార్‌లకు చాలా కాలం క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వారి మధ్య గత కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయి. భార్యకు విజయ్‌కుమార్ సరిగా తిండి కూడా పెట్టేవాడు కాదని మృతురాలి తండ్రి ఆరోపిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆమెకు ఫిట్స్ వచ్చాయని ఆయన చెప్పాడు. తన భార్యకు దెయ్యం పట్టిందనే నెపంతో భర్త మెడపై గట్టిగా కొట్టడంతో కిందపడిపోయిందని చికిత్స నిమిత్తం అమలాపురం కిమ్స్ ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడ ఆమె ప్రాణాలు విడిచింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు హత్య కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మనీషా మృతదేహం పక్కనే తమ తల్లి చనిపోయిందని కూడా తెలియని చిన్నారులు పడుకుని ఉండడం అక్కడివారిని కలచివేసింది.

బెంగళూరులో దారుణం..మాజీ ప్రియురాలి వీడియోలు తీసి..బెదిరింపులు

నవతెలంగాణ-హైదరాబాద్

బెంగుళూరులో దారుణం చోటు చేసుకుంది. మాజీ ప్రియురాలిని బెదిరించి అనేక సార్లు లైంగికదాడికి పాల్పడ్డాడో ఓ వ్యక్తి. అంతేకాదు.. ఆ లైంగిక వీడియోలను అడ్డంగా పెట్టుకుని, ఆమెను తన స్నేహితుల వద్దకు కూడా పంపి, వారి నుంచి డబ్బులు వసూలు చేశారు. ఈ దారుణమైన ఘటన కర్ణాటక రాజధాని బెంగళూరులో చోటు చేసుకుంది. విద్యారణ్యపురకు చెందిన ఆండీ జార్జ్(28) ఓ ప్రయివేటు స్కూల్‌లో డ్యాన్స్ టీచర్‌గా పని చేస్తున్నాడు. జార్జ్‌కు ఓ యువతి ఫేస్‌బుక్ ద్వారా పరిచయమైంది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. దీంతో ఇద్దరు తరుచూ కలుస్తుండేవారు. జార్జ్ ప్రవర్తన నచ్చక అతన్ని దూరం పెట్టింది ఆమె. అయితే ఆమెతో సన్నిహితంగా ఉన్న సమయంలో తీసుకున్న ఫొటోలు, వీడియోలను చూపించి బెదిరించాడు. అలా ఆమెపై పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు జార్జ్. ఆ ఆగడాలు అంతటితో ఆగలేదు. తన స్నేహితులైన సంతోష్(28), శశికుమార్(30) వద్ద కూడా సన్నిహితంగా ఉండాలని ఆమెను కోరాడు. కానీ యువతి అతని ప్రతిపాదనను తిరస్కరించింది. ఆ వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తానంటూ మళ్లీ బెదిరించి, బలవంతంగా ఆమెను ఒప్పించాడు. అతని స్నేహితులతో ఆమె ఉన్న సమయంలో కూడా వీడియోలను రికార్డు చేశాడు. స్నేహితుల నుంచి కూడా డబ్బులు వసూలు చేశాడు. ఈ ముగ్గురి ప్రవర్తన నచ్చక.. వారిని కలవడం మానేసింది బాధితురాలు. దీంతో వీడియోలను, ఫొటోలను జార్జ్ తన స్నేహితులకు షేర్ చేశాడు. జార్జ్ వేధింపులు భరించలేని బాధితురాలు.. పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జార్జ్‌ను అరెస్టు చేసి, అతని నుంచి ల్యాప్‌టాప్, ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

వీఎక్స్ఐ ద్వారా ఐదేండ్లలో 10 వేల ఉద్యోగాలు

- మాదాపూర్‌లో వీఎక్స్ఐ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కస్టమర్ అనుభవ నిర్వహణ, వ్యాపార పరివర్తన సేవల్లో అగ్రగామిగా ఉన్న వీఎక్స్ఐ గ్లోబల్ సొల్యూషన్స్ ప్రపంచ వృద్ధిపథం నిరాటంకంగా కొనసాగుతోంది. దానికి సంబంధించిన కొత్త డెలివరీ సెంటర్‌ను మాదాపూర్‌లోని ఇంటర్నేషనల్ టెక్‌పార్క్‌లో ఐటీశాఖ మంత్రి కేటీఆర్ బుధవారం ప్రారంభించారు.

వీఎక్స్ఐ ప్రపంచంలోని ప్రధాన వ్యాపార ప్రక్రియ అవుట్‌సోర్సింగ్ గమ్యస్థానాల నుంచి అధిక-నాణ్యత, తక్కువ ఖర్చుతో కూడిన మద్దతును అందించడానికి కంపెనీ నిబద్ధతగా ఉందని ఆ సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జారెడ్ మోసిసన్ తెలిపారు.

ఐటీఐలో బోధనా సిబ్బంది కోసం దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌లో గల ప్రభుత్వ ఇండస్ట్రీయల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్(ఐటీఐ) ఫ్యాషన్ డిజైన్ టెక్నాలజీ విభాగంలో బోధనా సిబ్బంది కోసం దరఖాస్తులు కోరుతున్నట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 18 ఏండ్ల నుంచి 34 ఏండ్ల మధ్య వయస్సు కలిగి మూడు, నాలుగేండ్ల ఫ్యాషన్ టెక్నాలజీ డిగ్రీ పట్టా పొందిన ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. ఎంపికైతే రూ.22,750 గౌరవ వేతనమిస్తామని తెలిపారు. ఆసక్తిగల అభ

ర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లను జత చేస్తూ ప్రిన్సిపల్, ప్రభుత్వ ఐటీఐ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్‌రోడ్, హైదరాబాద్, 500020 అడ్రస్‌కు ఈ నెల పదో తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదనపు సమాచారం కోసం 94401 37907ను సంప్రదించాలని కోరారు.

ఆంధ్రాలో పొగాకు ఉత్పత్తి పరిమాణం 170 మిలియన్ కిలోలకు పెంచాలి

- ఎఫ్‌సీవీ పొగాకుఉత్పత్తులకు
- ప్రపంచవ్యాప్తంగా డిమాండ్
- పంట పరిమాణాన్ని పెంచితే రైతులకు మేలు జరుగుతుంది : కేంద్ర కార్యదర్శిని అభ్యర్థించిన వైసీపీ ఎంపీలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో వర్జీనియా పొగాకు ఉత్పత్తి పరిమాణాన్ని 2023-24 పంట సీజనులో 170 మిలియన్ కిలోలకు పెంచాలని వైసీపీ ఎంపీలు కేంద్ర వాణిజ్య శాఖ అదనపు కార్యదర్శి రాకేశ్ అగర్వాల్‌ను అభ్యర్థించారు. 2023-24 పంట సీజనుకు ఆంధ్రప్రదేశ్‌లో వర్జీనియా పొగాకు ఉత్పత్తి పరిమాణం గతేడాది మాదిరిగానే 142 మిలియన్ కిలోలుగా ఉండాలని, 2023 జులై 17న జరిగిన సమావేశంలో పొగాకు బోర్డు తీర్మానించిందని తెలిపారు. ఈ పరిమాణాన్ని 170 మిలియన్ కిలోలకు పెంచాలని వైసీపీ ఎంపీలు కోరారు. ఎంపీలు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, మాగుంట శ్రీనివాసుల రెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు, కోటగిరి శ్రీధర్, మార్గాని భరత్ కలసి వినతిని కేంద్ర సెక్రెటరీకి అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని వర్జీనియా పొగాకు ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉందని, ఇప్పటికీ పొగాకు అవసరం, ఎగుమతులకు డిమాండ్ ఎక్కువగా ఉందని వినతిలో పేర్కొన్నారు. కనుక, ఉత్పత్తి పరిమాణాన్ని పెంచితే పొగాకు రైతులు మరింత రాబడి పొందెందుకు వీలు కలుగుతుందని, అలాగే ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుందని వివరించారు. ఈ విషయంలో చొరవ చూపి పొగాకు బోర్డుతో సంప్రదింపులు చేసి, ప్రస్తుతం నిర్ణయించిన 142 మిలియన్ కిలోల ఎఫ్‌సీవీ పొగాకు పరిమాణాన్ని 170 మిలియన్ కిలోలకు పెంచాలని కోరారు. ఈ పెంపుతో లక్షలాది మంది పొగాకు రైతులకు, ఈ రంగంలో ఉండే వారి జీవన పరిమాణాన్ని పెంచుటకు తోడ్పడుతుందని కోరారు. ఈ విషయంలో కేంద్ర కార్యదర్శి రాకేశ్ అగర్వాల్ సానుకూలంగా స్పందించినట్టు ఎంపీలు తెలిపారు.

మణిపూర్‌లో మూడు నెలల్లో ముప్పై మంది అదృశ్యం

నవతెలంగాణ-ఇంఫాల్

మణిపూర్‌లో ఉద్రిక్తలు చోటుచేసుకున్నప్పటి నుంచి ఈ మూడు నెలల కాలంలో దాదాపు 30 మంది అదృశ్యమైనట్టు తెలుస్తోంది. అదృశ్యమైన వారిలో టీనేజర్లతోపాటు నడివయస్సు వరకు కూడా ఉన్నారని అక్కడి మీడియా కథనాలు తెలుపుతున్నాయి. పాత్రికేయుడు, సామాజిక కార్యకర్త అయిన సమరేంద్ర సింగ్(47) కల్లోలం మొదలైన కొద్దిరోజులకే అదృశ్యమయ్యాడు. ఇంతవరకూ అతడి జాడ దొరకలేదని ఆయన భార్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగ్ తోపాటు అతడి మిత్రుడి జాడ కూడా తెలియడం లేదని తెలుస్తోంది. కాంగ్‌పోక్పీ ప్రాంతం వైపు వారు వెళ్లారని గుర్తించారు. తర్వాత నుంచి వారి ఫోన్లు స్విచ్ఛాఫ్ అయ్యాయి. జులై 6న ఆంక్షలు సడలించడంతో హిజామ్ లువాంగ్బీ (17) నీట్ కోచింగ్ నిమిత్తం ఇంటి నుంచి వెళ్లింది. పరిస్థితులు సద్దుమణిగాయని భావించిన ఆమె.. తర్వాత తన స్నేహితుడితో బైక్‌పై లాంగ్ డ్రైవ్‌కు వెళ్లింది. ఇక అప్పటి నుంచి వారి జాడలేకుండా పోయింది. వారి ఫోన్లు కూడా స్విచ్ఛాఫ్ అయ్యాయి. వారు ఇంఫాల్‌కు సమీపంలోని నంబోల్ వైపు వెళ్లినట్టు సీసీటీవీ దృశ్యాలను బట్టి పోలీసులు వెల్లడించారు. వారిద్దరి ఫోన్లు రెండు వేర్వేరు జిల్లాల్లో స్విచ్ఛాఫ్ అయ్యాయని తెలిపారు. హిజామ్ సెల్‌ఫోన్ ఇప్పుడు కొత్త నంబర్‌తో వినియోగిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. "ఆ ప్రాంతం ప్రధాన రహదారి నుండి కేవలం10 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉంది. అయినా పోలీసులు వెతకడానికి అక్కడికి వెళ్ళడానికి ధైర్యం చేయరు" అని హిజామ్ తండ్రి ఫిజామ్ ఇబుంగోబి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ మూడు నెలల వ్యవధిలో అదృశ్యమైన వారి వెనక ఒక్కో కారణం ఉంది. ఫిర్యాదులు అందిన వెంటనే తాము చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు తెలిపారు. కానీ కనిపించకుండా పోయిన వారి జాడ మాత్రం దొరకడం లేదు. అదృశ్యమైన వారి సంఖ్య 30 మందిగా ఉన్నప్పటికీ.. ఇది మరింత పెరగొచ్చని పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇప్పటివరకు ఆ రాష్ట్రంలో వివిధ కారణాలతో 6వేలకు పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. కొండల్లో, పౌర సమాజం తప్పిపోయిన కేసులను నమోదు చేసింది. మృతదేహాలను ఇంకా వెనక్కి పంపని కేసులను కూడా నమోదు చేసింది.ఆగస్ట్ 3న సామూహిక అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయించారు.

"మా ప్రజలు తప్పిపోయిన 44 మంది మృతదేహాలు ఇప్పుడు ఇంఫాల్ ఆస్పత్రులలోని మార్చురీలలో ఉన్నాయని నివేదికలున్నాయి. ఆ మృతదేహాలను ఖననం చేయడానికి పంపాలని మేము అధికారులను అభ్యర్థించాము" అని ఇండిజినస్ ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ (ఐటీఎల్ఎఫ్) ప్రతినిధి గింజా వల్జాంగ్ తెలిపారు.

హర్యానాలో హింస నేపథ్యంలో ఢిల్లీలో హై అలర్ట్



నవతెలంగాణ-హర్యానా

హర్యానాలో రెండు వర్గాల మధ్య హింస రాష్ట్రాన్ని అట్టుడికిస్తోంది. సోమవారం నుహ్ జిల్లాలో విశ్వహిందూ పరిషత్ (వీహెచ్పీ) చేపట్టిన యాత్ర సందర్భంగా మొదలైన ఘర్షణ ఇరు వర్గాల మధ్య హింసకు దారి తీసింది. ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలకు అల్లరి మూకలు నిప్పుపెట్టాయి. పలు ప్రాంతాలకు ఈ హింస వ్యాప్తి చెందడంతో ఇద్దరు హోంగార్డులు, ముగ్గురు పౌరులు, ఒక ఇమామ్‌తో సహా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మత ఘర్షణల నేపథ్యంలో హర్యానా పోలీసులు 116 మందిని అరెస్టు చేసి, 41 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. మంగళవారం రాత్రి ఢిల్లీ సరిహద్దులో ఉన్న గురుగ్రామ్ నగరంలోనూ హింస చోటు చేసుకోవడంతో దేశ రాజధాని యంత్రాంగం అప్రమత్తమైంది. గురుగ్రామ్‌లోని సోహ్నా సబ్-డివిజన్‌లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను బుధవారం మూసివేశారు. నూహ్ ఘర్షణలకు వ్యతిరేకంగా ఢిల్లీలోని నిర్మాణ్ విహార్ మెట్రో స్టేషన్ దగ్గర వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టాలని యోచిస్తున్న నేపథ్యంలో దేశ రాజధానిలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రస్తుతం, నుహ్ హింసకు వ్యతిరేకంగా బజరంగ్ దళ్ కార్యకర్తలు ఢిల్లీలోని ఘోండా చౌక్‌లో నిరసన చేపట్టారు. ఈ క్రమంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. ప్రస్తుతం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు కూడా నడుస్తున్న నేపథ్యంలో ఢిల్లీలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు పోలీసులు, కేంద్ర నిఘా వర్గాలు కూడా అప్రమత్తం అయ్యాయి. గస్తీని ముమ్మరం చేయడంతో పాటు వీహెచ్ పీ, బజరంగ్ దళ్ నిరసన చేపట్టిన ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

ఉక్రెయిన్‌లో ఓడరేవు లక్ష్యంగా రష్యా డ్రోన్ల దాడి

నవతెలంగాణ-ఉక్రెయిన్

ఉక్రెయిన్‌లోని ఓడ రేవు, ధాన్యం ఎగుమతులు లక్ష్యంగా రష్యా డ్రోన్లతో దాడి చేసింది. బుధవారం ఉదయం ఉక్రెయిన్ తీరప్రాంతంలోని ఒడెసా నగరానికి దక్షిణంగా ఉన్న ఓడ రేవుతోపాటు ధాన్యం నిల్వ కేంద్రాలపై రష్యా డ్రోన్లతో దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ధాన్యం నిల్వలు మంటల్లో చిక్కుకున్నట్లు ఆ ప్రాంత గవర్నర్ ఒలేహ్ కీపర్ తెలిపారు. నల్ల సముద్రం మీదుగా అంతర్జాతీయ మార్కెట్‌కు ఆహార ధాన్యాల ఎగుమతుల విషయంలో ఉక్రెయిన్, రష్యాల మధ్య కుదిరిన ఒప్పందం పొడిగింపు నుంచి కొద్ది రోజుల క్రితం రష్యా బయటికొచ్చింది.

అప్పటి నుంచి ఉక్రెయిన్‌లోని వ్యవసాయ, మౌలిక వసతులు లక్ష్యంగా రష్యా దాడులను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే తాజా డ్రోన్ దాడి జరిగినట్లు ఉక్రెయిన్ ఆరోపిస్తోంది. బుధవారం ఉదయం నల్ల సముద్రం మీదుగా వచ్చిన డ్రోన్లు డాన్‌బే నది తీరం వెంబడి ఇజ్మాయేల్ వైపు వెళ్లినట్లు ఉక్రెయిన్ మీడియా తెలిపింది. ప్రస్తుతం ఈ ఓడరేవు నుంచే రొమేనియాలోని నల్ల సముద్రం తీరంలో ఉన్న కాన్‌స్టాన్‌టా నగరానికి ఉక్రెయిన్ ధాన్యాన్ని తరలిస్తుంది. రష్యా ధాన్యం ఎగుమతుల ఒప్పందం నుంచి బయటికి వచ్చిన నేపథ్యంలో ధాన్యం రవాణా చేసే పలు విదేశీ ఓడలు ఆదివారం నల్ల సముద్రం గుండా ఇజ్మాయేల్ పోర్టుకు చేరుకున్నాయని ఉక్రెయిన్ మీడియా తెలిపింది.

ఈ క్రమంలో రష్యా దాడులు చేసి వాటిని అడ్డుకోవాలని చూస్తుందని ఉక్రెయిన్ ఆరోపించింది. గత కొద్ది రోజులుగా మాస్కోపై ఉక్రెయిన్ డ్రోన్ల దాడులకు పాల్పడుతోంది. ఆదివారం ఉదయం మాస్కో విమానాశ్రయంపై డ్రోన్ల దాడి జరిగింది. ఈ ఘటనలో రెండు ఆఫీస్ టవర్లు దెబ్బతిన్నట్లు రష్యా పేర్కొంది. మరోసారి మంగళవారం తెల్లవారుజామున ప్రభుత్వ సంస్థలు లక్ష్యంగా ఉక్రెయిన్ డ్రోన్ల దాడి చేసింది. అయితే, ఈ దాడిని సమర్థవంతంగా అడ్డుకున్నట్లు రష్యా ప్రకటించింది.

అండమాన్ దీవుల్లో భూప్రకంపనలు

నవతెలంగాణ-అండమాన్

అండమాన్ నికోబార్ దీవుల్లో మరోసారి భూకంపం సంభవించింది. బుధవారం తెల్లవారుజామున 5:40 గంటల ప్రాంతంలో భూమి కంపించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 5.0గా నమోదైనట్లు వెల్లడించింది. అయితే ఈ భూకంపం కారణంగా ప్రాణ, ఆస్తి నష్టంపై ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం లేదు. కాగా, గడిచిన ఐదు రోజుల్లోనే అండమాన్ నికోబార్ దీవుల్లో భూకంపం సంభవించడం ఇది రెండో సారి.

అంతకు ముందు జులై 29వ తేదీన అర్ధరాత్రి 12.53 గంటల ప్రాంతంలో అండమాన్ దీవుల్లోని పోర్టు బ్లెయిర్ సమీపంలో భూమి కంపించింది. దీని తీవ్రత 5.8గా నమోదయిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూ అంతర్భాగంలో 69 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని వెల్లడించింది. భూకంప కేంద్రం పోర్టు బ్లెయిర్‌కు 126 కిలోమీటర్ల దూరంలో ఉందని పేర్కొంది.

ఐదు రోజుల వ్యవధిలోనే ఆ ప్రాంతంలో రెండు సార్లు భూమి కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

రేపటినుంచి ఇంజినీరింగ్ తుదివిడత కౌన్సెలింగ్

- 6 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదు
- 9 నాటికి సీట్ల కేటాయింపు
- సవరణ షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఎంసెట్ తుదివిడత కౌన్సెలింగ్ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ ప్రవేశాల కన్వీనర్ వాకాటి కరుణ బుధవారం సవరణ షెడ్యూల్‌ను విడుదల చేశారు. శుక్రవారం ప్రాథమిక సమాచారం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండడంతోపాటు ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, ధ్రువపత్రాల పరిశీలన కోసం స్లాట్ బుక్ చేసుకునే అవకాశముందని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న అభ్యర్థులకు ఈనెల ఐదున ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుందని పేర్కొన్నారు. శుక్రవారం నుంచి ఈనెల ఆరు వరకు వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశముందని వివరించారు. తొమ్మిదో తేదీ నాటికి సీట్లు కేటాయిస్తామని తెలిపారు. తొమ్మిది నుంచి 11 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించాలనీ, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. సీట్ల రద్దుకు ఈనెల 11న అవకాశముందని పేర్కొన్నారు. తొమ్మిది నుంచి 11 వరకు కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు.

ఈనెల 12 వరకు అభ్యర్థులు చేరిన వివరాలను కాలేజీలు అప్‌డేట్ చేయాలని తెలిపారు. ఈనెల 17 నుంచి ప్రత్యేక విడత ఎంసెట్ ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. 18న ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని వివరించారు.

ఈనెల 17 నుంచి 19 వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. 23 నాటికి సీట్లు కేటాయిస్తామని తెలిపారు. 23 నుంచి 25 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించాలనీ, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని పేర్కొన్నారు. ఆయా తేదీల్లో కాలేజీల్లో రిపోర్టు చేయాలని తెలిపారు. ఈనెల 23న స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేస్తామని వివరించారు. ఇతర వివరాలకు https://tseamcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.



శంషాబాద్ కు వచ్చిన ఎయిర్ తిమింగలం

లైంగిక వేధింపుల ఫిర్యాదులతో
ప్రతీకార చర్యలు



ఖాజన్ సింగ్‌పై భయాన్ని వ్యక్తం చేస్తున్న మహిళలు

న్యూఢిల్లీ: సీఆర్పీఎఫ్‌కు చెందిన కానిస్టేబుల్(30).. డీఐజీ స్థాయితో సమానమైన చీఫ్ స్పోర్ట్స్ ఆఫీసర్ (సీఎస్ఓ) ఖాజన్ సింగ్‌పై 'సెక్స్ స్కాండల్', లైంగిక వేధింపులు, లైంగికదాడి, బెదిరింపులకు పాల్పడ్డారని మూడేండ్ల క్రితం ఆరోపించారు. పలువురు మహిళలు సైతం ఆయనపై ఇవే ఆరోపణలు చేశారు. అయితే, ఈ ఆరోపణల నేపథ్యంలో బాధిత మహిళలు భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఖాజన్ సింగ్ అనేక ఏండ్లు తన స్థానం, అధికారం, సీఆర్పీఎఫ్‌లోని ఇతర కోచ్‌లు, అధికారుల మద్దతును ఉపయోగించారనీ, తమపై ప్రతీకార చర్యలకు దిగే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో జాతీయ స్విమ్మింగ్ ఛాంపియన్ అయిన ఖాజన్ సింగ్ 1984లో అర్జున అవార్డును పొందారు. అతను 1982లో కామన్వెల్త్ గేమ్స్, 1988లో ఒలింపిక్స్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించాడు. కానిస్టేబుళ్లను లైంగికంగా వేధించినందుకు సీఆర్పీఎఫ్‌లో తన పదవీకాలంలో అతనిపై ఫిర్యాదులు ఫిర్యాదులున్నాయి. తన చివరి సంవత్సరం సర్వీస్‌లో ఉన్న ఖాజన్ ఢిల్లీలో తన సొంత స్విమ్మింగ్ అకాడమీని నడుపుతున్నాడు. మహిళా సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌లు ఖాజన్, అతని సిబ్బంది తమను లైంగికంగా వేధించారని ఆరోపించారు. ఖాజన్‌పై ఫిర్యాదు చేసిన మహిళలు మీడియాతో మాట్లాడుతూ తమ ప్రాణాలను ఫణంగా పెట్టాలని కోరుకోవడం లేదని చెప్పారు. ఖాజన్‌కు ఉన్న అధికారంతో.. బహిరంగంగా అతనిపై ఆరోపణలు చేసినందుకు తమను డిస్మిస్ చేస్తారనే భయం కూడా ఉందని వారు తెలిపారు. ఖాజన్ న్యాయ వ్యవస్థను కూడా తప్పుదోవ పట్టించగలడని ఆరోపించారు.

2014లో మహిమ.. ఖాజన్ సింగ్, కోచ్ సుర్జిత్ సింగ్‌పై ఫిర్యాదు చేసింది. వారు లైంగిక వేధింపులు, బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నది. వేధింపులపై ఆమె సీఆర్పీఎఫ్‌లోని పలువురు అధికారులకు ఫిర్యాదు చేసింది. బెదిరింపులపై ఎఫ్ఐఆర్ కూడా దాఖలైంది. కొన్నేండ్లుగా అంతర్గత ఫిర్యాదుల కమిటీ విచారణలో.. మహిమ, ఆమె వంటి ఇతర మహిళలు పదేపదే ప్రశ్నల వల్ల మానసికంగా గాయపడ్డారు. అక్కడ వారు డ్రగ్స్ ఉపయోగించే అథ్లెట్‌లుగా లేదా ఖాజన్ స్థానాన్ని కించపరిచే మోసపూరిత మహిళలుగా ఖాజన్ న్యాయవాది రంగు మార్చారు. ఖాజన్‌పై ఫిర్యాదు చేయకపోవడమే సురక్షితమని కొందరు నిర్ణయించుకున్నప్పటికీ, మహిమా వంటి వారు ఇప్పటికీ తమ భయాలతో పోరాడుతూ క్రాస్ ఎగ్జామినేషన్‌లకు హాజరవుతున్నారు.

ఖాజన్ సింగ్, అతని సహచరుడిపై తాను ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే, తనకు కాలం కష్టతరంగా మారిందని మహిమ ఆరోపించింది. ఆమెను బెదిరించడమే కాకుండా ప్రభుత్వ క్వార్టర్‌ను ఖాళీ చేయాలని ఆదేశాలు వచ్చాయన్నారు. తన ఫిర్యాదు తర్వాత, ఒక సీఆర్పీఎఫ్ ఉద్యోగి తనను సంప్రదించారనీ, ఖాజన్‌కు క్షమాపణ లేఖ రాయాలని, కేసును ఉపసంహరించుకోవాలని కోరటం గమనార్హం.

కస్తూర్బాలో కండ్ల కలక

- వైద్య శిబిరం ఏర్పాటు
- పాఠశాలల్లో వేగంగా ప్రబలుతున్న వ్యాధి



నవతెలంగాణ - సంస్థాన్ నారాయణపురం

నల్లగొండ జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో కండ్ల కలక కలకలం రేపుతోంది. నారాయణపురం, సర్వేలు, శేరిగూడెం, గుజ్జ జనగాం తదితర గ్రామాల్లో ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు కండ్ల కలకతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయం, ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలతో పాటు సర్వేల గ్రామంలోని బాలుర వసతి గృహం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కండ్ల కలక ప్రబలింది. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో మొత్తం 200 మంది విద్యార్థినులు ఉండగా.. 15 మందికి కండ్ల కలక వచ్చిందని ప్రిన్సిపాల్ శివరంజని తెలిపారు. ఇందులో ఐదుగురికి తీవ్ర ఇబ్బంది ఉన్నందున ఇండ్లకు పంపించినట్టు చెప్పారు. బుధవారం పీహెచ్‌సీ డాక్టర్ జ్యోత్స్న ఆధ్వర్యంలో సిబ్బంది వైద్య సేవలు అందించారు. కండ్ల కలకలు వచ్చినవారు మిగతా విద్యార్థులకు దూరంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడూ చేతులను సబ్బుతో కడుక్కోవాలని, కండ్ల అద్దాలు పెట్టుకుంటే మంచిదని సూచించారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వైద్య క్యాంపులు నిర్వహించి మందులు అందజేస్తామని డాక్టర్ జ్యోత్స్న తెలిపారు.

ఏడాది చివరి నాటికి జిఎస్‌టి ట్రిబ్యునల్ సాకారం

- హైదరాబాద్ సెంట్రల్ ట్యాక్స్ చీఫ్ కమిషనర్ సందీప్ ప్రకాష్ వెల్లడి



హైదరాబాద్ : జిఎస్‌టి ట్రిబ్యునల్ ఈ ఏడాది చివరి నాటికి వాస్తవరూపం దాల్చనుందని హైదరాబాద్ జోన్ కస్టమ్స్, సెంట్రల్ టాక్స్ చీఫ్ కమీషనర్ సందీప్ ప్రకాష్ అన్నారు. 50వ జిఎస్‌టి కౌన్సిల్ సిఫార్సులపై ఎఫ్‌టిసిసిఐలో జరిగిన ఓ సమావేశంలో జిఎస్‌టి కన్సల్టెంట్లు మరియు కార్పొరేట్‌ల బందాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. డిసెంబర్ నాటికి జిఎస్‌టి ట్రిబ్యునల్ పని చేస్తుందని, కనీసం కొన్ని బెంచ్‌లు పని చేయడం ప్రారంభిస్తాయన్న నమ్మకం తనకు ఉందన్నారు. నగరంతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని కమిషనర్ గుర్తు చేసుకున్నారు. "నేను 1991లో సుమారు 32 సంవత్సరాల క్రితం ట్రైనీ ఆఫీసర్‌గా ఈ నగరానికి వచ్చాను. ఇప్పుడు నేను చీఫ్ కమిషనర్‌ని. అప్పటి నుండి నగరం చాలా మారిపోయింది. నగరంతో నాకున్న అనుబంధాన్ని ఎంతో గౌరవిస్తాను." అని సందీప్ ప్రకాష్ అన్నారు.ఒకప్పుడు మనకు చాలా పన్నులు ఉండేవి మరియు చాలా గందరగోళం ఉండేది . ఆ పరిస్థితి అంతా ఇప్పుడు గతించిపోయిందన్నారు.

ఉబర్ అడ్డగోలు దోపిడి

- ఆ సంస్థ సిఇఒకు ఊహించని షాక్



వాషింగ్టన్ : ప్రముఖ క్యాబ్ అగ్రిగేటర్ ఉబర్ అడ్డగోలు దోపిడి మరోసారి బట్టబయలయ్యింది. ఈ అంశంలో ఆ కంపెనీ సిఇఒ ఖోస్రోషాహి అనుహ్యంగా ఇరుక్కుపోవడంతో.. ఉబర్ అబాసు పాలవుతోంది. మ్యాగజైన్ సంస్థ వైర్డ్ ఎడిటర్ స్టీవెన్ లెవీ ఉబర్ సిఇఒని ఇంటర్వ్యూ చేసేందుకు ఉబర్ క్యాబ్‌ను బుక్ చేసుకున్నారు. ఆ క్యాబ్‌లో న్యూయార్క్‌లోని డౌన్‌టౌన్ సిటీ నుంచి నాలుగున్నర కిలోమీటర్ల దూరంలో వెస్ట్‌సైడ్ ఉబర్ ఆఫీస్‌కి వెళ్లారు. అక్కడే 2.95 మైళ్ల ఉబెర్ రైడ్ ఛార్జీ ఎంత అయ్యింటుందో చెప్పాలని స్టీవెన్ లెవీ.. ఖోస్రాషాహిని అడిగారు. అందుకు ఉబర్ సిఇఒ ఇరవై డాలర్లు కావొచ్చని అన్నారు. కానీ అనూహ్యంగా డ్రైవర్ టిప్‌తో కలిపి ఉబర్ రైడ్‌కి 51.69 డాలర్లు (దాదాపు రూ.4,300) ఛార్జ్ చేశారని స్టీవెన్ లెవీ పేర్కొనడంతో ఉబర్ బాస్ ఖంగుతున్నారు. ఓరి దేవుడా అంటూ ఖోస్రోషాహి కొద్ది క్షణాల్లో షాక్ నుంచి తేరుకుని ఏదో వివరణ ఇచ్చే ప్రయత్నం చేయడం గమనార్హం. ఆ రైడ్‌కు కొన్ని నిమిషాల ముందు 20 డాలర్లు చూపించిందని.. ఆ తర్వాత సర్జ్ ప్రైస్ పేరిట భారీ మొత్తం పెరిగిందని.. ఈ సర్జ్ ప్రైస్‌కు అర్థం లేదంటూ ఖోస్రోషాషితో జర్నలిస్ట్ స్టీవెన్ అన్నారు.

క్రైస్తవులకు పెద్ద దిక్కు కేసీఆర్

- 25న సీఎం చేతుల మీదుగా సచివాలయంలోని చర్చి ప్రారంభం
- తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

క్రైస్తవ సమాజానికి సీఎం కేసీఆర్ పెద్దదిక్కుగా ఉన్నారని తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్ తెలిపారు. ఆ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆయనకు యావత్ క్రిస్టియన్లు రుణ పడి ఉంటారని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో నిర్మించిన చర్చిని క్రైస్తవ నాయకులతో కలిసి ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర సచివాలయంలోనూ క్రైస్తవులకు ప్రార్థన మందిరం లేదని తెలిపారు. అయితే తెలంగాణ సచివాలయంలో మాత్రం అద్భుతమైన చర్చిని సీఎం కేసీఆర్ నిర్మించారని చెప్పారు. వందల ఏండ్ల క్రితం చర్చిలు ఏ విధంగా కనువిందు చేసేలా ఉన్నాయో.... ఈ చర్చి సైతం అలాగే చూపరులను ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 25న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా చర్చిని ప్రారంభించనున్నట్టు రాజీవ్ సాగర్ తెలిపారు.

మంచినీటి కోసం ఆదివాసుల పోరుయాత్ర

- 12 కి.మీ పాదయాత్రగా..ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-చర్ల

తాగునీటి కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని కలివేరు పంచాయతీ రాజబలి కాలనీ ఆదివాసీలు పోరుబాట పట్టారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలివేరు రజబలి కాలనీ నుంచి చర్ల ఎంపీడీవో కార్యాలయం వరకు సుమారు 200 మంది ఆదివాసులు ఖాళీ బిందెలతో, ఎర్రజెండా చేతబట్టి సుమారు 12 కి.మీ పాదయాత్ర చేపట్టారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మండల ప్రజా పరిషత్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి మాట్లాడుతూ.. ఆదివాసీ గ్రామాల అభివృద్ధికి కేటాయించిన నిధులు ఏమయ్యాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

లైంగికదాడి నిందితులకు శిక్ష ఏది !

నిర్దోషులుగా బయటకు వస్తున్న తీరు



- 31 సామూహిక లైంగికదాడి కేసుల్లో ఐదుగురే దోషులు
- గుజరాత్ ప్రభుత్వం సరిగ్గా సహకరించటం లేదు
- అందుకే నిందితులకు శిక్ష పడటం లేదు
- సామాజికవేత్తలు,మహిళా సంఘాల నాయకుల ఆందోళన

అహ్మదాబాద్: ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో సామూహిక లైంగికదాడుల కేసుల్లో నిందితులు తప్పించుకుంటున్నారు. గత నాలుగేండ్లలో ఇలాంటి ఘటనలు మొత్తం 31 చోటు చేసుకున్నాయి. ఇందులో కేవలం ఐదుగురు మాత్రమే దోషులుగా తేలటం గమనార్హం. అయితే, రాష్ట్ర ప్రభుత్వం లైంగికదాడుల కేసులను సీరియస్‌గా తీసుకోవటం లేదనీ, అందుకే నిందితులు సులువుగా తప్పించుకోగలుగుతున్నారని సామాజికవేత్తలు, మహిళా సంఘాల నాయకులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. గుజరాత్‌లో నమోదైన మహిళలపై జరుగుతున్న నేరాల సంఖ్య కలవరపాటుకు గురి చేస్తున్నదని చెప్పారు. 2021 వరకు గత ఐదేండ్లలో రాష్ట్రంలో 2,633 లైంగికదాడి కేసులు, 31 సామూహిక లైంగికదాడి, హత్య కేసులు నమోదయ్యాయి. లోక్‌సభలో భారత ప్రభుత్వం ఇచ్చిన సమాధానం ప్రకారం.. సామూహిక లైంగికదాడి, హత్య కేసుల్లో కేవలం ఐదుగురిని మాత్రమే విచారించగా, ఐదేండ్లలో 4,820 కేసులు 'ఆమె నిరాడంబరతను ద్వేషించే ఉద్దేశ్యంతో మహిళలపై దాడి' కింద నమోదయ్యాయి.

గుజరాత్‌కు సంబంధించిన గణాంకాల ప్రకారం.. 2017లో నలుగురు మహిళలు సామూహిక లైంగికదాడి, హత్యకు గురయ్యారు. కానీ ఎవరికీ శిక్ష పడలేదు. 2018లో ఆరు కేసులు నమోదు కాగా ఎవరికీ శిక్ష పడలేదు. మరుసటి ఏడాది ఏడు కేసులు నమోదయ్యాయి. మళ్లీ ఎవరికీ శిక్ష పడలేదు. 2020లో ఎవరికీ శిక్ష పడకుండానే ఏడు కేసులు నమోదయ్యాయి. 2021లో ఏడు కేసులు నమోదయ్యాయి, ఐదుగురిపై విచారణ జరిగింది.ఆలిండియా మహిళా సాంస్కృతిక సంస్థ మీనాక్షి జోషి మాట్లాడుతూ.. ఎఫ్ఐఆర్‌ల నమోదులో లొసుగులు ఉన్నందున సామూహిక లైంగికదాడి వంటి క్రూరమైన నేరాలలో శిక్షలు పడకపోవడానికి ప్రభుత్వ యంత్రాంగమే కారణమని అన్నారు. సంబంధిత చట్టంలోని సెక్షన్ 164 ప్రకారం, ప్రాణాలతో బయటపడిన వారి స్టేట్‌మెంట్‌ను వీలైనంత త్వరగా తీసుకోవాలి, అయినప్పటికీ రాష్ట్ర యంత్రాంగం ఆసక్తి చూపలేదనీ, ఈ విషయంలో నెమ్మదిగా ఉన్నదని అన్నారు.లోక్‌సభలో సమర్పించిన గణాంకాల ప్రకారం.. 2017లో గుజరాత్‌లో 477 లైంగికదాడి కేసులు నమోదయ్యాయి. 37 మంది నిందితులను దోషులుగా నిర్ధారించగా, 283 మంది నిర్దోషులుగా విడుదలయ్యారు. 2018లో 553 కేసులు నమోదయ్యాయి. 20 మందిని దోషులుగా నిర్ధారించి, 179 మందిని విడుదల చేశారు. 2019లో 528 కేసులు నమోదు కాగా, 31 మందిని దోషులుగా, 165 మందిని నిర్దోషులుగా విడుదల చేశారు. 2020లో 486 కేసులు నమోదయ్యాయి. ఎనిమిది మందిని దోషులుగా నిర్ధారించారు. 77 మందిని నిర్దోషులుగా విడుదల చేశారు. 2021లో 589 కేసులు నమోదయ్యాయి, 14 మందిని దోషులుగా నిర్ధారించగా, 134 మంది నిర్దోషులుగా విడుదల కావటం గమనార్హం.

రైతు రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ విజయమే

- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతు రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ విజయమని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ ఉద్యమాలు, పోరాటాలు, ఒత్తిడి ఫలితంగానే సీఎం కేసీఆర్ రుణమాఫీ ప్రకటించారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతినిధుల బృందం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి రుణమాఫీ చేయాలని కోరినట్టు తెలిపారు. రుణమాఫీ అమలు చేయకపోతే, బ్యాంకుల ముందు ధర్నాలు చేస్తామని హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ మెడలు వంచి రైతుల రుణమాఫీ సాధించామని తెలిపారు. కేసీఆర్ అసమర్థత వల్ల రుణమాఫీ నాలుగేండ్లు ఆలస్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీపై అన్ని వడ్డీలతోసహా మొత్తం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు పూర్తి స్థాయిలో రుణ మాఫీ అందేవరకు కాంగ్రెస్ రైతులకు అండగా ఉండి పోరాడుతున్నదని పేర్కొన్నారు.

సోయంబాపూరావు విద్వేషాలు రెచ్చగొట్టాడు
కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్

బీజేపీ ఎంపీ సోయంబాపూరావు మాటలు విద్వేషాలు రెచ్చగొట్టాదని కేంద్ర మాజీ మంత్రి బలరాంనాయక్ హెచ్చరించారు. ఎస్టీ నేతలు ఆయన మాటలు విని ఎంపీకి అవగాహన లేదని మాట్లాడుకుంటున్నారని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో అధికార ప్రతినిధులు కల్వ సుజాత, కృష్ణ తేజ, రవితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎంపీగా ఉండి గిరిజనులకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. లంబాడీ, కోయ కమ్యూనిటీ వేరు, వేరు కాదనీ, రాజ్యాంగ సవరణ చేసిన తర్వాత లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారని గుర్తు చేశారు. లంబాడీలకు రిజర్వేషన్ తొలగించడం సాధ్యం కాదన్నారు.

ఆర్టీసీపై కేసీఆర్‌ది ఎన్నికల కపట ప్రేమ
మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

ఆర్టీసిపై కేసీఆర్‌ది ఎన్నికల కపట ప్రేమ అని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఎద్దేవా చేశారు. ఆర్టీసీ కార్మికులను మరోసారి మోసం చేసేందుకు విలీన ప్రకటన చేశారని ఆరోపించారు. ఆర్టీసి కార్మికులు తనకు వ్యతిరేకంగా ఉన్నారంటూ కేసీఆర్ హడావిడి ప్రకటన చేశారన్నారు. గతంలో ఆర్టీసీ విలీనం సాధ్యం కాదన్నారు. విలీనం డిమాండ్ చేసే రాజకీయ పార్టీలకు ఏం తెలియదంటూ ఎద్దేవా చేసిన కేసీఆర్...ఇప్పుడు ఎన్నికల కోసం యు టర్న్ తీసుకున్నారని విమర్శించారు. డీజిల్‌పై రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న ట్యాక్స్ ఎందుకు ఎత్తేయడం లేదని ప్రశ్నించారు.

గృహలక్ష్మి పథకంలో ఐదు శాతం కోటా మా విజయమే
కాంగ్రెస్ వికలాంగుల చైర్మెన్ ముత్తినేని వీరయ్య

గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు ఐదు శాతం కోటా కేటాయించడం తమ సంఘం పోరాట ఫలితమేనని కాంగ్రెస్ వికలాంగుల విభాగం చైర్మెన్ ముత్తినేని వీరయ్య తెలిపారు. మొదట జీవో ఎంఎస్ నెం 25లో వికలాంగుల రిజర్వేషన్ మరచిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వికలాంగుల హక్కుల చట్టం-2016 ప్రకారం కనీసం 25శాతం లబ్ది పెంచి ఇవ్వాలనే విషయాన్ని మరచిపోయిందని విమర్శించారు. సొంత స్థలాలు ఉంటేనే ఇది వర్తిస్తుందని తెలిపారు. ఎంత మంది వికలాంగులకు స్థలాలు ఉంటాయని ప్రశ్నించారు. ఈ సోయి రాష్ట్ర ప్రభుత్వానికి లేకుండా పోయిందని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో10 శాతం ఇండ్లు కేటాయించాలంటూ జీవో 17ను ఇచ్చిందనీ, దాన్ని సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం చేయడమంటే, అది వికలాంగుల సంక్షేమానికి గొడ్డలి పెట్టు అని ఆవేదన వ్యక్తం చేశారు.

శాశ్వత ప్రతిపాదికన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి

వరంగల్, హన్మకొండ జిల్లాల వరద ప్రాంతాల్లో రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందరరాజన్

- 'రెడ్ క్రాస్' ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ



నవతెలంగాణ-హనుమకొండ/ఎన్జీఓస్‌కాలనీ/మట్టెవాడ/హనుమకొండ చౌరస్తా

భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురికాకుండా ఈ ప్రాంతాల్లో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి సూచించనున్నట్టు రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందరరాజన్ తెలిపారు. హన్మకొండ, వరంగల్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళి సై సౌందర రాజన్ బుధవారం పర్యటించి పరిశీలించారు. ఉదయం 8:30 గంటలకు ఎన్ఐటీకి చేరుకున్న గవర్నర్‌కు హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, వరంగల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, ఆర్డీఓలు రమేష్ కుమార్, వాసు చంద్ర స్వాగతం పలికారు. అలాగే, వరంగల్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్, పాలకవర్గ సభ్యులు గవర్నర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అక్కడి నుంచి శ్రీభద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వరంగల్, హన్మకొండలోని జవహర్ నగర్, నయీమ్ నగర్, భద్రకాళి బండ్, ఎన్టీఆర్ నగర్, ఎస్.ఎన్ నగర్ ప్రాంతాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వరద నష్టం వివరాలను గవర్నర్‌కు అధికారులు వివరించారు. భద్రకాళి చెరువు కట్ట మరమ్మతు పనులు, నయీమ్ నగర్ పెద్ద మోరి నాలాను పరిశీలించారు. ఎన్టీఆర్ నగర్ బృందావన కాలనీలో మోకాలు లోతు నీటిలో నడుస్తూ బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ అందించిన హెల్త్ కిట్స్, నిత్యావసరాలను బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జవహర్ నగర్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండవ రాజధానిగా పేరున్న వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయాల్సిన పాలకుల నిర్లక్ష్యమే నేడు ఈ నష్టానికి కారణమని విమర్శించారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు వరంగల్, హన్మకొండ నగరాల్లో అనేక లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని, అక్కడి ప్రజలను ఆదుకునేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని స్థానిక రెడ్ క్రాస్ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేశానని తెలిపారు. అనేక ముంపు ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను వెంటనే పునరుద్ధరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరదలు వచ్చినప్పుడు లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఇలాంటి పరిస్థితి మళ్లీ రాకుండా నగరాన్ని అభివృద్ధి చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరతామని, తక్షణ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాయమందేలా చూస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో వరంగల్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, ఈవీ శ్రీనివాస్, అధికారులు తదితరులు ఉన్నారు.

చౌక గృహ రుణాలు భారం

- ఇఎంఐ వ్యయాల్లో 20% పెరుగుదల
- రెండేళ్లుగా పెరుగుతోన్న వడ్డీ రేట్లు
- పడిపోతున్న అమ్మకాలు



ప్రజాశక్తి - బిజినెస్ డెస్క్

చౌక గృహాల కొనుగోలుదారులు వడ్డీల భారంతో ఆర్థికంగా చితికిపోతున్నారు. గత రెండేళ్లలో గృహ రుణ రేట్లు పెరగడంతో నెలవారి వాయిదాలు భారీగా చెల్లించాల్సి వస్తోంది. ఈ అధిక రేట్ల పరిణామంపై తక్కువ ఆదాయ రుణ గ్రహీతలు బెంబేలెత్తుతున్నారు. మరోవైపు ఈ విభాగంలో అమ్మకాలు పడిపోతున్నాయి. చౌక లేదా సరసమైన ధరల విభాగంలోకి వచ్చే రూ.30 లక్షల వరకు గృహ రుణాలపై ఫ్లోటింగ్ వడ్డీ రేట్లు 2021లో 6.7 శాతంగా ఉండగా.. ప్రస్తుతం ఈ రేట్లు దాదాపు 9.15 శాతానికి పెరిగాయని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. దేశంలోని ఏడు ప్రధాన నగరాలను ఈ నివేదికలో అన్‌రాక్ పరిగణలోకి తీసుకుంది. ఆ రిపోర్ట్ వివరాలు.. అధిక వడ్డీ రేట్ల వల్ల చౌక ధరల గృహాల అమ్మకాలు పడిపోతున్నాయి. 2023 ప్రథమార్థం (హెచ్1)లో నివాస అమ్మకాలు 20 శాతం తగ్గాయి. 2022 ఇదే సమయంలో 11 శాతం విక్రయాలు క్షీణించాయి. మొత్తం గృహ అమ్మకాల్లో 2022 ప్రథమార్థంలో 23 శాతం వాటా కలిగిన చౌక గృహాలు.. ఈ ఏడాది ప్రథమార్థంలో 18 శాతానికి తగ్గాయి.

అన్‌రాక్ డాటా ప్రకారం.. భారత్‌లో సరసమైన గృహాలకు అధిక డిమాండ్ ఉంది. ఈ విభాగంలోని చాలా మంది కొనుగోలుదారులు తమ ఇళ్లను కొనుగోలు చేయడానికి బ్యాంకులు లేదా హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఇచ్చే రుణాలపై ఆధారపడతారు. మరోవైపు ఈ మధ్యకాలంలో ఇళ్ల ధరలు కూడా పెరిగాయి. 20 ఏళ్ల కాలపరిమితితో రూ.30 లక్షల గృహ రుణంపై జులై 2021లో ప్రతీనెల రూ.22,700 వాయిదా చెల్లించాల్సి ఉంటే.. ఇప్పుడు ఆ మొత్తం రూ.27,300కు చేరింది. అంటే నెలకు దాదాపు అదనంగా రూ.4,600 భారం పెరిగినట్లయ్యింది. అంతిమంగా వడ్డీ భారం రూ.11 లక్షల వరకు చెల్లించాల్సి రావచ్చని అంచనా. "ఇఎంఐల భారం 20 శాతం పెరగడంతో అదనంగా దాదాపు రూ.11 లక్షల భారం పడనుంది. 2021లో రూ.24.5 లక్షల వడ్డీ చెల్లించాల్సి ఉండగా.. ఇప్పుడది రూ.35.5 లక్షల మేర చెల్లించాల్సి ఉంటుందని అంచనా." అని అన్‌రాక్ గ్రూప్ రీసెర్చ్ హెడ్, రీజినల్ డైరెక్టర్ ప్రశాంత్ ఠాకూర్ పేర్కొన్నారు.

ఫ్లోటింగ్ వడ్డీ అంటే ఏమిటి?

ఎంచుకున్న రుణం సమయంలో వడ్డీ రేటు మారినప్పుడు ఫ్లోటింగ్ వడ్డీ రేటు. మార్కెట్ రేట్లలో వ్యత్యాసం కారణంగా ఈ మార్పులు సంభవిస్తాయి. దీనిని 'సర్దుబాటు ధరలు' అని కూడా అంటారు. బ్యాంకులు సాధారణంగా తమ ఫ్లోటింగ్ రేట్ హోమ్ లోన్‌లను లింక్ చేయడానికి రెపో రేటును బెంచ్‌మార్క్‌గా ఉపయోగిస్తాయి. అందువల్ల రెపో రేటు పెరుగుదలతో గృహ రుణ రేట్లు పెరిగింది. పర్యవసానంగా, బ్యాంకులు గత ఒక సంవత్సరంలో రుణ కాలపరిమితిని లేదా గృహ రుణ సమానమైన నెలవారీ వాయిదాలను (ఇఎంఐ)లను పెంచాయి. గడిచిన రెండేళ్లలో ఆర్‌బిఐ రెపో రేటును 250 బేసిస్ పాయింట్లు పెంచి 4 శాతం నుంచి 6.5 శాతానికి చేర్చింది.

అమెరికాకు ఫిచ్ భారీ షాక్

- అనుహ్యంగా పరపతికి కోత
- కుప్పకూలిన భారత మార్కెట్లు



న్యూఢిల్లీ : ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ అమెరికాకు ఊహించని షాక్ ఇచ్చింది. ఆ దేశం పరపతికి అనుహ్యంగా కోత పెట్టింది. 'ఎఎఎ'గా ఉన్న అమెరికా సార్వభౌమ రేటింగ్‌ను ఎఎ ప్లస్‌కు తగ్గించింది. పరపతికి కోత పెట్టడంతో పాటుగా రానున్న మూడేళ్లలో అమెరికా ఆర్థిక వ్యవస్థ మరింత క్షీణించొచ్చని హెచ్చరించింది. యుఎస్‌పై పెరుగుతున్న రుణ భారమే ఇందుకు ప్రధాన కారణమని విశ్లేషించింది. ఫిచ్ ప్రకటన వైట్‌హౌజ్‌ను, ఇన్వెస్టర్లను తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ ప్రభావం భారత్‌పైనా పడొచ్చనే ఇన్వెస్టర్ల ఆందోళనతో ప్రపంచ మార్కెట్లు సహా సెన్సెక్స్, నిఫ్టీలు కుప్పకూలాయి. భారత మార్కెట్ల పతనంతో ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.3.5 లక్షల కోట్లు ఆవిరయ్యింది.

వచ్చే మూడేళ్లలో అమెరికా బిల్లుల చెల్లింపుల్లో సామర్థ్యం తగ్గొచ్చని ఫిచ్ పేర్కొంది. ఇటీవలే స్టాండర్డ్ అండ్ పూర్ (ఎస్అండ్‌పి) ఏజెన్సీ అమెరికా పరపతిని ఎఎఎకు తగ్గించింది. ఫిచ్ రేటింగ్‌ను యుఎస్ ట్రెజరీ సెక్రటరీ జానెట్ యెల్లెన్ తప్పుబట్టారు. ఇది ఏకపక్ష చర్య అని.. పాత డేటా ఆధారంగా రూపొందించిందన్నారు. వైట్‌హౌజ్ కూడా ఇదే తరహా అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అమెరికా రేటింగ్‌కు కోత పెట్టడంతో ఆ దేశం సహా యూరప్, ఆసియా మార్కెట్లు నష్టాలను చవి చూశాయి. బుధవారం బిఎస్ఇ సెన్సెక్స్ ఓ దశలో 1000కి పైగా పాయింట్లు నష్టపోయింది. తుదకు 677 పాయింట్లు లేదా 1 శాతం కోల్పోయి 65,783కు దిగజారింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 207 పాయింట్లు లేదా 1.05 శాతం నష్టపోయి 19,527 వద్ద ముగిసింది. అమ్మకాల ఒత్తిడితో బిఎస్ఇ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు 1.4 శాతం పతనమయ్యాయి. నిఫ్టీలో పిఎస్‌యు బ్యాంకింగ్ సూచీ 2.6 శాతం విలువ కోల్పోగా.. లోహ సూచీ 2 శాతం నష్టపోయింది. సెన్సెక్స్ 30లో నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా మినహా మిగిలిన అన్ని షేర్లూ ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. డాలరుతో రూపాయి మారకం విలువ 82.58గా ఉంది.

గెలాక్సీ జడ్ ఫ్లిప్‌తో 50% మార్కెట్ వాటా లక్ష్యం

సామ్‌సంగ్ వెల్లడి



న్యూఢిల్లీ : భారత్‌లో ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ జడ్ ఫోల్డ్, జడ్ ఫ్లిప్5 విడుదలతో ప్రీమియం విభాగంలో 50 శాతం మార్కెట్ వాటాను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ ఎంఎక్స్ బిజినెస్ అధ్యక్షుడు, హెడ్ టిఎం రోహ్ తెలిపారు. ఐదు తరాలుగా తమ సంస్థ సేకరించిన జ్ఞానం, అనుభవం ఆధారంగా అత్యంత వినూత్నమైన ఫోల్డబుల్ అనుభవాన్ని అందజేస్తున్నామని అన్నారు. వచ్చే కొన్నేళ్లలో ప్రపంచ వ్యాప్తంగా ఫోల్డేబుల్ ఫోన్లకు ఏడా 10 కోట్ల యూనిట్లకు డిమాండ్ ఉండొచ్చన్నారు.

విలాసవంతమైన మైక్రో ఎల్ఇడి ఆవిష్కరణ

సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కొత్తగా విలాసవంతమైన 110 అంగుళాల పరిమాణంలో మైక్రో ఎల్ఇడి విడుదల చేసినట్లు ప్రకటించింది. దీని ధరను రూ.1,14,99,000గా నిర్ణయించింది. భారీ స్క్రీన్ సైజులో లభించే ఈ మైక్రో ఎల్ఇడి సంపూర్ణ శోభ, తదుపరిస్థాయి సాంకేతికతకు సూచికగా నిలుస్తుందని ఆ సంస్థ పేర్కొంది. ఎంపిక చేసిన రిటైల్ స్టోర్లలో ఇది లభిస్తుందని తెలిపింది.

ఎన్నికలకు ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీ

తెలంగాణకు చైర్మెన్‌గా కె.మురళీధరన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రానున్న సాధారణ ఎన్నికలకు ఏఐసీసీ స్క్రీనింగ్ కమిటీని నియమించింది. తెలంగాణ రాష్ట్ర కమిటీకి చైర్మెన్ గా కె.మురళీధరన్, సభ్యులుగా బాబా సిద్దిఖ్, జిగ్నేష్ మేవానీలను నియమించింది. ఈ కమిటీలో ఎక్స్ అఫిషియో సభ్యులుగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, మాణిక్ రావు ఠాక్రే, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఏఐసీసీ కార్యదర్శులు ఉన్నారు.